సూర్య 18వ వసంతంలోకి ...

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

visit us @ http://epaper.suryaa.com

సోమవారం | 11 నవంబర్ 2024 | హైదరాబాద్

సంపుటి 18 | సంచిక 20

| పేజీలు 10+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi



విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...



- APPSC,TSPSC పోటీపరీక్షల గైడెన్స్
- నిపుణులైన అధ్యాపకులతో నాణ్యమైన మెటీరియల్
- కరెంట్ అఫైర్స్
- నమూనా ప్రశ్నాపత్రాలు
- విద్యా ఉద్యోగ సమాచారం

'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్ www.suryaepaper.com చూడండి.


అనుగ్రహం

శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయణం - వర్ష ఋతువు, కార్తీక మాసం దశమి మ.2.37, శతభిషం ఉ.6.32 వర్జ్యం మ.12.34 నుంచి 2.04 వరకు
రాహుకాలం ఉ.7.30 నుంచి 9.00 వరకు దుర్ముహూర్తం మ.12.08 నుంచి 12.53 వరకు తిరిగి మ.2.22 నుంచి 3.07 వరకు

## ఓబీసీలను విభజించడానికే
# కాంగ్రెస్ ప్రయత్నం

### ఝార్ఖండ్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ప్రధాని

- కాంగ్రెస్- జేఎంఎం ప్రభుత్వంపై నరేంద్ర మోడీ నిప్పులు
- విపక్షం పన్నే కుట్రల పట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని హెచ్చరికలు
- ఆర్టికల్ 370 రద్దుతో ఏడు దశాబ్దాలుగా కశ్మీర్‌లో లేని రాజ్యాంగం అమలు
- గత పదేళ్లలో రాష్ట్రానికి రూ.3 లక్షల కోట్లకుపైగా నిధులు మంజూరు చేసాం



6 లో

ఓబీసీలను విభజించడానికి కాంగ్రెస్– జేఎంఎం ప్రయత్నిస్తున్నాయని ప్రధాని నరేంద్ర మోదీ ఆరోపించారు. కాంగ్రెస్ ప్రయత్నాలు ఫలించకూడదు అంటే ప్రజలు ఐక్యంగా ఉండాలని సూచించారు. ఐక్యత ఉన్నప్పుడే భద్రత ఉంటుందని పేర్కొన్నారు. గతంలో ఓబీసీలు, గిరిజనులు, దళితుల మధ్య ఐక్యత ఏర్పడనంత వరకు కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాలను ఏర్పాటు చేస్తూనే ఉందని పేర్కొన్నారు. కాంగ్రెస్, జేఎంఎంలు పన్నే కుట్రల పట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలి. అధికారాన్ని చేజిక్కించుకోవడానికి అవి ఎంతకైనా దిగజారుతాయి. దేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి ఎస్సీ, ఎస్టీ, ఓబీసీల ఐక్యతకు వ్యతిరేకంగా కాంగ్రెస్ వ్యూహాలు పన్నుతూ దేశాన్ని దోచుకుంది.

## త్వరలో విశాఖ రైల్వే జోన్
# పనులు షురూ



7 లో

- విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ ఆలోచన కేంద్రానికి లేదు
- కేంద్ర మంత్రి శ్రీనివాస్ వర్మ కీలక వ్యాఖ్యలు

## రష్యాపై విరుచుకుపడ్డ
# ఉక్రెయిన్



6 లో

- 34 డ్రోన్లతో మాస్కోపై దాడి
- 2022లో యుద్ధం ఆరంభమయ్యాక మాస్కోపై ఇదే అతిపెద్ద దాడి
- అన్ని డ్రోన్లను కూల్చివేశామని ప్రకటించిన రష్యా

## మోడీ ఒక అబద్ధాల
# రారాజు

### మహా వికాస్ అఘాడి మేనిఫెస్టో విడుదల




6 లో

- కుల గణనను అమలు చేస్తామని హామీ
- రిజర్వేషన్ల పెంపుకు మార్గం సుగమం
- ప్రతి కుటుంబానికి ఏడాదికి రూ.3.5 లక్షల ప్రయోజనాలు
- రాజస్థాన్‌లో మాదిరిగా రూ.25 లక్షల ఆరోగ్య బీమా
- యువకులకు నెలకు రూ.4,000 భృతి
- రైతులకు రూ.3 లక్షల వరకు వ్యవసాయ రుణ మాఫీ : కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## మహారాష్ట్రలో బీజేపీ
# మేనిఫెస్టో విడుదల

- రైతుల రుణమాఫీ, 25 లక్షల ఉద్యోగాలు
- కూటమి సంకల్ప్ పత్ర పేరుతో ఎన్నికల హామీలు
- విజయం సాధించేందుకు మహాయుతి కూటమి తీవ్ర ప్రయత్నాలు
- రైతుల రుణమాఫీ, 25 లక్షల ఉద్యోగాలు ముఖ్యంశాలు
- రైతుల రుణమాఫీ గురించి తొలిసారి ప్రస్తావన



6 లో

## పాలమూరు నుండే కేసీఆర్
# రాజకీయ మనుగడ

- ఎంపీగా గెలిపిస్తే... సిఎంగా వంచించారు
- ప్రాజెక్టు పనులను అడ్డుకుంటే చరిత్ర క్షేమించదు
- కురుమూర్తి సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



టిఆర్‌యస్ అధినేత మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ రాజకీయ మనుగడ సాగించింది పాలమూరు నుండే అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిఆ గుర్తుచేశారు.



3 లో

## అంతో ఇంతో!




అలాగే పార్టీని నడిపేందుకు ఎప్పుడొస్తారని అడుగుతున్నారు సార్

## ఉక్రెయిన్ యుద్ధం ఆపేందుకు
# ట్రంప్ ప్రణాళిక..?



6 లో

- ఇరు దేశాల మధ్య 800 మైళ్ల బఫర్ జోన్
- యూరోపియన్ దళాలతో పెట్రోలింగ్..

రష్యా–ఉకయిన్ యుద్ధాన్ని ఆపేందుకు డొనాల్డ్ ట్రంప్ ఒక ప్రణాళికతో సిద్ధమైనట్లు తెలుస్తోంది. తాను అధికారంలోకి వచ్చిన వెంటనే ఉక్రెయిన్ యుద్ధాన్ని ఆపేస్తానని పలు సందర్భాల్లో ట్రంప్ చెప్పాడు.

## దేశంలోని విలువైన
# వనరులన్నీ వారికోసమే

- రాహుల్ గాంధీ జూడో యాత్రతో ప్రజాస్వామ్య శక్తుల్ని ఏకం చేశారు
- ఝార్ఖండ్‌లో కూటమి అభ్యర్థులను గెలిపించండి
- భారతీయ జనతా పార్టీ అభ్యర్థులను ఓడించండి
- డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క

దేశంలోని వనరులు, సంపద అంతా ప్రజలకు దక్కాలి కానీ కొంత మంది పెట్టుబడిదారులకు కాదని, అలాంటి ప్రయత్నాలను ప్రజలు తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు తెలంగాణ ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క. ఏఐసీసీ సీనియర్ పరిశీలకుడు, స్టార్ క్యాంపెయినర్ గా జార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికల్లో ప్రచారం చేస్తున్న భట్టి విక్రమార్క.. అక్కడి కార్యకర్తలతో బూతు స్థాయి మీటింగుల్లోనూ, బహిరంగ సభల్లోనూ పాల్గొంటూ అక్కడి కూడమిని గెలిపించే ప్రయత్నాలు చేస్తున్నారు.



3 లో



3 లో

## రేవంత్ రెడ్డి, కేసీఆర్‌లపై బండి సంజయ్ ఫైర్

- మహారాష్ట్రలో రేవంత్ రెడ్డి అబద్ధాలు చెబుతున్నారని ఆగ్రహం
- తాము మహారాష్ట్రకు వెళ్లి కాంగ్రెస్ బండారం బయటపెడతామని హెచ్చరిక
- తీవ్రస్థాయిలో మండిపడిన బండి సంజయ్

## బీసీ గణన సర్వేకి అందరూ
# సహకరించాలి



3 లో

- ప్రజా ప్రతినిదులు స్వయంగా కుటుంబ సర్వే లో పాల్గొని ప్రజలకు అవగాహన కల్పించాలి
- జీవో నెంబర్ 18 ద్వారా ప్రభుత్వం చేస్తున్న సర్వే గొప్పం ప్రజలకు అనుమానాలు అవసరం లేదు
- క్రీడల్లో హుస్నాబాద్ రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో ఉండాలి
- హుస్నాబాద్ క్రీడా మైదానాన్ని భవిష్యత్ లో రాష్ట్ర స్థాయి అన్ని రకాల క్రీడలు ఇక్కడే జరిగేలా నిర్వహిస్తాం



# అమరావతి అభివృద్ధికి ముందడుగు

అమరావతి: రాజధాని అమరావతి నగరం సుస్థిరాభివృద్ధి, నగర నిర్మాణం కోసం ప్రపంచ బ్యాంకు ( ), ఆసియా అభివృద్ధి బ్యాంకులు ఇచ్చే నిధుల వినియోగంపై ప్రభుత్వ ఉత్తర్వులు ఇచ్చింది. ప్రపంచ బ్యాంకు, ఆసియా అభివృద్ధి బ్యాంకు సంయుక్తంగా రూ.15 వేల కోట్ల రుణ సహకారాన్ని అందించనున్నట్టు స్పష్టం చేసింది. ఈ నిధులతో రాజధాని అమరావతిలో అత్యున్నత ప్రమాణాలతో మౌలిక వసతులు, హరిత నిర్మాణాలు, ఉపాధి అవకాశాలు మెరుగ్గా ఉండేలా కార్యాచరణ చేపట్టాలని స్పష్టం చేసింది. ప్రజా రాజధానిగా అమరావతి అభివృద్ధికి చేపట్టాల్సిన ప్రణాళికలు అమలు చేయాలని సీఆర్‌డీఏను (్ర) ఆదేశిస్తూ ఉత్తర్వులు ఇచ్చింది. ప్రధాన రహదారులు, డక్టులు, డ్రెయిన్‌లు, వరద నీటి ప్రవాహానికి అనుగుణంగా కాలువలు, నీటి రిజర్వాయర్‌లు, సురక్షిత తాగునీరు లాంటి సదుపాయాలకు సంబంధించిన ప్రాజెక్టులు చేపట్టాలని ఆదేశించారు. అమరావతి రాజధాని సుస్థిరాభివృద్ధికి ఏపీ సీఆర్‌డీఏ ప్రతిపాదనలు సమర్పించగా.. కేంద్ర ఆర్థిక వ్యవహారాల శాఖ ఆమోదించిందని వెల్లడించారు. ఈ ప్రతిపాదనలకు ప్రపంచ బ్యాంకు, ఆసియా అభివృద్ధి బ్యాంకులు కూడా ఆమోదం తెలిపి అమరావతి నగర నిర్మాణం అభివృద్ధికి చెరో 800 మిలియన్ డాలర్ల మేర ఆర్థిక సాయం అందించేందుకు ముందుకు వచ్చినట్టు వెల్లడించారు. మిగతా నిధులను కేంద్రం సహకారంతో రాష్ట్ర ప్రభుత్వం సమకూర్చుకుంటుందని స్పష్టం చేసింది. ప్రపంచ బ్యాంకు, ఆసియా అభివృద్ధి బ్యాంకుల నుంచి ఆర్థిక సాయం పొందేందుకు ఏపీ సీఆర్‌డీఏ కమిషనర్‌కు అధికారం కల్పిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చింది. అభివృద్ధి, నిర్మాణ ప్రణాళికల ఆధారంగా దశల వారీగా బ్యాంకుల నుంచి నిధులు పొందేందుకు ప్రత్యేక ఖాతా ఏర్పాటు చేయాలని నిర్ణయించింది.

# విధులలో ఉన్న పోలీసులను బెదిరిస్తే కఠిన చర్యలు



● అధికారులకి ఎలాంటి అపాయం జరిగినా బెదిరించిన వారిదే బాధ్యత ● ఐపీఎస్ అధికారులు లక్ష్యంగా గత ముఖ్యమంత్రి చేసిన వ్యాఖ్యలు సరికాదు ● ఇంకోసారి ఇలాంటి బెదిరింపులకు పాల్పడితే సుమోటోగా కేసులు ● గత ముఖ్యమంత్రి పర్యటనల్లో చెట్ల నరికివేతపై వాల్టా చట్టం కింద చర్యలు ● అటవీ అమర వీరుల త్యాగాలు వృథా కానివ్వం ● భావితరాలు గుర్తుంచుకునేలా విగ్రహాల ఏర్పాటు... భవనాలకు అమర వీరుల పేర్లు ● గుంటూరు అరణ్యభవన్ లో జరిగిన అటవీ అమరవీరుల సంస్మరణ కార్యక్రమంలో రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, అటవీ, పర్యావరణ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : 'విధి నిర్వహణలో ఉన్న పోలీసు అధికారులను బెదిరిస్తే కూటమి ప్రభుత్వం చూస్తూ ఊరుకోదని,. అధికారులకు ఇంకోసారి హెచ్చరికలు వంటివి చేస్తే సుమోటోగా చర్యలు తీసుకుంటామని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ హెచ్చరించారు. ఇటువంటి వారిపై కేసులు పెడతామ'ని ఆయన తెలిపారు. అధికారులపై ఈగ వాలినా, చిన్న గీతపడినా బెదిరింపులకు దిగినవారే బాధ్యత వహించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు.

సప్త సముద్రాలు దాటినా, రిటైర్ అయినా వదిలి పెట్టమని ఐపీఎస్ అధికారులను లక్ష్యంగా గత ముఖ్యమంత్రి చేస్తున్న వ్యాఖ్యలను సుమోటోగా స్వీకరిస్తామని తెలిపారు. కర్తవ్య నిర్వహణలో ఉన్న అధికారులు ఎవరూ వాళ్ల బెదిరింపులకు బెదిరిపోరన్నారు. 20 ఏళ్లు తమ ప్రభుత్వం ఉంటుందని మభ్యపెట్టి గత ప్రభుత్వంలో పోలీసు అధికారులతో ఘోర తప్పిదాలు చేయించారని, రోడ్డు మీద నిరసనను చూస్తున్న మహిళలపై కూడా హత్యాయత్నం కేసులు పెట్టారని చెప్పారు. ప్రతిపక్షంలో ఉండగా పోలీసులు ఎన్నిసార్లు ఇబ్బంది పెట్టినా బాధ్యతగా వ్యవహరించమని కోరడం తప్ప ఏనాడూ... అంతు చూస్తామని మాట్లాడలేదన్న విషయాన్ని గుర్తు చేశారు. ముఖ్యమంత్రిగా పని చేసిన వ్యక్తి, శాసనసభ్యుడిగా ఉన్న వ్యక్తి కర్తవ్య నిర్వహణలో ఉన్న అధికారులను బెదిరిస్తూ వ్యాఖ్యలు చేయడాన్ని తప్పుబట్టారు. ఆదివారం గుంటూరు అరణ్య భవన్ లో జరిగిన రాష్ట్ర అటవీ అమర వీరుల సంస్మరణ దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. స్మారక స్థూపం వద్ద అటవీశాఖ ఉన్నతాధికారులతో కలసి అమర వీరులకు పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు. అనంతరం అమరవీరుల కుటుంబాలను సన్మానించారు.

ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ తిరుపతి జిల్లా ఎస్పీ శ్రీ సుబ్బారాయుడు సప్త సముద్రాల ఆవల ఉన్నా వదలం అని గత ముఖ్యమంత్రి అంటున్నారు. డీజీపీని రిటైర్ అయినా వదలం అని అంటున్నారు. విధి నిర్వహణలో ఉన్న అధికారులను బెదిరిస్తే ఊరుకునేది లేదు.

గత ప్రభుత్వంలో పోలీసులతో ఘోర తప్పిదాలు చేయించింది. కూటమి ప్రభుత్వం అలాంటి ప్రభుత్వం కాదు. మీరు ఇంట్లో కూర్చుని రోడ్డు మీద ఆడ బిడ్డలకు సంరక్షణ లేదని విమర్శలు చేస్తున్నారు. ఆడ బిడ్డల మీద దాడులు ఎప్పుడు మొదలయ్యాయి? రాష్ట్రంలో ఎన్నడూ లేని విధంగా ఉన్మాదులు ఎందుకు ఇలా పేట్రేగిపోతున్నారు? గత ప్రభుత్వంలో పాలకులు బాధ్యతారాహిత్యంగా నోటికి వచ్చిందల్లా మాట్లాడేశారు. నాటి ప్రతిపక్ష నేత, ప్రస్తుత ముఖ్యమంత్రి గారి సతీమణిని తిట్టారు. ఇళ్లలోకి వచ్చి బిడ్డలను రేప్ చేస్తామని మాట్లాడారు. పాలించే నాయకులే ఇష్టారాజ్యంగా మాట్లాడితే.. క్రిమినల్స్ కి తప్పులు చేసినా పర్వా లేదన్న ధైర్యం వస్తుంది.

**సామాజిక మార్పుతోనే ఆడ బిడ్డలపై అఘాయిత్యాలు ఆగుతాయి**

ఆడ బిడ్డలపై అఘాయిత్యాలు ఆగాలంటే మొదట మనందరికీ సామాజిక స్పృహ ఉండాలి. అన్యాయం జరిగితే ఆపాలన్న ఆలోచన సమాజానికి ఉండాలి. కళ్ల ముందు ఆడబిడ్డలను ఏడిపిస్తుంటే చోద్యం చూస్తూ ఉంటారు. ముందుగా ప్రజలు కళ్ల ముందు జరుగుతున్న అన్యాయాన్ని నిలువరించాలి. నా కళ్ల ముందు ఏ ఆడబిడ్డకు ఇబ్బంది కలిగినా చూస్తూ ఊరుకోను. పోలీసులు కూడా.. ఫిర్యాదు చేసిన వారిని క్రిమినల్స్ గా పరిగణించవద్దు. ఇటీవల కాకినాడ జిల్లాలో జరిగిన రోడ్డు ప్రమాదం కేసు పెట్టడానికి వెళ్తే అధికారులు సరిగా స్పందించలేదు. ఆ కేసులో తమ బిడ్డ బ్రెయిన్ డెడ్ అయితే అతని తల్లి అవయవాలు దానం చేయడం నన్ను కదిలించింది. ఇలాంటి సమయంలో ప్రాణాలు తీసుకురాలేకపోయినా, మన ప్రవర్తన ఓదార్పునివ్వాలి. ప్రజలు కూడా నేరం మీద ఫిర్యాదు చేసేందుకు వెళ్తే పోలీసులు మనల్ని ఇబ్బందిపెడతారు అన్న ఆలోచనల నుంచి బయటకు రావాలి. పది మంది వెళ్లి ఫిర్యాదు చేస్తే అలాంటి పరిస్థితులను నిలువరించవచ్చు.

**నేరగాళ్లకి కుల, మతాలు ఉండవు**

ఎన్ని చట్టాలు తెచ్చినా వాటిని అమలు చేసే వ్యక్తుల్లో చిత్తశుద్ధి లేకపోతే ఫలితం ఉండదు. నిర్భయ కేసు తర్వాత కూడా కోల్ కత్తా ప్రభుత్వ ఆసుపత్రి లాంటి ఘటనలు పునరావృతం అవుతున్నాయి. చట్టాల అమలుకు ప్రజల నుంచి కూడా సహకారం అవసరం. సింగపూర్ తరహా శిక్షలు అమలు చేయాలి. నిర్భయ చట్టం సమయంలో చాలా మంది పార్లమెంటేరియన్లు, న్యాయమూర్తులు కూడా బలంగా మాట్లాడారు. క్రిమినల్స్ కి కులాలు, మతాలు ఉండవు. సంఘ విద్రోహ చర్యలకు పాల్పడి కులాల వెనుక దాక్కుంటామంటే కుదరదు. ఏ కులం అయినా, మతం అయినా తప్పు చేస్తే శిక్షించి తీరాలని ముఖ్యమంత్రి గారికి, డీజీపీ గారికి చెప్పాము. దీంతో పాటు ఆడ బిడ్డల సంరక్షణలో ముందుగా చుట్టు పక్కల వారి పర్యవేక్షణ ఉండాలి. ఫ్రూంచ్ సెక్టార్ మాదిరి విలేజ్ డిఫెన్స్ సిస్టం ఉండాలి. ప్రాంతాల వారీగా యువత, పెద్దల కలయికతో డిఫెన్స్ కమిటీలు రావాలి. ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్తాం. దీంతోపాటు విద్యార్థినులకు విద్యాలయాల్లో నిరంతర స్వీయ రక్షణ శిక్షణ తరగతులు ఏర్పాటు చేయాలి.

**గంజాయి, డ్రగ్స్ నిర్మూలనకు ప్రత్యేక కార్యాచరణ**

గత ప్రభుత్వంలో ముఖ్యమంత్రి పర్యటనల పేరిట ఇష్టానుసారం రోడ్ల పక్కన ఉన్న చెట్లు నరికేశారు. ఈ చర్యలు పర్యావరణ సమతుల్యతను దెబ్బతీశాయి. ఈ వ్యవహారంలో బాధ్యులపై వాల్టా చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటాము. చెట్ల నరికివేత మీద చర్యలు మొదలుపెడితే వైసీపీలో ఉన్న చాలా మంది నాయకులు ఊచలు లెక్కపెట్టాల్సి ఉంటుంది. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు చెట్ల నరికివేతపై మేము ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా పోలీస్ శాఖ స్పందించలేదు. అయితే గత ప్రభుత్వం నుంచి వారసత్వంగా ఊహించనన్ని సమస్యలు కూటమి ప్రభుత్వానికి వచ్చాయి. లా అండ్ ఆర్డర్ సమస్యలతోపాటు సరస్వతి పవర్ భూముల్లో 76 ఎకరాలు అసైన్డ్ భూములు, చుక్కల భూములు ఆక్రమించేశారు. దీనితోపాటు వాగులు వంకల సంరక్షణ బాధ్యత కూడా ఉంది. అటవీ శాఖ అధికారులతో ఈ అంశంపై చర్చిస్తున్నాము. పవర్ ప్లాంట్ పరిధిలో గ్రీన్ జోన్ ఏర్పాటు చేయాలి. కాలుష్య నియంత్రణ మండలి నుంచి అనుమతులు కూడా లేవు. సరస్వతి పవర్ వ్యవహారంలో పాల్పడిన ఉల్లంఘనలన్నింటినీ పరిశీలించి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుంది. విశాఖ నడిబొడ్డున గంజాయి పెంచుతున్నారు. భవిష్యత్తులో గంజాయి సాగు, డ్రగ్స్ నిర్మూలనకు సంబంధించి ప్రత్యేక ప్రణాళికలు రూపొందిస్తున్నాము.

**అటవీ అమర వీరుల త్యాగాలను వృథా కానివ్వం**

అటవీ సంపద దోచుకునే స్మగ్లర్లు, అరాచక ముఠాలకు ఎదురొడ్డి ప్రాణాలర్పించి వీర మరణం పొందిన అటవీ సిబ్బంది త్యాగాలు వృథా కానివ్వకుండా, వారి ఆశయాలకు అనుగుణంగా మనం పని చేయాలి. అటవీ సంపద పరిరక్షణలో ఒక ఐ.ఎఫ్.ఎస్. అధికారితో పాటు 23 మంది సిబ్బంది తమ ప్రాణాలు అమూల్యమైన ప్రాణాలు కోల్పోయారు. విధి నిర్వహణలో అశువులు బాసిన వారి కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుంది. అమరవీరుల త్యాగాలను స్ఫూర్తిగా తీసుకొని ప్రకృతి ప్రసాదించిన వన సంపదను భవిష్యత్తు తరాలకు అందించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేద్దాం. ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారు చెప్పినట్లు మనది వసుధైక కుటుంబం. భూమ్మీద మనతో పాటు సహజీవనం చేస్తున్న జంతువులు, చెట్లు చేమలు, పశు పక్షాదులను రక్షించే బాధ్యత మనందరిదీ. సిబ్బంది, నిధుల కొరత ఉన్నా వాటిని అధిగమించి అటవీ శాఖను బలోపేతం చేస్తాం. అటవీశాఖలో సిబ్బంది కొరత ఉన్నా అధికారులు నిబద్ధతతో పని చేస్తున్నారు. రాజకీయ నాయకులు వాళ్ల ముందర కాళ్లకు బంధాలు వేయకుండా వాళ్ల పని వాళ్లను చేసుకోనిస్తే సరిపోతుంది.

**దాతల సహకారంతో సంజీవని స్కీమ్ కు నిధులు**

అటవీ సంపద సంరక్షణలో ఇండియన్ ఫారెస్ట్ ఆఫీసర్, కీర్తిచక్ర అవార్డు గ్రహీత దివంగత శ్రీ పందిళ్లపల్లి శ్రీనివాస్ తో సహా 23 మంది ఫారెస్ట్ అధికారులు అశువులు బాసారు. గంధపు చెక్కలు, ఏనుగు దంతాల స్మగ్లర్ వీరప్పన్ తో పోరాటం చేసి శ్రీ శ్రీనివాస్ గారు ప్రాణాలు వదిలారు. వీరి త్యాగాలను మనతో పాటు భావి తరాలు మరిచిపోకూడదు. భవిష్యత్ తరాలు గుర్తించుకునేలా విగ్రహాల ఏర్పాటు, నగర వనాలు, అటవీ శాఖ భవనాలకు వారి పేర్లు పెడతాం. అమరవీరుల కుటుంబాలను ఆదుకోవడానికి తీసుకొచ్చిన సంజీవని పథకానికి పారిశ్రామికవేత్తలు, దాతలతో మాట్లాడి రూ. 5 కోట్ల నిధులు సమీకరిస్తాం. అమరవీరుల స్తూపాలను ఏర్పాటు చేస్తాం.

**బిష్ణోయ్ తెగలా పోరాటం చేద్దాం**

చెట్లు, వన్య ప్రాణులను కాపాడుకోవడానికి బిష్ణోయ్ తెగ ఎంత వరకైనా వెళ్తుంది. జోద్ పూర్ రాజు చేపట్టిన చెట్లు నరికివేతకు వ్యతిరేకంగా అమృతా దేవి నాయకత్వంలో బిష్ణోయ్ తెగ శాంతియుతంగా పోరాడి వందల సంఖ్యలో ప్రాణాలను అర్పించింది. రాజు సైన్యంపై ఎదురుదాడి చేయకుండా చెట్లను కౌగలించుకొని సైన్యం చేతిలో వీరమరణం పొందారు. ఆ కోవకు చెందిన వ్యక్తులే మన అమరవీరులు. ఇలాంటి వారినే స్ఫూర్తిగా తీసుకొనే అటవీ సంపద సంరక్షణ కోసం శ్రీ సుందర్ లాల్ బహుగుణ చిప్కో ఉద్యమం చేశారు. అటవీశాఖ నా చేతిలో ఉన్నంత వరకు ఎలాంటి సంస్కరణలు తీసుకొస్తే ప్రజలకు మేలు జరుగుతుందో అలాంటివి సంస్కరణలు తప్పకుండా తీసుకొస్తాం. ఏలూరు జిల్లా ఐ.ఎస్. జగన్నాథపురం పంచాయతీ పరిధిలో సహజ వనరులు ఇష్టారాజ్యంగా తవ్వేశారు. అనుమతులు లేకుండా సాగుతున్న ఈ దోపిడీ వల్ల వ్యక్తులు బలపడుతున్నారు. ప్రభుత్వ ఆదాయానికి గండి పడుతోంది. పంచాయతీలకు సీనరేజ్ రావడం లేదు. దీన్ని సరి చేయాల్సి ఉంది. ప్రకృతి వనరుల దోపిడీని అరికట్టేందుకు ఇప్పటికే టోల్ ఫ్రీ నంబర్ ఇచ్చాము. ఆ నంబర్ కి కాల్ చేస్తే ఇతర శాఖల సిబ్బందితో సమన్వయం చేసుకుని అడ్డగోలు దోపిడీకి అడ్డుకట్ట వేస్తాం. స్మగ్లర్ల నుంచి స్వాధీనం చేసుకున్న ఎర్రచందనాన్ని త్వరలో అంతర్జాతీయ బిడ్డింగ్ ద్వారా వేలం వేయబోతున్నాం అన్నారు. ఈ కార్యక్రమంలో శాసనసభ్యులు మహ్మద్ నసీర్, గల్లా మాధవి, బి.రామాంజనేయులు, గుంటూరు జెడ్పీ ఛైర్మన్ కత్తెర హెన్రీ క్రిస్టినా, గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ కావటి మనోహర్ నాయుడు, అటవీశాఖ చీఫ్ కన్జర్వేటర్ శ్రీ చిరంజీవి చౌదరి, అటవీశాఖ ఉన్నతాధికారులుకజురియా, శ్రీ ఎస్.ఎస్. శ్రీధర్, శ్రీ రాహుల్ పాండే తదితరులు పాల్గొన్నారు.

# అనంతపురం కేంద్రంగా... ఈఎన్‌సిలో అవినీతి

● నాడు ఏఈ, డిఈఈల బదిలీల్లో గోల్‌మాల్ ● నేడు ఎమినిటీస్ పదోన్నతుల్లో చేతివాటానికి ప్రణాళికలు ● అనంతపురం పబ్లిక్ హెల్త్ ఎస్ఈగా అనర్హుడికి అందలం




ఏపీ క్రైమ్, నవంబర్ 10 మేజర్ న్యూస్ : అనంతపురం కేంద్రంగా తాడేపల్లిగూడెం గుంటూరు జిల్లా ఇంజనీరింగ్ ఇన్ చీఫ్ ( ఈఎంసిలో) భారీ అవినీతి అక్రమాలు జరుగుతున్నాయని అత్యంత విశ్వాసనీయ ఉద్యోగుల సమాచారం. ఆ కార్యాలయంలో పనిచేసే డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కు , అనంతపురం పబ్లిక్ హెల్త్ ఇన్చార్జి ఎస్ ఈ కి ఉన్న లోపాయికారి ఒప్పందాలతో భారీ అవినీతికి తెరలేపారని తెలిసింది. మొన్నటికి మొన్న జరిగిన ఏ ఈ, డి ఈ ఈ ల బదిలీల్లో కూడా వారికి సంబంధించిన ఆనంగు శిష్యులకు( వైసిపి ఇంజనీర్ల కోటరీ ) కీ కావాల్సిన చోటికి అక్కడక్కడే బదిలీలు చేయించి పెద్ద పీట వేశారన్న ఆరోపణలు ఉన్నాయి. సాక్షాత్ ఆయా నియోజకవర్గాలకు సంబంధించిన కూటమి ప్రజాప్రతినిధులు రికమండేషన్ లెటర్స్ ఇచ్చినప్పటికీ అవినీతి బాగా చేసే ఇంజనీర్లకే కావలసిన చోటకు పోస్టింగ్ ఇచ్చి ప్రోత్సహించారనే విమర్శలు గుప్పు మంటున్నాయి. అనంతపురం నగరపాలక సంస్థలో పనిచేసే డీఈఈ లైన సుభాష్, దాక్షాయిని, ఇక్కడి నుండి ఇటీవలే తాడిపత్రికి పోయిన రాంప్రసాద్ రెడ్డి బదిలీలను ఒకసారి పరిశీలిస్తే అందులోని లోగుట్టు అర్థం అవుతుంది అని ఉద్యోగులు అంటున్నారు. మరి ముఖ్యంగా సుభాష్ కు చెందిన బదిలీని పరిశీలిస్తే బదిలీల బ్యాన్ ఉన్న సమయంలో ఎంచక్కా ప్రభుత్వానికి తెలియకుండా మరోచోటికి బదిలీ చేయించారు. ఈ అధికారి పై మొదటి నుండి కూడా తీవ్ర అవినీతి ఆరోపణలు ఉన్నాయి. అదేవిధంగా రాంప్రసాద్ రెడ్డి కేవలం రెండు నెలల వ్యవధిలోనే అనంతపురం నుండి గుత్తి, గుత్తి నుండి ధర్మవరం కు డిప్యూటేషన్, మళ్లీ అనంతపురం నుండి తాడిపత్రికి జిల్లాను వీడకుండా ఇక్కడిక్కడే వేసుకుంటూ భారీగా అవినీతిని ప్రోత్సహిస్తున్నారు అని తెలిసింది. అదేవిధంగా డిఈ దాక్షాయని అవినీతికి పాల్పడుతుందని ఎందరో ఫిర్యాదులు చేసిన ఆమెను ప్రభుత్వానికి సరెండర్ చేయకుండా అనంత నగరపాలకలోనే కొనసాగించడం చేస్తున్నారని సమాచారం. నేడు అమినిటీస్ పదోన్నతుల్లో చేతివాటానికి ప్రణాళికలు గ్రామ, వార్డు సచివాలయలలో పనిచేసే అమినిటీస్ కు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లుగా అవకాశం కల్పించాలనే ప్రభుత్వ ఉద్దేశం మంచిదే అయినప్పటికీ మొదటి ప్రాధాన్యత ఇవ్వాల్సిన బీటెక్ సివిల్ చదివిన ఉద్యోగులను పక్కనపెట్టి మెకానికల్, ఎలక్ట్రికల్ వారికి పెద్దపీట వేస్తున్నారని తెలిసింది. బీటెక్ సివిల్ చదివిన ఉద్యోగులు డిపార్ట్మెంట్ టెస్ట్ 137,142 పాస్ కావాలంటే చాలా కష్టంతో కూడుకున్నది, పరీక్షలు రాసే వారిలో కేవలం కొద్ది మంది మాత్రమే ఉత్తీర్ణత సాధిస్తారు. మెకానికల్, ఎలక్ట్రికల్ చదివిన ఉద్యోగులతో పోలిస్తే బీటెక్ సివిల్ చేసిన ఉద్యోగులకు మొదట ప్రాధాన్యత ఇచ్చిన తర్వాతే మిగిలిన ఉద్యోగులకు పదోన్నతులు ఇవ్వాల్సి ఉండగా వారిని పక్కన పెట్టి మెకానికల్, ఎలక్ట్రికల్ చేసిన వారికి మొదటి ప్రాధాన్యత ఇస్తున్నారని సమాచారం. ఇలా అడ్డదిడ్డంగా ఎనిమిటిస్ పదోన్నతులలో చేతివాటానికి అనంతపురం కేంద్రంగా తాడేపల్లిగూడెం గుంటూరు జిల్లా ఇంజనీరింగ్ ఇన్ చీఫ్ కార్యాలయంలో అవినీతి బీజాలు పడుతున్నాయని తెలుస్తుంది. ఇక్కడ మరో కొసమెరువు ఏమిటంటే అనంతపురం జిల్లాలోనే ఎందరో సీనియర్లు సుపరింటెండెంట్ ఇంజనీర్లు ( ఎస్ ఈ లు) ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్, ఇరిగేషన్, అనంతపురం నగరపాలక సంస్థలో ఉన్నప్పటికీ కేవలం ఒక ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కు ( అది కూడా వైసిపి ఇంజనీరు ) కు అనంతపురంలోని దీర్ఘకాలంగా తిష్ట వేసిన అధికారికి 8 జిల్లాల పబ్లిక్ హెల్త్ ఎస్ ఈ ఇంచార్జ్ గా ఇవ్వడం పై తీవ్ర విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. అది కూడా ఈ పోస్ట్ లో ఎవరిని భర్తీ చేయకుండా ఓ పది రోజులపాటు ఖాళీ పెట్టి మరి ఒక ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (ఈ ఈ )కు అవకాశం కల్పించడంలో డిప్యూటీ ఈఎన్సీ బ్రహ్మజీ కీలకంగా వ్యవహరించారని తెలుస్తోంది. ఈ విషయంపై ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం చొరవ చూపి నిజమైన అర్హులకు ప్రాధాన్యత ఇవ్వడంతో పాటు అవినీతి, అక్రమాలను ప్రోత్సహించే అధికారులపై చర్యలు తీసుకోవాలని అదే శాఖలోని కొంతమంది నిజాయితీ ఉద్యోగులు కూటమి ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

# నేడు తుమ్మలపల్లి కళాక్షేత్రంలో మైనారిటీ సంక్షేమ దినోత్సవం



● ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి ఎన్ఎండి ఫరూక్ ● ముఖ్య అతిథులుగా సీఎం, డిప్యూటీ సీఎం

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : భారత రత్న మౌలానా అబుల్ కలాం ఆజాద్ 137వ జయంతి సందర్భంగా మైనార్టీ సంక్షేమ దినోత్సవం, జాతీయ విద్యా దినోత్సవం ను నిర్వహించేందుకు ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. ఇందులో భాగంగా ఏపీ ప్రభుత్వ మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఈనెల 11వ తేదీన విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో మైనారిటీ సంక్షేమ దినోత్సవం రాష్ట్రస్థాయి కార్యక్రమాన్ని నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేశారు. విజయవాడ సెంట్రల్ ఎమ్మెల్యే బోండా ఉమామహేశ్వరరావు అధ్యక్షతన మైనార్టీ సంక్షేమ దినోత్సవం నిర్వహిస్తున్నారు. కళాక్షేత్రంలో జరుగుతున్న వివిధ ఏర్పాట్లను ఆదివారం రాష్ట్ర మైనారిటీ సంక్షేమ న్యాయ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పరిశీలించారు.

సోమవారం ఉదయం 11 గంటలకు జరిగే మైనార్టీ సంక్షేమ దినోత్సవానికి ముఖ్య అతిథులుగా ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ తోపాటు ఆరోగ్యం,కుటుంబ సంక్షేమ, వైద్య విద్య మంత్రి సత్య కుమార్ యాదవ్, గనులు భూగర్భ ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి, విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్,మచిలీపట్నం ఎంపీ వల్లభనేని బాలశౌరి, పలువురు ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలు పాల్గొంటారని తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ మాట్లాడుతూ భారతరత్న మౌలానా అబుల్ కలాం ఆజాద్ 137వ జయంతిసందర్భంగా అత్యంత ప్రతిష్టాత్మకంగా మైనారిటీ సంక్షేమ దినోత్సవం, జాతీయ విద్యా దినోత్సవాన్ని రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్నట్లు మంత్రి పేర్కొన్నారు. రాష్ట్రంలోని అన్ని జిల్లా కేంద్రాలలో ఆయా జిల్లాల కలెక్టర్ల అధ్యక్షతన మైనార్టీ సంక్షేమ దినోత్సవం, జాతీయ విద్యా దినోత్సవం నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని ఏర్పాట్లను పూర్తి చేసిందని తెలిపారు. ప్రజలందరూ భారతరత్న అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలకు హాజరై విజయవంతం చేయాలని మంత్రి పిలుపునిచ్చారు అనంతరం మైనారిటీ సంక్షేమ శాఖ కార్యదర్శి, కమిషనర్, ఉర్దూ అకాడమీ డైరెక్టర్, వక్ఫ్ బోర్డు సీఈవో, మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఎండి, మైనార్టీ సంక్షేమ శాఖ ముఖ్య అధికార యంత్రాంగంతో మంత్రి ఎన్ఎండి ఫరూక్ దినోత్సవం నిర్వహణపై సమీక్ష నిర్వహించారు.

# చేనేతను ఆదుకుంటాం



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : కూటమి ప్రభుత్వం చేనేతను అన్ని విధాల ఆదుకుంటుందని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. మంగళగిరి తాడేపల్లి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కొలనుకొండ జాతీయ రహదారి సమీపంలో ఆదివారం పద్మశాలీ ఇంటర్నేషనల్ వెల్ఫేర్ అసోసియేషన్(పి ఐ డబ్లు ఎ ) ఆధ్వర్యంలో చేపడుతున్న నూతన పద్మశాలీ భవన్ శంకుస్థాపన కార్యక్రమానికి లోకేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం పద్మశాలీ భవన్ కు మంత్రి లోకేష్ శంకుస్థాపన చేశారు. పద్మశాలీ ఇంటర్నేషనల్ వెల్ఫేర్ అసోసియేషన్ కేంద్ర కమిటీ అధ్యక్షులు స్వర్గం పుల్లారావు దంపతులు పూజా కార్యక్రమం నిర్వహించారు. శంకుస్థాపన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన నారా లోకేష్ కు పీఐడబ్ల్యూఏ సభ్యులు, కూటమి నేతలు, కార్యకర్తలు మంగళ వాయిద్యాలతో ఘనంగా స్వాగతం పలికారు. 17 ఏళ్ల క్రితం విజయవాడలో ప్రారంభమైన పద్మశాలి ఇంటర్నేషనల్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్రవ్యాప్తంగా వివిధ సేవా కార్యక్రమల ద్వారా చేనేత కుటుంబాలకు అండగా నిలుస్తోందనీ అన్నారు. అంతేకాకుండా పేద విద్యార్థులు, చేనేత కుటుంబాలకు దాదాపు మూడు కోట్లకు పైగా సహాయ సహకారాలు అందించడం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ మంగళగిరిలో అంతర్జాతీయ ప్రమాణాలతో వీవర్స్ శాల ఏర్పాటు చేసి చేనేత కుటుంబాలకు అండగా నిలిచామన్నారు. చేనేత మహిళలకు పెద్దఎత్తున ఆధునిక రాట్నాలను పంపిణీ చేశామని ఆయన తెలిపారు. పీఐడబ్ల్యూఏ చేపడుతున్న కార్యక్రమాలు, నూతన పద్మశాలీ భవన్ నిర్మాణానికి సంబంధించిన వివరాలను ఈ సందర్భంగా లోకేష్ అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి కార్పొరేషన్, డెవలప్మెంట్ ఛైర్మన్ నందం అబద్దయ్య, టిటిడి బోర్డు మెంబర్ తమ్మిశెట్టి జానకి దేవి, ఎమ్మెల్సీలు మురుగుడు హనుమంతరావు, పంచుమర్తి అనురాధ, టిడిపి తాడేపల్లి మండల అధ్యక్షులు అమరా సుబ్బారావు, టిడిపి పట్టణ అధ్యక్షులు వల్లభనేని వెంకట్రావు, టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# 24,25 తేదీల్లో కలెక్టర్ల సదస్సు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : కలెక్టర్ల సదస్సును ఈనెల 24, 25తేదీల్లో నిర్వహించడానికి ప్రభుత్వం సిద్ధమవుతోంది. శాసనసభ సమావేశాలు ముగిసిన తర్వాత కలెక్టర్ల సదస్సు నిర్వహించనున్నది. తొలిసారి జరిగిన కలెక్టర్ల సమావేశంలో చర్చించిన, తీసుకున్న నిర్ణయాలకు తగ్గట్లు పురోగతి వివరించేలా నివేదికలు సిద్ధం చేయాలని కలెక్టర్లను ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. గడిచిన నాలుగు నెలల్లో ప్రభుత్వ శాఖల వారీగా నివేదిక సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూచించారు.కలెక్టర్ల సదస్సును ఈనెల 24, 25తేదీల్లో నిర్వహించడానికి ప్రభుత్వం సిద్ధమవుతోంది. శాసనసభ సమావేశాలు ముగిసిన తర్వాత కలెక్టర్ల సదస్సు నిర్వహించనున్నది. తొలిసారి జరిగిన కలెక్టర్ల సమావేశంలో చర్చించిన, తీసుకున్న నిర్ణయాలకు తగ్గట్లు పురోగతి వివరించేలా నివేదికలు సిద్ధం చేయాలని కలెక్టర్లను ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. గడిచిన నాలుగు నెలల్లో ప్రభుత్వ శాఖల వారీగా నివేదిక సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూచించారు.

# మంత్రి సవితతో ఖాదీ బోర్డు ఛైర్మన్ చౌదరి భేటీ



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవితను నూతనంగా నియమితులైన ఏపీ ఖాదీ మరియు విలేజ్ బోర్డు ఛైర్మన్ కేకే చౌదరి మర్యాద పూర్వకంగా కలిశారు. ఖాదీ బోర్డు ఛైర్మన్ గా నియమించినందుకు సీఎం చంద్రబాబుకు, మంత్రి నారా లోకేశ్ తో పాటు మంత్రి సవితకు ఆయన ధన్యవాదాలు తెలియజేశారు. తాడేపల్లిలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో మంత్రిని కేకే చౌదరి ఆదివారం కలిశారు. ఈ సందర్భంగా మంత్రి సవితను దుశ్శాలువాతో సత్కరించారు. అనంతరం ఖాదీ బోర్డు ఆధ్వర్యంతో అమలవుతున్న పథకాల గురించి ఇరువురు చర్చించారు. ఈ సమావేశంలో పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మహిళలపై జరుగుతున్న ఘటనలు అరికట్టండి



అమరావతి బ్యూరో, ప్రతినిధి: మహిళలపై జరుగుతున్న అత్యాచారాలు, హత్యలు, లైంగిక వేధింపులు, సోషల్ మీడియాలో పోస్టింగ్ లపై చర్యలు తీసుకోవాలని వినతి పత్రం సమర్పించిన బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యురాలు మోమిన్ షబానా ఏపీ సీఎం చంద్రబాబు నాయుడుకు వినతిపత్రం సమర్పించారు. శ్రీశైలం లో విజయవాడ నుండి శ్రీశైలం వరకు సీ ప్లైన్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు ప్రారంభించి, శ్రీశైలం చేరుకున్న సందర్భంగా బిజెపి నాయకురాలు మోమిన్ షబానా రాష్ట్రంలో మహిళలపై జరుగుతున్న హత్యలు లైంగిక వేధింపులు జరుగుతున్న వాటిని నివారించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి ఇచ్చిన వినతిపత్రంలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యురాలు షబానా మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎన్డీఏ ప్రభుత్వంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ లతోపాటు మంత్రులు రాష్ట్ర అభివృద్ధికి ఎనలేని కృషి చేస్తున్నారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం సైతం ఆంధ్ర ప్రదేశ్ అభివృద్ధికి నిధులు ఇవ్వడం జరుగుతుందని రాష్ట్ర రాజధాని నిర్మాణం, ఇటీవలే రైల్వే లైనుకు రెండువేల కోట్లకు పైగా నిధులు మంజూరు చేయడం హరించదగ్గ పరిణామం అన్నారు. అభివృద్ధిని తట్టుకోలేక ప్రతిపక్షాలు ఆంధ్రప్రదేశ్ లో ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారని షబానా పేర్కొన్నారు.

# మాదిగ కార్పొరేషన్ ఛైర్మన్, మాజీ ఎమ్మెల్యే ఉండవల్లి శ్రీదేవి మీడియా సమావేశం

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : మాదిగ కార్పొరేషన్ ఛైర్మన్ గా నాకు అవకాశం కల్పించిన సీఎం చంద్రబాబు,డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్,మంత్రి నారా లోకేష్, పురంధేశ్వరికి ధన్యవాదాలు.గత ప్రభుత్వంలో జగన్ దళితులకు మేనమామ అంటూ చెప్పుకుని, దళితులకు అణగదొక్కారు.దళితులపై దాడి చేసే 420 బ్యాచ్ కి జగన్ మేనమామ,దళితులకు కాదు రిజర్వేషన్ల కారణంగానే ఈరోజు మేము ఈ స్థితిలో ఉన్నాము కార్పొరేషన్ నిదులతో దళితులకు కావాల్సినవి మౌలిక సదుపాయాలు కల్పిస్తాం. జగన్ ప్రభుత్వంలో దళితులకు ఇచ్చే పథకాలు నిలిపివేశారు మూడు రాజధానులు అంటూ అమరావతిని అభివృద్ధి చేయలేదు అమరావతి అభివృద్ధి చెందితే దళుతులకు ఉద్యోగాలు వస్తాయి దళితులను చంపిన వైసీపీ నాయకులు నందిగం సురేష్, అనంతబాబుకు జగన్ అండగా నిలిచారు దళిత డాక్టర్ సుధాకర్ మాస్క్ అడిగితే వేధించి చంపారు.



# కేసీఆర్ పగటి కలలు కంటున్నారు

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: వ్యవస్థలకు పునర్జీవం పోయడమే కాంగ్రెస్ లక్ష్యమని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి అద్దంకి దయాకర్ తెలిపారు. హైదరాబాద్ను పునర్నిర్మించడానికి కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అద్దంకి దయాకర్ స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై మాజీ సీఎం కేసీఆర్ చేసిన వ్యాఖ్యలపై టీపీసీసీ ప్రధాన కార్యదర్శి అద్దంకి దయాకర్ స్పందించారు. నాలుగు నెలల తర్వాత కేసీఆర్ బయటకు వచ్చి వచ్చేది తమ ప్రభుత్వమేనని పగటి కలలుకంటున్నారని విమర్శించారు. ఇవాళ(ఆదివారం) గాంధీభవన్లో అద్దంకి దయాకర్ మీడియా సమావేశం నిర్వహించారు.

ఈ సమావేశంలో కేసీఆర్కు అద్దంకి దయాకర్ స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. అన్ని వ్యవస్థలను విధ్వంసం చెసిన తర్వాత బయటకు వచ్చి తానే తెలంగాణను నిర్మించినట్లు కేసీఆర్ మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. మీరు చేసిన అవినీతి క్షేత్రాలను కూల్చడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని ఉద్ఘాటించారు. బురదలో, మట్టిలో, ప్రాజెక్టుల్లో కేసీఆర్ అవినీతి చేసినట్లుగా.. తమ కాంగ్రెస్ ప్రభుత్వం చేయదని స్పష్టం చేశారు.

ఇంకా కేసీఆర్ను భరించే ఓపిక తెలంగాణ సమాజానికి ఉందనుకోవడం భ్రమనే అని ఎద్దేవా చేశారు. కూల్చడానికి కాదు నిర్మించడానికి అని కేసీఆర్ అంటుంటే విడ్డూరంగా ఉందన్నారు.

కేసీఆర్ కూల్చిన వ్యవస్థలకు వునర్జీవం పోయడమే కాంగ్రెస్ లక్ష్యమని తెలిపారు. హైదరాబాద్ ను వునర్నిర్మించడానికి కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తేల్చిచెప్పారు.మూసీని ప్రక్షాళన చేయడం కోసం అక్కడ ఉన్న ప్రజలకు ప్రత్యామ్నాయం కాంగ్రెస్ ప్రభుత్వం చూపిస్తుందని అద్దంకి దయాకర్ పేర్కొన్నారు.

# పాలమూరు నుండే కేసీఆర్ రాజకీయ మనుగడ

● ఎంపీగా గెలిపిస్తే... సిఎంగా వంచించారు
● ప్రాజెక్టు పనులను అడ్డుకుంటే చరిత్ర క్షేమించదు
● కురుమూర్తి సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



మహబూబ్‌నగర్ బ్యూరో, మేజర్ న్యూస్ : టిఆర్ఎస్ అధినేత మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ రాజకీయ మనుగడ సాగించింది పాలమూరు నుండే అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గుర్తుచేశారు. ఆ నాడు కరీంనగర్ వదిలి మహబూబ్‌నగర్ నుండి ఎంపిగా పోటీచేస్తే తెలంగాణ కోసం ఇక్కడి ప్రజలు అక్కున చేర్చుకొని ఎంపిగా గెలిపిస్తే ఈ జిల్లాను అభివృద్ధి చేయాల్సింది పోయి ఎంపిగా ఆ తర్వాత 10 ఏళ్ళపాటు సియంగా కొనసాగిన కెసిఆర్ పాలమూరు జిల్లాను వంచించారు అని ఆయన ఆరోపించారు. ఆదివారం మహబూబ్‌నగర్ జిల్లా సిసి కుంట మండలం, కురుమూర్తి గ్రామంలో ఏర్పాటు చేసిన భహిరంగ సభలో సిఎం రేవంత్ రెడ్డి మాట్లాడారు. కురుమూర్తి వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలను పురస్కరించికొని స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామి వారి కొండపైకి వెళ్ళెందుకు భక్తుల సౌకర్యార్థం రూ. 110 కోట్లతో ఘాట్‌రోడ్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అదే విధంగా భక్తుల కోసం అవసరమయ్యే పనులకు శంకుస్థాపన చేశారు. స్థానిక ఎమ్మెల్యే జి. మధుసుధన్‌రెడ్డి అధ్యక్షతను జరిగిన కార్యక్రమానికి జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి దామోదర రాజనర్సింహ, రాష్ట్ర ఆర్‌యన్‌బి మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఎమ్మెల్యేలు యెన్నం శ్రీనివాస్ రెడ్డి, వాకిటి శ్రీహరి, ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డా॥ చిన్నారెడ్డి, జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ మాజీ సియం కెసిఆర్‌ను ఇక్కడి ప్రజలు ఆశీర్వదించి గెలిపిస్తే ఆయన ఎంపిగానే కాకుండా తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి ముఖ్యమంత్రి పదవి చేపట్టారు అని గుర్తు చేశారు. ఆయన రాజకీయ భవిష్యత్తును తీర్చిదిద్దిందే ఇక్కడి ప్రజలు అన్నారు. 10 ఏళ్ళపాటు ముఖ్యమంత్రిగా ఉండి ఈ జిల్లాకు ఆయన చేసింది ఏమి లేదు అన్నారు. ఆరు దశాద్దాల తరువాత ముఖ్యమంత్రి పదవి మహబూబ్‌నగర్ జిల్లాకు అవకాశం వచ్చింది అన్నారు. బూర్గుల రామకృష్ణారావు తర్వాత తనకు సిఎం పదవి రావడం ఈ జిల్లా ప్రజల బిక్ష అన్నాడు. జిల్లాలో పెండింగ్‌లో ఉన్న సాగునీటి ప్రాజెక్టులను పూర్తిచేసేందుకు అవసరమైయ్యే నిధులు ఎటాయిస్తాము అన్నారు. మా జిల్లాను బాగుచేసుకొనే అవకాశం వస్తే కొంతమంది దుర్మార్గులు కంట్లో నిప్పులు పోసుకుంటున్నారు అని విమర్శించారు. జిల్లాలోని ప్రాజెక్టులకు నిధులు కెటాయిస్తే చూస్తు భరించలేకపోతున్నారు. గతంలో వారు సియంగా పనిచేసిన సమయంలో అక్కడ విరివిరిగా నిధులు కెటాయిస్తే తాము ఏమైనా అభ్యంతరం చేప్పామా? అంటు ప్రశ్నించారు. ఎత్తైన ప్రాంతం మక్తల్, కొడంగల్, నారాయణపేట ఎత్తిపోతల పథకానికి టెండర్లు పూర్తి అయ్యాయి అని తెలిపారు. ఈ పథకం పనులను త్వరలోనే ప్రారంభిస్తాము అని అన్నారు. రాజకీయంగా తనపై కోపం ఉంటే వ్యక్తిగతంగా చూసుకోవాలి తప్ప జిల్లా అభివృద్ధిని అడ్డుకోరాదు అన్నారు. ఒకవేళ తన మహబూబ్‌నగర్ జిల్లా అభివృద్ధిని ఎవరైన అడ్డుకుంటే చరిత్ర క్షేమించదు అని హెచ్చరించారు. రోడ్లు, విద్యా, వైద్య రంగానికి ప్రాధన్యత ఇస్తున్నట్లు తెలిపారు. పాలమూరు యూనివర్సిటికి ఇంజనీరింగ్, లా కళాశాలను మంజూరు చేయడం జరిగింది అన్నారు. రాష్ట్రంలో నిరుద్యోగ యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించాలనే ఉద్దేశంతో 5 పరిశ్రమల యజమానులతో చర్చలు జరుగుతున్నాయి అని ముఖ్యమంత్రి గుర్తుచేశారు. మహబూబ్‌నగర్‌లో అమరరాజ బ్యాటరీ ప్రాక్టరీలో దాదాపు 2000 మందికి స్థానికులకే ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు యాజమాన్యం అంగీకరించడం సంతోషకరం అన్నారు. ప్రతి గ్రామానికి, ప్రతి తాండాకు బిటి రోడ్డు వెయ్యాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం అని అన్నారు. కృష్ణానది ప్రవాహం ఉన్న మహబూబ్‌నగర్ జిల్లాలలో గత పాలకుల నిర్లక్ష్యం కారణంగా సాగు నీరు అందలేక జిల్లాలో వలసలు పెరిగాయి అని సియం రేవంత్ రెడ్డి మండి పడ్డారు.



## పరిశ్రమల స్థాపనకు
# తెలంగాణ అనుకూలం

● మలేసియా తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో మంత్రి శ్రీధర్ బాబు
● కౌలాలంపూర్‌లో పారిశ్రామిక వేత్తలతో సమావేశం
● పెట్టుబడులు పెట్టడానికి ముందుకు రావాలని పిలుపు



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణలో తమ ప్రభుత్వం తీసుకువచ్చిన సులభతర వాణిజ్య విధానాలతో పరిశ్రమల స్థాపనకు అనుకూల వాతావరణం ఏర్పడిందని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పేర్కొన్నారు. మలేసియాలో జరిగిన తెలంగాణ దశాబ్ది ఉత్సవాలకు హాజరైన మంత్రి.. ఇవాళ కౌలాలంపూర్లో అక్కడి పారిశ్రామిక వేత్తలతో సమావేశమయ్యారు. స్థానిక తెలంగాణ ఎన్‌ఆర్‌ఐలు ఈ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. తెలంగాణలో పెట్టుబడులు పెట్టడానికి ముందుకు రావాలని పారిశ్రామికవేత్తలకు పిలువునిచ్చారు. మలేసియా- భారత్ల మధ్య వాణిజ్య సంబంధాలు మరింత బలపడాలని కోరుకుంటున్నట్లు చెప్పారు. పెట్టుబడులతో వచ్చే వారందరికి హైదరాబాద్ ఎంట్రీ పాయింట్గా ఆహ్వానం పలుకుతోందన్నారు. డిసెంబరులో తెలంగాణలో పర్యటించేందుకు తాము అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని పారిశ్రామిక వేత్తలకు వివరించారు. ప్రజా ప్రతినిధిగా 25 ఏళ్లు పూర్తి చేసుకున్న తనకు అభినందనలు తెలిపిన వారందరికి మంత్రి ధన్యవాదాలు తెలిపారు. రెండున్నర దశాబ్దాల రాజకీయ ప్రస్థానంలో పార్టీలో ఎంతో ప్రాధాన్యతనిచ్చి ప్రోత్సహిస్తూ వచ్చిన సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, మల్లిఖార్జున్ ఖర్గేలకు ఎప్పటికీ రుణపడి ఉంటానన్నారు. నలుగురు సీఎంల వద్ద మంత్రిగా పనిచేశానని, వారు తన పట్ల ఎంతో ఆదరాభిమానాలు కనబరిచారని మంత్రి తెలిపారు.

# దేశంలోని విలువైన వనరులన్నీ వారికోసమే

● రాహుల్ గాంధీ జూడో యాత్రతో ప్రజాస్వామ్య శక్తుల్ని ఏకం చేశారు ● ఝార్ఖండ్‌లో కూటమి అభ్యర్థులను గెలిపించండి
● భారతీయ జనతా పార్టీ అభ్యర్థులను ఓడించండి ● డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: దేశంలోని వనరులు, సంపద అంతా ప్రజలకు దక్కాలి కానీ కొంత మంది పెట్టుబడిదారులకు కాదని, అలాంటి ప్రయత్నాలను ప్రజలు తిప్పికొట్టాలని పిలువునిచ్చారు తెలంగాణ ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క. ఏఐసీసీ సీనియర్ పరిశీలకుడు, స్టార్ క్యాంపెయినర్ గా జార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికల్లో ప్రచారం చేస్తున్న భట్టి విక్రమార్క.. అక్కడి కార్యకర్తలతో బూతు స్థాయి మీటింగుల్లోనూ, బహిరంగ సభల్లోనూ పాల్గొంటూ అక్కడి కూడమిని గెలిపించే ప్రయత్నాలు చేస్తున్నారు. ఆదివారం నాడు జార్ఖండ్ లోని రాంఘర్ నియోజకవర్గ పార్టీ బూత్ స్థాయి సమావేశంలో, చిత్తార్పూర్ సీ, డీ బ్లాక్, రాజరప్ప బహిరంగ సభలో పాల్గొన్న భట్టి విక్రమార్క.. నాయకులు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. అదానీ, అంబానీ వంటి కొద్దిమంది క్రోనో క్యాపిటలిస్ట్ నుంచి జార్ఖండ్ కు విముక్తి కల్పించాలని, ఇండియా కూటమి అభ్యర్థుల్ని గెలిపించాలని పిలువునిచ్చారు.

భారత్ జోడో యాత్రతో రాహుల్ ప్రజాస్వామిక శక్తుల్ని ఏకం చేశారన్న భట్టి విక్రమార్క.. విద్వేషాలను రగిలించే వారి చేతిలో దేశాన్ని పెట్టవద్దని, ప్రేమ ద్వారా అన్ని జాతులు, మతాలకు సమాన అవకాశాలు ఇస్తామనే సందేశాన్ని ఇచ్చారని అన్నారు. బీజేపీ పార్టీ దేశంలోని సంపదల్ని, ప్రభుత్వ రంగ సంస్థల్ని అదానీ, అంబానీలకు దోచిపెడుతున్నారంటూ మండిపడ్డ భట్టి విక్రమార్క.. అలాంటి వారి నుంచి దేశాన్ని కాపాడేందుకు కాంగ్రెస్ పార్టీ పోరాడుతుందని తెలిపారు. ఎన్నో విలువైన సహజ వనరులున్న జార్ఖండ్ లో కూటమి అభ్యర్థుల గెలువు ద్వారానే వాటికి రక్షణ ఉంటుందని స్పష్టం చేశారు. బీజేపీ వాటన్నింటినీ దోపిడీదారుల చేతిలో పెట్టాలని చూస్తుందని ఆరోపించారు. వారి నుంచి రాష్ట్రాన్ని కాపాడుకోవాల్సింది రాష్ట్ర ప్రజలే అని తెలిపారు. దేశ సంపదను జనాభా నిష్పత్తికి అనుగుణంగా పంపిణీ జరగాలన్న భట్టి విక్రమార్క.. దానికోసం ముందుగా రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్ని సూచించారు. అలా జరగాలంటే.. కూటమి విజయం సాధించాలని అన్నారు.

జార్ఖండ్ ప్రజలు డబ్బుకు లొంగిపోయే రకం కాదన్న తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి.. వారికి వివేచన, విచక్షణ ఉందని దానిని కాపాడుకోవాలని పిలువునిచ్చారు. బ్లాక్, గ్రామ కాంగ్రెస్, పోలింగ్ బూత్ అధ్యక్షులు సమావేశమై విస్తృఎతంగా ఇంటింటి ప్రచారం నిర్వహించాలని సూచించారు. ఇండియా కూటమి ఇస్తున్న హామీలు, మేనిఫెస్టోను ఓటర్లకు పెద్ద ఎత్తున వివరించాలని, విస్తృఎతంగా ప్రచారం చేయాలని మార్గనిర్దేశం చేశారు. రాంఘర్ అభ్యర్థి మమతా దేవిని భారీ మెజార్టీతో గెలిపించాలని, అలాగే కూటమి అభ్యర్థులను అందరినీ గెలిపించాలన్నారు. ఈ సభలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో పాటు ఏఐసీసీ నాయకులు గులాం అహమద్ మీర్, ఏఐసీసీ సెక్రటరీ సిరివెళ్ల ప్రసాద్, జార్ఖండ్ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు కేశవ్ కమలేష్ మహతో, షహ నాజ్ అన్వర్ సహా కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# నూతన పాఠ్యప్రణాళికలను రచించాలి




తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ హైదరాబాద్ జిల్లా జనరల్ కౌన్సిల్ సమావేశం ప్రభుత్వ (ఆలియా) బాలుర ఉన్నత పాఠశాలలో జరిగింది. ఈ కౌన్సిల్ సమావేశానికి పి. వెంకటేశ్వర ప్రసాద్ అధ్యక్షత వహించగా, ముఖ్యఅతిథిగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముత్యాల రవీందర్ హాజరయ్యారు.

జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రధాన కార్యకలాపాల నివేదిక ప్రవేశపెట్టగా హాజరైన కౌన్సిల్ సభ్యులందరూ ఆమోదించారు. అనంతరం టి పి టి ఎఫ్ హైదరాబాద్ జిల్లా నూతన కమిటీ అధ్యక్షులుగా పి వెంకటేశ్వర ప్రసాద్ ; ప్రధాన కార్యదర్శిగా బి రాంబాబు, ఉపాధ్యక్షులుగా ఎం. సురేందర్, కే. సీతారామ శాస్త్రి, ఎం.వెంకటేశ్వర్ రెడ్డి, వి.కామేశ్వరి, కే.గీత, శివానంద్, జగదీశ్వర్ కార్యదర్శులుగా ఎం.సోమిరెడ్డి, అందేకర్ రవి , జి సురేష్, కే ఎస్ అన్నపూర్ణ, ఏ వెంకటరమణ, జే.వెంకటేష్ , అర్షియా ఫర్హత్, ఎన్ సంజీవ్ కుమార్ రాష్ట్ర కౌన్సిలర్లుగా ఎస్. రామానందయ్య, ఎం. వెంకటరమణ మరియు ఏ రమణ రావు లు ఏకగ్రీవంగా ఎన్నికైనట్టు రాష్ట్ర ఎన్నికల అధికారిగా హాజరైన ముత్యాల రవీందర్ ప్రకటించారు. రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి రవీందర్ నూతనంగా ఎన్నికైన కమిటీని ఉద్దేశించి మాట్లాడుతూ ప్రస్తుత ప్రభుత్వాలు అనుసరిస్తున్న విద్యా వ్యతిరేక, ఉపాధ్యాయ వ్యతిరేక విధానాలను ఖండించారు. ఒకవైవు ప్రభుత్వ పాఠశాలలో కనీసమైన మౌలిక వసతులు కల్పించకుండా, అద్దె భవనాల్లో కొనసాగుతున్న పాఠశాలలకు సొంత భవనాలను నిర్మించకుండా, విద్యా రంగానికి సరిపడా నిధులు కేటాయించకుండా... ఇంటిగ్రేటెడ్ కాంప్రహెన్సివ్ రెసిడెన్షియల్ పాఠశాలల పేరుతో కొత్త పాఠశాలను నిర్మిస్తామని, స్కిల్ యూనివర్సిటీ పెడదామని ప్రభుత్వం అనేక కొత్త ఆలోచనలు చేయడము సరికాదని అభిప్రాయపడ్డారు. ఇప్పటికే స్థాపించబడిన కులానికో గురుకులం సంప్రదాయ పాఠశాలల అస్తిత్వాన్ని మసకబారేలా చేస్తుంటే ఇంటిగ్రేటెడ్ కాంప్రహెన్సివ్ రెసిడెన్షియల్ పాఠశాలల పేరుతో ఏర్పాటుచేస్తే కొత్త పాఠశాలలకు విద్యార్థులు ఎక్కడి నుండి వస్తారని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. నూతనంగా అందుకే ఎన్నికైన అధ్యక్ష కార్యదర్శులు పి.వెంకటేశ్వర ప్రసాద్, బి.రాంబాబు మాట్లాడుతూ అద్దె భవనాలున్న ప్రభుత్వ పాఠశాలలకు కూడా ఉచిత విద్యుత్తు వసతి కల్పించాలని, పాఠశాలలకు అవసరమైన నిధులు విద్యార్థుల సంఖ్య కు అనుగుణంగా మంజూరు చేసి, పాఠశాలల నిర్వహణను మెరుగుపర్చే చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు.

# బీసీ గణన సర్వేకి అందరూ సహకరించాలి

● ప్రజా ప్రతినిదులు స్వయంగా కుటుంబ సర్వే లో పాల్గొని ప్రజలకు అవగాహన కల్పించాలి ● జీవో నెంబర్ 18 ద్వారా ప్రభుత్వం చేస్తున్న సర్వే గోప్యం ప్రజలకు అనుమానాలు అవసరం లేదు ● క్రీడల్లో హుస్నాబాద్ రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో ఉండాలి
● హుస్నాబాద్ క్రీడా మైదానాన్ని భవిష్యత్ లో రాష్ట్ర స్థాయి అన్ని రకాల క్రీడలు ఇక్కడే జరిగేలా నిర్వహిస్తాం : మంత్రి పొన్నం ప్రభాకర్

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పై ఎలాంటి అనుమానాలు అవసరం లేదని రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. హుస్నాబాద్ పట్టణంలో ఎన్యుమరేటర్స్ తో కలిసి స్వయంగా సర్వే లో పాల్గొని వివరాలు నమోదు చేశారు. ప్రజా ప్రతినిదులు ఇంటింటి కుటుంబ సర్వే లో భాగస్వామ్యులు కావాలని మంత్రి పొన్నం ప్రభాకర్ పిలువునిచ్చారు.సర్వే ద్వారా మీ కుల బలమెందో తెలిస్తే అభివృఎద్ధికి సమగ్ర ప్రణాళిక వేయడానికి అవకాశం ఉంటుందని సర్వే కి సహకరించాలని తెలంగాణ వ్యాప్తంగా కుల సంఘాల నాయకులకు విజ్ఞప్తి చేశారు. ఈ సమగ్ర సర్వే ద్వారా ఎవరెంతో వారికంత ఆలోచనలతో తేడాలు సరిచేయడానికి ఉపయోగపడుతుందని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. ఈ సర్వే అనారోగ్యంతో ఉన్న మనిషి లోపాలను గుర్తించడానికి ఎక్స్ రే లాగ సామాజిక రుగ్మతలను రూవుపడానికి ఉపయోగపడుతున్నారు. అన్ని రాజకీయ పార్టీల ప్రజా ప్రతినిధులు, అధికారులు చారిత్రాత్మక కార్యక్రమంలో భాగస్వామ్యం అయి ప్రజలు వివరాలు ఇచ్చేలా అవగాహన కల్పించాలని సూచించారు. అనంతరం హుస్నాబాద్ ఇండోర్ స్టేడియంలో 68 వ అండర్ -14 బాయ్స్ అండ్ గర్ల్స ఎస్ జి ఎఫ్ స్టేట్ లెవెల్ హ్యాండ్ బాల్ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమంలో మంత్రి పొన్నం ప్రభాకర్ పాల్గొన్నారు. అండర్ -14 బాయ్స్ అండ్ గర్ల్స హ్యాండ్ పోటీలో ఫైనల్లో అదిలాబాద్ ,వరంగల్ బాలికలు ,కరీంనగర్, వరంగల్ బాయ్స్ కి బహుమతుల ప్రధానం చేశారు. హుస్నాబాద్ లో రాష్ట్ర స్థాయి హ్యాండ్ బాల్ పోటీలు మొదటిసారి జరగడం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేశారు. హుస్నాబాద్ స్టేడియం విస్తీర్ణం పెంచుకొని రాబోయే కాలంలో అన్ని క్రీడలకు వేదిక కావాలనీ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆకాంక్షించారు. హుస్నాబాద్ లో క్రీడలకు మరింత ప్రోత్సాహం అందించేలా రాష్ట్ర ప్రభుత్వం ద్వారా అన్ని రకాల కార్యక్రమాలు చేపడతానని హామీ ఇచ్చారు.రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వం లో ఏర్పడిన ప్రజా ప్రభుత్వం లో క్రీడలకు ప్రాధాన్యత ఇస్తుందనీ ముఖ్యమంత్రి సియోల్ లో స్పోర్ట్స్ యూనివర్శిటీ చూసిన తరువాత స్ఫూర్తి పొంది యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకున్నారనీ పేర్కొన్నారు.రాబోయే యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ లో హుస్నాబాద్ నుండి అధిక సంఖ్యలో అడ్మిషన్లు పొందాలనీ ఆకాంక్షించారు. ఇందుకు క్రీడా ఉపాధ్యాయులు మరింత ప్రోత్సాహం విద్యార్థులకు అందించాలనీ సూచించారు. హుస్నాబాద్‌లో క్రీడలను పెంచడానికి ప్రత్యేక శిక్షకుడిని నియమించామని అథ్లెటిక్స్, వ్యాయామం,కబడ్డీ తదితర పోటీల్లో శిక్షణ ఇస్తున్నారన్నారు.రాబోయే కాలంలో స్విమ్మింగ్ వుల్ నిర్మిస్తామని హామీ ఇచ్చారు.త్వరలోనే షటిల్ కోర్టు లో సింథటిక్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. స్టేడియంలో డ్రెస్సింగ్ రూమ్ ,టాయిలెట్స్ ఏర్పాటు త్వరలోనే పూర్తి అవుతాయనీ తెలిపారు. విద్యార్థులకు మండల స్థాయి క్రీడలు నిర్వహించాలని విద్యాధికారి ఆదేశించారు. క్రీడల్లో రాణించి గ్రామానికి, రాష్ట్రానికి, దేశానికి , తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని సూచించారు. జాతీయ ,అంతర్జాతీయ స్థాయిలో ఆడిన వారికి ప్రోత్సహిస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ ఆకుల రజిత వెంకన్న , వైస్ చైర్మన్ ఐలేని అనిత సిద్దిపేట గ్రంథాలయ కమిటీ చైర్మన్ కేడం లింగమూర్తి ,సింగిల్ విండో చైర్మన్ శివయ్య, కౌన్సిలర్లు, ఇతర ముఖ్య నేతలు పాల్గొన్నారు.



## త్వరలో లక్ష మందితో
# బీసీల సింహగర్జన

● రాబోయే పార్లమెంటు శీతాకాల సమావేశాల్లో ఢిల్లీ వేదికగా బీసీల ఉగ్రరూపం చూపిస్తాం ● బీసీ రాజ్యాధికార సమితి అధ్యక్షులు దాసు సురేశ్



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: త్వరలోనే లక్ష మంది బిసి నాయకులతో భారీ బహిరంగ సభను నిర్వహించి బీసీల సింహగర్జనను ఢిల్లీ కోటకు వినిపించేలా ఉద్యమిస్తామని బీసీ రాజ్యాధికార సమితి వ్యవస్థాపక అధ్యక్షులు దాసు సురేష్ తెలిపారు. ఈ సభకు జాతీయస్థాయి బిసి నాయకులను ఆహ్వానించనున్నామని తెలిపారు.. ఆదివారం కరీంనగర్లోని ప్రెస్ క్లబ్ లో బీసీ రాజ్యాధికార సమితి రాష్ట్ర కార్యదర్శి గడప కోటేష్ నేతృత్వంలో ఏర్పాటైన కరీంనగర్ క్షేత్రస్థాయి బీసీ నాయకుల రౌండ్ టేబుల్ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన దాసు సురేష్ మీడియాతో మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసిన బీసీ డెడికేటెడ్ కమిషన్ రిపోర్ట్ కోసం తాము వేచి చూస్తున్నామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు ప్రకటించిన 42 శాతం స్థానిక సంస్థల ఎన్నికల రిజర్వేషన్ కేవలం కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో మాత్రమేనని కాగా డెడికేటెడ్ కమిషన్ లో బీసీల లెక్క తేలిన శాతం మేరకు తమ అవకాశాలకై ఉద్యమిస్తామని దా సురేష్ పేర్కొన్నారు.రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుతారి లచ్చన్న మాట్లాడుతూ బీసీలు రాజకీయంగా ఎదగడానికి సువర్ణ అవకాశం ప్రస్తుతం ఆసన్నమైందని, క్షేత్రస్థాయి బీసీ నాయకత్వాన్ని బలోపేతం చేసి రాజ్యాధికారాన్ని దక్కించుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మహిళా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఏరుకొండ హైమావతి, రాష్ట్ర యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ మడత కిషోర్, రాష్ట్ర కార్యదర్శిలు, గడప కోటేష్ కుమార్,ముంజాల రాజేందర్ గౌడ్, రాష్ట్ర కమిటీ సభ్యులు వీరబోయిన తిరుపతి, కరీం నగర్ జిల్లా ముఖ్య నాయకులు వంగ వెంకటేశ్వర్లు, బుర్ర కుమార్ గౌడ్, హనుమకొండ జిల్లా అధ్యక్షులు గాజు యుగంధర్ యాదవ్, హనుమకొండ జిల్లా గౌరవ అధ్యక్షులు జాలూరి రమేష్ గౌడ్, రాష్ట్ర అధికార ప్రతినిధి అతిగం రాజశేఖర్ గౌడ్, మహిళా నాయకురాలు, ఎస్ లక్ష్మి, .స్వరూపమద్దెర్ల.రాకేష్,

# రేవంత్ రెడ్డి, కేసీఆర్‌లపై బండి సంజయ్ ఫైర్

● తీవ్రస్థాయిలో మండిపడిన బండి సంజయ్ ● మహారాష్ట్రలో రేవంత్ రెడ్డి అబద్ధాలు చెబుతున్నారని ఆగ్రహం
● తాము మహారాష్ట్రకు వెళ్లి కాంగ్రెస్ బండారం బయటపెడతామని హెచ్చరిక
● ప్రజలు ఇబ్బందులు పడుతుంటే కేసీఆర్ బయటకు రాలేదని విమర్శ



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై కేంద్ర సహాయమంత్రి బండి సంజయ్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. మహారాష్ట్రలో ఆయన అన్నీ అబద్ధాలు చెబుతున్నారని విమర్శించారు. కరీంనగర్లో కార్యకర్తలతో కలిసి ఆయన 'జితేందర్ రెడ్డి' సినిమాను చూశారు. సినిమా యూనిట్ను ఆయన అభినందించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ... కాంగ్రెస్ అంటేనే అబద్ధాలు అన్నారు. అందుకే మోసాలు, అబద్ధాలకు రేవంత్ రెడ్డి కేరాఫ్ అడ్రస్గా మారారని విమర్శించారు.

ఆరు గ్యారెంటీలపై మహారాష్ట్రకు వెళ్లి అబద్ధాలు చెప్పడం కాదని తెలంగాణలో ఉండి చెప్పాలని సవాల్ చేశారు. నిజంగానే ఆరు గ్యారెంటీలు అమలు చేసి ఉంటే కోట్లాది రూపాయలు ఖర్చు చేసి మహారాష్ట్రలో యాడ్ ఇచ్చారని, అందులో వీటిని ఎందుకు ప్రస్తావించలేదని నిలదీశారు. రైతులందరికీ రుణమాఫీ చేశామని సీఎం చెప్పారని... కానీ 20 లక్షల మంది రైతులకు మాఫీ కాలేదన్నారు. ఇతర హామీలు కూడా అమలు చేయలేదన్నారు. హామీలు నెరవేర్చకుండానే మహారాష్ట్రకు వెళ్లి అబద్ధాలు చెప్పడం సిగ్గుచేటు అన్నారు. మేమూ మహారాష్ట్రలో తెలంగాణ కాంగ్రెస్ నేతల బండారాన్ని బట్టబయలు చేస్తామని హెచ్చరించారు. ప్రభుత్వంపై పదకొండు నెలల కాలంలోనే వ్యతిరేకత వచ్చిందన్నారు. హిమాచల్ ప్రదేశ్, కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాలలో ప్రజలను మోసం చేసి ఓట్లు దండుకున్నారని తెలిసే హర్యానాలో ప్రజలు కర్రు కాల్చి వాత పెట్టారని వ్యాఖ్యానించారు. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లోనూ అదే వునరావృఎతం అవుతుందని ధీమా వ్యక్తం చేశారు. బీజేపీపై యుద్ధం చేస్తామని సీఎం అంటున్నారని... ఎందుకు చేస్తారో చెప్పాలని ప్రశ్నించారు. 80 కోట్ల మందికి ఉచిత బియ్యం ఇస్తున్నందుకా? రోడ్లకు నిధులు ఇస్తున్నందుకా? స్మార్ట్ సిటీలు తయారు చేస్తున్నందుకా? గ్రామాలను అభివృఎద్ధి చేస్తున్నందుకా? ఎందుకు యుద్ధం చేస్తారో చెప్పాలన్నారు. రాష్ట్రంలోని ఒక్కో వ్యక్తిపై కేసీఆర్ ప్రభుత్వం రూ.1 లక్ష అప్పు చేస్తే ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం అంతకుమించి చేస్తోందని ధ్వజమెత్తారు. తెలంగాణ ప్రజలు కేసీఆర్ను ఎప్పుడో మరిచిపోయారన్నారు. అందుకే ఆయన ఫాంహౌస్కు పరిమితమయ్యారని ఎద్దేవా చేశారు. కేసీఆర్ వంటి వారిని తెలంగాణ సమాజం లీడర్గా భావించదన్నారు. రాష్ట్రంలో సమస్యలు వచ్చినప్పుడు బయటకు రాని కేసీఆర్... కేటీఆర్ బావమరిది రేవ్ పార్టీలో దొరికితే మాత్రం డీజీపీకి ఫోన్ చేస్తానని అంటున్నాడని విమర్శించారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు బీజేపీకే ఓటేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.

# అందుకే మహారాష్ట్రలో పోటీ చేయట్లేదు..

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: రుణమాఫీపై మహారాష్ట్రలో సీఎం రేవంత్ చెప్పినవన్నీ అబద్ధాలేనని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు విమర్శించారు. రుణమాఫీ బోగస్, రైతుబంధు బోగస్, వరికి బోనస్ బోగస్. కాంగ్రెస్ ఆరు గ్యారంటీలు.. గ్యారేజ్కు పోయాయని హరీశ్రావు ఆరోపించారు. మహారాష్ట్ర ఎన్నికలపై మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్రావు స్పందించారు. మహారాష్ట్రలో బీఆర్ఎస్కు పొలిటికల్గా గ్రౌండ్ లేదని అన్నారు.

అందుకే మహారాష్ట్ర ఎన్నికల్లో తాము పోటీ చేయటం లేదని స్పష్టం చేశారు. మహారాష్ట్రకు డబ్బులు పంపించే పనిలో సీఎం రేవంత్ బిజీగా ఉన్నారని ఆరోపించారు. ఇవాళ(ఆదివారం) తెలంగాణ భవన్లో హరీశ్రావు మీడియా సమావేశం నిర్వహించారు. కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంతడ్డిపై తీవ్ర విమర్శలు గుప్పించారు. మహారాష్ట్ర ఎన్నికలకు రేవంతే డబ్బులు సమకూర్చుతున్నారని హరీశ్రావు విమర్శలు చేశారు. పాలన గాలికి వదిలేసి మంత్రులు రాష్ట్రాల బాట పట్టారు. తెలంగాణ డబ్బును రేవంత్ రెడ్డి ఇతర రాష్ట్రాలకు పంవుతున్నాడు. మహారాష్ట్రలో ఏ పార్టీకి అనుకూలంగా.. వ్యతిరేకంగా ప్రచారం చేయం. కాంగ్రెస్ ఆరు గ్యారంటీలపై వాస్తవాలు చెప్పటం మా బాధ్యత. నిజాలు చెప్పటానికి మహారాష్ట్రకు వెళ్లిన రేవంత్ రెడ్డి అబద్దాలు చెప్పి వచ్చారు. రుణమాఫీపై మహారాష్ట్రలో సీఎం రేవంత్ చెప్పినవన్నీ అబద్ధాలే. రుణమాఫీ బోగస్, రైతుబంధు బోగస్, వరికి బోనస్ బోగస్. కాంగ్రెస్ ఆరు గ్యారంటీలు.. గ్యారేజ్కు పోయాయి.

రోడ్ల మీదున్న వడ్ల కుప్పలే.. రేవంత్ రెడ్డి అసమర్థ పాలనకు నిదర్శనం. 2లక్షల ఉద్యోగాల కల్పనపై మహారాష్ట్రలో రేవంత్ రెడ్డి పచ్చి అబద్దాలు చెప్పారు. విద్యార్థులను వీవులు పగలగొట్టించిన చరిత్ర కాంగ్రెస్ సర్కార్ది. 40లక్షల మందికి రుణమాఫీ చేశామని రేవంత్ అబద్దాలు చెప్పారు. ఇంకా 22లక్షల మందికి రుణమాఫీ జరగాల్సి ఉంది. పూర్తి రుణమాఫీ చేసి తీరాల్సిందే. ఒక్కొక్క రైతుకూలీకి రూ. 8వేలు కాంగ్రెస్ సర్కార్ బాకీ ఉంది అని హరీశ్రావు తీవ్ర విమర్శలు గుప్పించారు.



'సూర్య' సాహిత్య సాంస్కృతిక వేదిక
అక్షరం
4 సోమవారం 11 నవంబర్ 2024
suryaeditpage@gmail.com

# జయ-విజయులకు సనక సనందనాదుల శాపం



వనం జ్వాలా నరసింహారావు
80081 37012

## శ్రీ మహాభాగవత కథ-10

కం ॥ చదివెడిది భాగవతమిది,
చదివించును కృష్ణ, దమృతఝరి
పోతనయున్
చదివినను ముక్తి కలుగును,
చదివెద నిర్విఘ్నరీతి 'జ్వాలా' మతినై

ఒక పర్యాయం బ్రహ్మ మానసపుత్రులైన సనక సనందనాదులు భువనాలన్నీ తిరుగుతూ, శ్రీహరిని కొలవాలని బయల్దేరారు. వెళ్లి-వెళ్లి దివ్యమైన శోభతో వెలిగిపోతున్న అందమైన వైకుంఠాన్ని చూశారు. శ్రేష్ఠ మైన ఆ వైకుంఠమే ఒక జలజాకరం. దివ్యమైన బంగారు మంటపాలతో, గోపురాలతో, సౌధములతో నిండిన అ భవనమే ఒక దివ్యమైన పద్మం. ఆ మందిరాంతరంలో ప్రకాశించే ఆదిశేషుడే తామరదుద్దు. శేషుడు తల్పంగా శయనిస్తున్న మాధవుడే తుమ్మెద. ఆ వైకుంఠ ధామాన్ని సనక సనందనాదులు సమీపించారు. వచ్చి, ఇద్దరు ద్వారపాలకులను చూశారు. వృద్ధులైన సనక సనందనాదులు ఐదేళ్ల బాలుర లాగా కనబడుతూ ద్వారపాలకుల దగ్గరికి వచ్చారు. వారిని ద్వారపాలకులు అడ్డుకున్నారు. మందబుద్ధులైన కారణంగా తమను అడ్డుకున్నారని వారిని దూషిస్తూ, దానికి వారు శాపార్హులని అంటూ, భూలోకంలో జన్మించమని శపించారు. సత్పురుషులను పరాభవించినందుకు తాము శిక్షార్హులమే అని అంటూ, ఎల్లప్పుడూ తాము శ్రీహరి నామం మరచిపోకుండా ఉండేట్లు అనుగ్రహించ మని సనక సనందనాదులను ప్రార్థించారు జయ-విజ యులు అనే ఆ ద్వారపాలకులు. వారిలా అంటున్న సమయంలో బయట కలకలం విన్న శ్రీహరి అంతఃపుర ద్వారాలు దాటి, పాదచారిగా బయటకు వచ్చాడు. ఆయన వెనుకనే శ్రీమహాలక్ష్మి కూడా వచ్చింది. వచ్చిన వారిద్దరూ సనక సనందనాదులకు తృప్తితీరా దర్శనం ఇచ్చారు. తమ చూపులను శ్రీహరి పాదారవిందాల మీద నిలిపి, శ్రీహరిని కనులారా వీక్షించి, అభివందనం చేశారు సనక సనందనాదులు. 'పద్మదళాక్ష! భక్తజనవత్సల! దేవా!' అంటూ ఆయన్ను స్తుతించారు. ఆయన యథార్థ స్వరూపాన్ని తామిప్పుడు తనివితీరా చూడగలిగామనీ, ఆయనకు మొక్కుతున్నామనీ, తమని ఆదరించమనీ నుతించారు. అప్పుడు ఆ మునివరులకు గోవిందుడు ఉద్బోధ చేస్తూ ఇలా అన్నాడు.

'జయ-విజయులనే నా ఇద్దరు ద్వారపాలకులు మిమ్మల్ని లేక్కచేయనందుకు, నా ఆజ్ఞను అతిక్రమించి అపరాధం చేసినందుకు మీరు వారికి తగిన దండన విధించారు. వాళ్లు చేసిన తప్పుకు నామీద గౌరవం ఉంచి నన్ను మన్నించి మీరు ప్రసన్నులు కండి. నా మనస్సులోని భావాన్ని తెలుసుకోలేక మీ ఆనతి మీరినందుకు వారిని క్షమించండి. వీళ్లు భూమ్మీద పుట్టి, కొంతకాలం ఉండి, అచిరకాలంలోనే నాదగ్గరకు తిరిగి వచ్చేవిధంగా మీరు అనుమతించండి'. ఇలా అన్న శ్రీహరితో సనక సనందనాదులు జవాబుగా ఈ విధంగా చెప్పారు.



'మహాత్మా! ఒక విన్నపం! ఈ జయ-విజయుల మీద కోపంతో మేము శపించాం. నువ్వు అంతకంటే అధికంగా ఆజ్ఞాపించాలనుకుంటే అలాగే చెయ్యి. అలా కాకుండా ఎక్కువ సిరి సంపదలను ఇచ్చి రక్షించాలని అనుకుం టే ప్రభూ అలాగే రక్షించు. నువ్వు ఎలా చేసినా మాకు ఇష్టమే. వీళ్ల విషయంలో మేమేదైనా తప్పుచేసినట్లయితే నీ మనస్సుకు వచ్చినట్లు ఆజ్ఞాపించు' అని చేతులు జోడించి నమస్కారం చేశారు. జయ-విజయులిద్దరూ భూలోకానికి వెళ్లి రాక్షసులుగా జన్మిస్తారనీ, దేవతలకు, మానవులకు బాధలు కలిగిస్తారనీ, తనతో వైరంగా జీవిస్తారనీ, తనతో పోరాడుతారానీ, చివరకు తన చేత సంహరించబడ్డాక ఉత్సాహంతో, పాపరహితులై తన చెంతకు చేరుతారనీ అన్నాడు శ్రీహరి. అలా మూడు జన్మల అనంతరం భూమ్మీద ఇక ఎప్పటికీ వారికి పుట్టుక లేదని కూడా చెప్పాడు. ఇది విని, శ్రీమహావిష్ణువును స్తుతించి, ఆయన దివ్యమంగళ శరీరాన్ని, వైకుంఠ ధామాన్ని దర్శించి, లక్ష్మీదేవిని కూడా స్తుతించి, తమ నివాసాలకు వెళ్లారు సనక సనందనాదులు.

ఆ తరువాత లక్ష్మీకాంతుడు జయ-విజయులను ఊరడిస్తూ, వారు విధిగా అసుర జాతిలో జన్మించాల్సిన స్థితి వచ్చిందనీ, అందువల్ల దనుజులై జన్మించి, వారి మనస్సులో ఎప్పుడూ తనను తలచుకుంటూ, తన చేతిలో మరణించి తిరిగి వైకుంఠానికి వస్తారనీ, ఇక వారిద్దరూ వెళ్లవచ్చునీ ఆజ్ఞాపించాడు. అలా చెప్పి తన మందిరానికి వెళ్ళాడు శ్రీహరి. వెంటనే తమ తేజస్సును కోల్పోయిన జయ-విజయులు నేలమీద పడిపోయారు. కస్యపుడి భార్య దితి గర్భంలో ప్రవేశించారు.

ఇదంతా తన భర్త కశ్యపుడి ద్వారా విన్న దితి చాలా దుఃఖించింది. తన కొడుకులు దేవతలను బాధిస్తారని తలచుకుంటూ దితీదేవి నూరు సంవత్సరాల కాలం గడిపింది. అప్పుడు లోక కంటకులైన ఇద్దరు కుమారులను కన్నది. వారు పుట్టినప్పుడు ధరణీ మండలం గడగడలాడింది. కులపర్వతాలు కంపించాయి. సముద్రాలు క్షోభించాయి. నక్షత్రాలు నేలరాలాయి. ఆకాశం చీలిపోయింది. భూమ్మీద పిడుగులు పడ్డాయి. అలా ఎన్నో మహోత్పాతాలు కలిగాయి. వారిని చూడడానికి వచ్చిన కశ్యపుడు దితి పుత్రులకు 'హిరణ్యకశిపుడు', 'హిరణ్యాక్షుడు' అని పేర్లు పెట్టాడు. వారిద్దరూ బ్రహ్మ వల్ల వరాలు పొంది బలగర్వంతో నిర్భయంగా తిరగ సాగారు.

హిరణ్యాక్షుడు, తనను ఎదిరించి యుద్ధం చెయ్యగలిగిన వీరుడి కొరకు భూలోకం అంతా గాలించినా కనపడక పోయేసరికి, స్వర్గలోకం మీద దాడి చేశాడు. దేవతలు పలాయనం చేశారు అతడిని చూసి. వారిని భీరువులు అని నిందించి సముద్రంలో ప్రవేశించాడు. అక్కడ వున్న వరుణుడి బలగాలు సముద్ర మధ్య భాగంలో దాక్కున్నాయి. చాలా సంవత్సరాలు హిరణ్యాక్షుడు సముద్ర మధ్యలో శత్రు సైన్యాన్ని చంపే క్రీడలో ఆడుకున్నాడు. చివరకు వరుణుడిని చూశాడు. హిరణ్యాక్షుడిని ఎదుర్కొనగలవాడు ఒక్క ముకుందుడే అనీ, అతడు ఇప్పుడు వైకుంఠంలో ఉన్నాడనీ, అక్కడికి వెళ్తే అతడి కోరిక నెరవేరుతుందనీ అన్నాడు వరుణుడు. తక్షణమే వైకుంఠం మీదికి దండయాత్రకు బయల్దేరాడు హిరణ్యాక్షుడు. అతడికి నారద మహాముని ఎదురై విష్ణుమూర్తి అప్పుడు వైకుంఠంలో లేడనీ, భూభారాన్ని భరించడం కోసం ఆది వరాహావతారాన్ని ఎత్తి రసాతలంలో ఉన్నాడనీ, అక్కడికి వెళ్తే యుద్ధం చేయవచ్చనీ అంటాడు.

హిరణ్యాక్షుడు త్రుటిలో పాతాళానికి వెళ్లాడు. అక్కడ వరాహరూపంలో ఉన్న విష్ణువును చూశాడు. అప్పుడు శ్రీహరి కేవలం తన చూపులతోనే హిరణ్యాక్షుడి శరీర కాంతిని క్షణంలో హరించి వేశాడు. వరాహం తన ఆధిక్యాన్ని ప్రదర్శిస్తూ చెలరేగి పోతుంటే అది చూసిన దానవుడి గుండె తల్లడిల్లి పోయింది. వెంటనే ఒక భయంకర సూకర రూపాన్ని ధరించి హిరణ్యాక్షుడు, విష్ణువుతో, ధరణీ మండలం అంతా తన గుప్పిట్లో ఉందనీ, దాన్ని తీసుకుపోయే ప్రయత్నం చేస్తే ప్రాణాలు తీస్తాననీ అన్నాడు. వాడి మాటలను లెక్కచేయకుండా, ధరణీదేవితో సహా బయటకు వచ్చిన ఆదివరాహాన్ని హిరణ్యాక్షుడు వెంబడించాడు. వాడిని ఎదుర్కోవడానికి వీలుగా జలంమీద భూమిని తన ప్రభావంతో నిలిపాడు శ్రీహరి. వెంటనే సమర సన్నద్ధుడై నిలిచాడు. హిరణ్యాక్షుడిని యుద్ధానికి రమ్మని సవాలు విసిరాడు. హిరణ్యాక్షుడు అతి భయంకరంగా, సాహసంతో శ్రీహరికి ఎదురు వెళ్లాడు. ఇద్దరూ గదా యుద్ధం చేశారు. ఇద్దరూ గెలవాలనే పట్టుదలతో యుద్ధం చేశారు. దేవతలు ఆ యుద్ధాన్ని చూడడానికి వచ్చారు. విష్ణువు గదను హిరణ్యాక్షుడు సాగర మధ్యలో పడేట్లుగా కొట్టడంతో, వాడిని వధించడం కోసం, తన ఆయుధమైన సుదర్శన చక్రాన్ని స్మరించాడు శ్రీహరి. అప్పటికీ హిరణ్యాక్షుడు ఎదురు నిలిచి భీకరంగా పోరాడాడు. తన బాహువులు సాచి వరాహమూర్తి వక్షస్థలాన్ని పొడవగా, వాడిని తన అరచేతితో చెంపమీద కొట్టాడు శ్రీహరి బలంగా. ఆ దెబ్బకు హిరణ్యాక్షుడు సోలి కింద పడ్డాడు. వెంట-వెంట రాక్షసుడి గూబ మీద దెబ్బ మీద దెబ్బకొట్టాడు శ్రీహరి. వాడు దైన్యంగా కళ్ళు తేలేసి నేలకూలాడు. చివరకు ప్రాణాలు వదిలాడు. ఆ విధంగా యజ్ఞవరాహమూర్తి రాక్షస రాజైన హిరణ్యాక్షుడిని చంపినందుకు బ్రహ్మాది దేవతలు సంతోషించారు.

**(బమ్మెర పోతన శ్రీమహాభాగవతం, రామకృష్ణ మఠం ప్రచురణ ఆధారంగా)**

# క్లిక్.... క్లిక్...



అప్పట్లో
ఇదో జ్ఞాపకాల పెట్టె
ఎన్నో దృశ్యాల్ని
సజీవ శిల్పాలుగా
మనసు పొరల్లోంచి
బయటకు తీసే చిత్రాల పొట్లం...!!
క్లిక్ మనే సౌండ్
జిగేల్ మని మెరిసే ఫ్లాష్
స్మైల్ ప్లీజ్ అంటూ
ఫోటో గ్రాఫర్ ని అనుకరిస్తూ
ఫోజు కొడుతూ తీసే ఫోటో
కలకాలం నిలిచే చిత్రంలో
నవ్వు ముఖంతో కదలకుండా
బొమ్మలా నిలిచే కొన్ని అద్భుతమైన
క్షణాలు..!!
రిలీజ్ సినిమా కోసం
ఎదురు చూసినట్లుండే ఆతృత
ఫోటో చూస్తున్నప్పుడు
కళ్లలో ఫ్లాష్ ను మించిన మెరుపు
క్లిక్ క్లిక్ మంటూ
ఇప్పుడు గుండె కెమెరా సడి
ఇప్పటికీ మనసు గోడలపై
మరుపురాని అనుభూతి చిత్రం అది...!!
చేతుల్లో చరవాణీ మొలిచాక
అలనాటి కెమెరాను
ఆధునీకరణల చీకట్లు కమ్మేశాక
రీలు కెమెరా తప్పిపోయింది
నేటి తరానికి చిక్కనంతదూరంలో
నాటి తరాల మస్తిష్కంలో
క్లిక్ క్లిక్ సవ్వడి మాత్రమే
మిగిల్చిపోతూ...!!

**యు.ఎల్.ఎన్.సింహా**
**7702280542**

# ఇంతకీ నువ్వెవరు?



నువ్వే..
నా ప్రతి రాతిరి స్వప్నంలో నాతో
నిశ్శబ్దంగా మాట్లాడేది.
నువ్వే..
ఉదయపు వేకువ వాకిట్లో
నా కళ్లకెదురుగా కనిపించేది.
నా హృదయ స్పందనలకు రాగాలను
నేర్పి ప్రేమ గీతాలు సృష్టిస్తున్నావు.
అనుక్షణం నువ్వే గుర్తుకువస్తూ
నీ రూపాన్ని నా గుండెలో
ముద్రించుకున్నావు.
అలసిపోని నా ఆశ..
ఆగని నా శ్వాసతో ఏకమై
మౌనవేదనై జ్ఞాపకాల కడలిని
కవ్విస్తున్నావు.
నా ఊహల్లోని నీ మువ్వల సవ్వడుల
పరిమళాలతో ఉక్కిరిబిక్కిరి చేస్తున్నావు.

**ఫిజిక్స్ అరుణ్ కుమార్**
**9394749536**

# పుస్తకాల బాధ..!



గాజు అల్మారాలో పుస్తకాలు
విచారంగా అందరిని చూస్తున్నాయి..
మౌన దీక్ష వీడిన మునిలా
స్పర్శించే చేతుల కోసం
స్పృశించే కన్నుల కోసం
దీనంగా అందరిని చూస్తున్నాయి..!
తన స్థానాన్ని లాక్కుంటున్న
గాడ్జెట్ల సొగసుల ధాటికి విల విలలాడుతూ
క్రమ క్రమంగా నిర్లక్ష్యం చేయబడి
ఒకప్పుడు పుష్పించి ఫలాలనిచ్చి
నేడు మోడు వారిన చెట్టులా
అందరిని బాధగా చూస్తున్నాయి..!
అయినా పెద్ద మనసుతో వారిని క్షమిస్తూ
ఓపికతో మళ్ళీ మళ్ళీ పలకరిస్తున్నాయి..
నావద్దకు వచ్చి సేద తీరమని
నిండైన మనసుతో బోధవృక్షమై
చైతన్యపరిచే ఆలోచనల పందుగకై
మళ్ళీ మళ్ళీ ఆహ్వానిస్తున్నాయి..!
తమ జీవితంలోని విలువైన నిధిని ఏదో
మనకు అప్పగించాలనే తపనతో
ఆతృతగా ఎదురుచూస్తున్నాయి..
గురుతుల్యమై జ్ఞానాన్ని పంచడానికై
గాజు అల్మారాలో పుస్తకాలు
ఆశగా ఎదురు చూస్తున్నాయి...!

**డా. వాసాల వరప్రసాద్,**
**9490189847,**

# సోషల్ మీడియా!



కొందరి కుళ్ళినమెదళ్ళ కథలు
కాస్త వివరంగా వింటారా మిత్రులారా
కుక్కగొడుగు సాంఘీక మాధ్యమం
క్రింద
కుక్కుకొని ఇరొక్కొని కూర్చున్నోళ్ళ
సంగతులు!
అనంతాంబర ఛత్రపతిలైన భ్రమలో
అశుద్ధాలోచనల్ని నరనరాల పారిస్తూ
మదపురాతల మొక్కలు నాటేస్తూ
వికృత జంతుప్రవృత్తుల పొర్లాడుతూ!
సరళభాషల తర్కాతర్కాలుండవకడ
జంతు భాషణల అమోఘత్వమే
కొంచెం జాగ్రత్త మృదుస్వభావులారా
మీ ఆలోచనలు మీ డైరీల్లో రాసేసుకోండి!
పిట్టకూతలూర్లో చెట్లపైజేరి రాగాలాలపిస్తే
పిచ్చికూతల కాకులగుంపులు కోకొల్లలు
ఫేసుబుక్కో ఎక్సో మరో మాధ్యమమో
రెట్టల వర్షంతో బ్రతుకుపై రోత
పుట్టించేరు!
పుట్టగొడుగుఛత్రం వాడిపోవునొకనాడు
కులమతాల కథా'నాయకులు'
కాపాడలేరపుడు
ఆడించేవారిచేతులో పావులడం కన్నా
అటెళ్ళకపోవడం మహోత్తమోత్తమం
సుఖం!

**– రవి కిషోర్ పెంట్రాల,**
**లాంగ్లీ, లండన్!**

# కార్తీక శుభోదయం!



శుభములు నొసగే మాసం
కార్తీక మాసం
పరమ శివునికి ప్రీతికరం
ఈ కార్తీక మాసం
మహిళలు ఆరాధించే మాసం
కార్తీక దీపాల వెలుగు కాంతుల
కార్తీక మాసం
బహు పుణ్య ప్రదం
ఉపవాసం చేయు మాసం
ఈ కార్తీక శుభోదయం
శుభములు చేకూర్చు
శైవ మాసం కార్తీక మాసం
శివనామ స్మరణ తో
పులకించిన మాసం
పరమపద సోపానం
ఈ కార్తీక మాసం

**ఎల్. ప్రఫుల్ల చంద్ర**
**6300546700**

# పుస్తకాల తోటలో..14

డా:అమ్మిన@77298 83223

ప్రౌఢ సాహిత్యానికే పరిమితమైన మాండలిక భాషను ఇటీవల కొందరు బాలసాహితీవేత్తలు బాలసాహిత్యానికి సైతం అన్వయించి ప్రత్యేకతలు చాటుకునే ప్రయత్నం చేస్తున్నారు, బాలలు సైతం ఇంటి భాషను చదవటానికి ఆసక్తి చూపుతున్నారు, ఇలాంటి సందర్భంలో ఖమ్మం ప్రాంతానికి చెందిన అపూర్వ బాలసాహితీవేత్త "పైడిమర్రి రామకృష్ణ" ఇటీవల జోర్దార్ కతలు అనే పేరుతో తెలంగాణ మాండలికంలో పిల్లల కథా సంపుటి ప్రచురించారు.

ఇందులో కథల్లోని పాత్రలు అన్ని రచయితకు ఇష్టమైన జంతువులు, పక్షులు, రచయిత తనదైన శైలిలో జంతుజాలంతో మనుషులు చేసే పనులన్నీ చేయిస్తాడు.

మొత్తం డజను కథలు గల ఈ సంపుటిలోని కథలన్నీ భాష,భావం, సైతం చక్కని చిక్కని హాస్యరస సమ్మేళనంతో సాగాయి, అలాగే చివర్లో చిరు సందేశాన్ని సైతం అందించాయి.

ఆహ్వానం లేని ఆతిథ్యం ఎలాంటి అవమానంతెస్తుందో చెప్పడానికి పూర్వం మన పెద్దలు "పిలవని పేరంటానికి వెళ్లవద్దు" అనే హెచ్చరికతో కూడిన సామెతను కూడా పెట్టారు, దీని ఆధారంగా వ్రాయబడిన కతే "ఉల్టా పల్టా",, సుఖానికి అలవాటు పడిన నక్క తగుదునమ్మా అని గుడ్డేలుగును కూడా తనతో పాటు నవ్వుల పాలు ఎలా చేసిందో తెలియాలి అంటే ఈ కథ తప్పక చదవాల్సిందే!!

ఆద్యంతం ఆసక్తికరంగా సాగిన చక్కని చక్కిలిగిలి కథ "పులి నవ్వింది" దీనిలో మనలో కలిగే బాధతో మన ప్రవర్తన మార్చుకుంటే మన అనుకున్న వారు ఎవరు తట్టుకోలేరు అనే మానవ సంబంధాన్ని జంతువుల ద్వారా చెప్పి సఫలమయ్యారు రచయిత రామకృష్ణ,

అందరితో ఆత్మీయంగా ఉండే పులి వయోభేదం లేకుండా అందరినీ పలకరిస్తూ అందరి అభిమానం పొంది ఒకరోజు ఎవరితో మాట్లాడకుండా మౌనం వహించి, అందరిని ఆందోళనకు గురిచేస్తుంది, ఇలా అందరి బంధువైన పులి రోజు అంతా మౌనంగా ఉండడానికి గల కారణం ఏమిటో తెలుసుకోవాలి అంటే "పులి నవ్వింది" కథ చదివి తీరాల్సిందే.

అప్పు సోపతికి ముప్పు అన్నట్టుగానే వ్యాపారానికి దోస్తానా సరితూగదు అనే చక్కని వ్యాపార రహస్యం ముడిపెట్టి చెప్పిన మరో మంచి కథ "కాకి దుకనం"

అడవిలోని కాకి ఓర్వలేని తనంతో పెట్టిన కొత్త దుకాణం తనలోని మొహమాటపు గుణంతో ఎలా దివాలా తీసిందో చెబుతూ స్నేహానికి





వ్యాపారానికి ఉండాల్సిన బంధాన్ని సంబంధాన్ని చక్కని నీతి సూత్రం ఆధారంగా ఈ కథ లో చెప్పారు రచయిత,

"కూసే గాడిద మేసే గాడిదను చెడగొట్టిందని" పాతకాలం నాటి సామెత ఒకటి ఉంది, అచ్చంగా దానికి అన్వయిస్తూ పని పాట లేకుండా అందరి విలువైన సమయాన్ని పాడు చేస్తూ సొల్లు కబుర్లు చెబుతూ ఏమాత్రం కష్టపడకుండా పరుల కష్టంతో ఆధారపడే నక్క కథ "ముచ్చట్ల నక్క" దీనిలో సోమరితనం వల్ల కలిగే అనర్థాన్ని అర్థవంతం చేస్తూ.... అడవిలోని బద్ధకపు నక్కకు ఆ వనరాజు సింహం ఎలా బుద్ధి చెప్పిందో ఈ కథ చదివితే తెలుస్తుంది.

ఇలా ప్రతి కథలో చక్కని నీతి, సందేశం, హెచ్చరిక,లు సమపాళ్లలో రంగరించి అందించిన ఈ జోర్దార్ కతలన్నిటికీ ప్రముఖ వ్యంగ్య చిత్రకారుడు వడ్డేపల్లి వెంకటేశ్ అందించిన కథా చిత్రాలు అదనపు ఆకర్షణగా నిలిచాయి, కథ కథనం మొత్తం సంపూర్ణ తెలంగాణ మాండలికంలో సాగిన ఈ కథలను తెలంగాణేతర బాలలు కూడా అర్థం చేసుకునే ప్రయత్నం చేసి అర్థం చేసుకుంటే రచయిత ఆశయం పరిపూర్ణ అవుతుంది.

**జోర్దార్ కతలు(పిల్లల కథలు) రచన: పైడిమర్రి రామకృష్ణ, పేజీలు:44, ధర:88/-రూ, ప్రతులకు: రచయిత సెల్:- 92475 64699.**

# "రంగుల రాజకీయం"



జనరంజక పాలన జనులకిప్పుడు మిథ్యరా
ఒట్టి ప్రగల్భాలే నేటి నేతల తీరన్నది తథ్యమైనది కదరా
ప్రజా సంక్షేమమే తన విధిగా ఏ నేత రాజకీయము చేయును?
ఓటు కోసం మభ్యపెట్టి మందినే మాయ జేయును.
నోట్లు పంచి,మద్యమిచ్చి, చీరలు ఇచ్చి,ముక్కెరిచ్చి, ముద్దులిచ్చి
ఓట్లు గుంజేరు నేటి రాజకీయ నేతలు..
బురిడీలకు, మద్యం, కానుకలకు లొంగి అమ్ముకుంటున్నరు
పౌరులు వారి ఓటును..
పేదసాదల బతుకు తీరును బాగుపరిచే ఆయుధం ఓటు అన్నది
మరిచిరి.
ప్రలోభాలకు పొంగి జనహితనేతను ఎన్నుకొనక సంపదను
భక్షించే నాయకులను ఎన్నుకొనుచున్నరు.
పాలకులు ప్రతిపక్షముపై ప్రతిపక్షము పాలకులపై పైపైకి
నిందలు వేస్తున్నారు.
ప్రజలను నేటికీ బకరాలుగా మారుస్తున్నారు.
ఎందరు నేతలు మన సంక్షేమం కొరకు ఎన్నుకోబడ్డారు అని
మనసున మనమెంచితే...
మచ్చుకైనా లేరు మనసున్న నేతలని మన అంతరాత్మ అరిచి
చెప్పెను మన మంచికే...
పగ ప్రతీకారాలు తీర్చుకొనుటకు అధికార దుర్వినియోగమునకు
పాల్పడుతున్నరు...
కసిగా అభివృద్ధి కొరకై పోటీపడి ప్రజా సంక్షేమానికి కట్టుబడే
నేతలే కరువైతున్నరు...
జాతినుద్దరిద్దామని గొప్ప చదువరులు ప్రజా సంక్షేమమే
ధ్యేయముగా బరిలో నిలుస్తున్నరు.
వారిని నేటి ప్రజలు నమ్మరు, దోపిడీ దొరలకే మళ్లీ పట్టం కట్టి
సమిధలు అవుతున్నరు.
పరిపాలన లో అవినీతి అందలమెక్కి, నీతి నిజాయితీల జాడ
కొరకు కోర్టులకెక్కి ,
దివాలా తీసిపోయే స్థాయిలో ఉంది నేటి సమాజపు రాజకీయ
రంగుల ప్రపంచం.
నేటి రాజకీయ నాయకులు కల్గిరి, సకల భోగములు.
వారిని గెలిపించిన జనులు బతుకున వీడలేదు దరిద్రపు
కోరలు.

**బండి రెడ్డెప్ప**
**8801920303**

# కవి స్పర్శ



నాలో నూతనోత్సాహ విమర్శ
మెత్తని చేతి అక్షరాల ఆర్తి
విద్యార్థి యువజన ఉపాధ్యాయ కార్మిక
కర్షక సంఘాల స్ఫూర్తి
ఎన్ని ఉద్యమాలకు నాంది
మరెన్నో పోరాటాలకు పునాది
బక్క చిక్కిన మనిషి ధ్యాస
ఎంతో చిక్కటి కవిత్వానికి శ్వాస
తన సంపదంతా పుస్తకాల ప్రచురణ
నీతి నిజాయితి జీవితమే ఆచరణ
అనుభవమంతా కవిత్వపు చిరునామా
తాను ఏమి మాట్లాడిన సరస్వతి
నిలువెత్తు దర్శనీయ దర్పణపు వీలునామా
హైదరాబాద్ గల్లీ గల్లీ ముచ్చట్లు
ఆయనతో గడిపినంత సేపు
జ్ఞాపకం రావు ఇక్కట్లు
తొలగిపోతాయి చీకట్లు
ఆరు దశాబ్దాల నగర అనుబంధం
కవిత్వంతో తన ప్రయాణపు మకరందం
వాక్చాతుర్యం తో ఎన్నో సభలను
ఉర్రూతలూగించిన జ్ఞాపకాల తడి
ప్రఖ్యాత రచయితలతో కలిసి
సాహిత్యం లో తడిసిన యాది
ఆ ఇంట్లో ప్రవేశించగానే ప్రశాంతమైన బడి
ఎంతో మంది కవులు నడియాడిన
ప్రదేశమనే భావం
ఎన్నో ఎన్నెన్నో మరెన్నో సాహిత్య చర్చలకు
సాక్ష్యమైన అనుభూతి
వందల వేల పుస్తకాల ముందుమాటల
మూట
కుప్పలు కుప్పలుగా పుస్తక కట్టల ఊట
సాదాసీదాగా కన్పించిన అక్షరాల తూటాల
విప్లవాల బాట
ఎనభై సంవత్సరాల పైబడిన
సాహిత్యం పై తగ్గని జిజ్ఞాస తోట
నవ్వడం నవ్వించడం చదవడం
చదివించడంమే ఆరోగ్య రహస్యమట
సమసమాజ స్థాపన శాంతియుత
వాతావరణం స్వాతంత్ర్య సమర యోధుల
స్వప్న సాకారమే అతని అక్షర ఆయుధాల
ఆశ ఆశయం ఆకాంక్ష !
తెలుగు సాహిత్యాన్ని ప్రపంచ సాహిత్య
స్థాయికి చేరాలనేదే కాంక్ష
సమకాలీన యువతరానికి సాహిత్య రక్ష

**డాక్టర్. ఎస్. విజయ భాస్కర్.,**
**9290826988**

# పుస్తక పఠనం...ఓ జ్ఞానమార్గం

ఓ సామాజిక, సాహిత్య, సాంకేతిక
జ్ఞాన భాండాగారం... పుస్తకం.
భాషకు, భావానికి, వ్యక్తీకరణకు
ప్రధాన వారధి... పుస్తకం.

తరతరాలుగా జ్ఞాన పరంపరను
వారసత్వంగా అందిస్తున్న మాధ్యమం... పుస్తకం.
మానవ జీవన, సాంస్కృతిక పరిణామంలో
విశిష్ట పాత్రధారి... పుస్తకం.

ప్రపంచ భాషల్లోని భావజాలాన్ని
పరిచయం చేసే పరిచయకర్త... పుస్తకం.
ప్రపంచ సంస్కృతులను, నాగరికతలను
కళ్ళ ఎదుట చూపే దర్శిని... పుస్తకం.

దేశభక్తి , దైవభక్తి స్ఫూర్తికి
సాహిత్య ప్రదాయిని... పుస్తకం
ఉద్వేగాల, ఉద్యమాల సాహిత్య సంపదకు
సిసలైన మూలాధారం... పుస్తకం.

జీవన శైలికి, ఉపాధికి, అభివృద్ధికి



సముచిత జ్ఞాన ప్రబోధిని... పుస్తకం.
కుటుంబ బంధాల, నైతిక విలువల
అవగాహనకు కర్త, కర్మ, క్రియ... పుస్తకం.

కేవలం మార్కులను, ర్యాంకులను మాత్రమే
తన మదిలో దాచుకున్న యాంత్రిక శక్తి కాదు...
పుస్తకం.

సమస్త జ్ఞానాన్ని అక్షర రూపంలో తన మదిలో
దాచుకుని అడిగినవారి సామర్థ్యాన్ని బట్టి
నిస్వార్థంగా దానమిచ్చే జ్ఞాన శక్తి... పుస్తకం.
ఇంత విశిష్ట జ్ఞాన సంపదను కలిగి ఉన్న పుస్తకాన్ని
జ్ఞాన సహాయం అడిగి పొందాలంటే...
మనిషికున్న ఏకైక మార్గం... పుస్తక పఠనం.
జ్ఞాన ఆశావాహులకు దివ్య ఔషధం...
పుస్తక పఠనం.

మౌనంగా మనసు లగ్నం చేసి ఏకాగ్రతతో...
కళ్ళతో మదిలో పుస్తకాన్ని పఠిస్తేనే...
ఆ పుస్తకం మదిలో ఉన్న అంతరంగం అర్థమై...
మిడిమిడి జ్ఞానం అంతరించి జ్ఞానం సిద్ధిస్తుంది.

అందుకే, సాంకేతిక విప్లవ ప్రభావాన్ని దాటి
అలవాటు చేసుకుందాం బాధ్యతగా
భాషను స్పష్టంగా వినడం, మాట్లాడడం,
వ్రాయడం
అంతకుమించి, సమస్త జ్ఞానానిచ్చే పుస్తకాన్ని
చదవడం.

**నునుబోలు రాజశేఖర్, 9885739808**

# నవంబర్ 20న స్టాక్ మార్కెట్ క్లోజ్

మహారాష్ట్రలో నవంబర్ 20న అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. భారీగా ఓటింగ్ శాతం పెంచేందుకు ఎన్నికల సంఘం కసరత్తు చేస్తోంది. ఇప్పటికే ఆయా సంస్థలకు ఈసీ కీలక ఆదేశాలు జారీ చేసింది. నవంబర్ 20న సెలవు ఇవ్వాలంటూ ఆదేశాలు ఇచ్చింది. దీంతో ఇప్పటికే ఆయా సంస్థలు వేతనంతో కూడిన సెలవును ప్రకటించాయి. తాజాగా స్టాక్ మార్కెట్ కూడా కీలక ప్రకటన విడుదల చేసింది. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో నవంబర్ 20న సెలవు ప్రకటించింది. గురునానక్ జయంతి సందర్భంగా వచ్చే శుక్రవారం (నవంబర్ 15న) కూడా స్టాక్ మార్కెట్ మూసివేయబడుతుంది. నవంబర్ 1న (దీపావళి) మూసివేత తర్వాత నవంబర్‌లో మార్కెట్లకు ఇది మూడవ సెలవుదినం అవుతుంది. జనవరి 22న ఉత్తరప్రదేశ్‌లోని అయోధ్యలో రామమందిర ప్రారంభోత్సవం సందర్భంగా మార్కెట్‌లకు సెలవు ప్రకటించారు. అనంతరం మహారాష్ట్రలో లోక్‌సభ ఎన్నికల కారణంగా ఈ ఏడాది మే 20న కూడా మార్కెట్ క్లోజ్ అయింది. అటు తర్వాత అసెంబ్లీ ఎన్నికల కోసం నవంబర్ 20న మరోసారి మూసివేస్తున్నారు. మహారాష్ట్రలో ఒకే విడతలో పోలింగ్ జరుగుతోంది. నవంబర్ 20న ఒకే విడతలో ఓటింగ్ జరగనుంది. పట్టణాల్లో ఓటింగ్ శాతం పెంచేందుకు ఎన్నికల సంఘం ప్రయత్నిస్తుంది. అన్ని వర్గాల వారు ఓటు వేసేలా క్యాంపెయిన్ నిర్వహిస్తోంది. ప్రాముఖ్యంగా పట్టణాల్లో ఉద్యోగులు, విద్యావంతులు ఓటు వేసేందుకు నిరాకరిస్తుంటారు. సెలవు ఇచ్చినా ఓటేసేందుకు కదలరు.



## కస్టమర్లకు హెచ్ఎస్‌బీసీ అలెర్ట్




దేశంలో రోజురోజుకు సైబర్ క్రైమ్ పెరిగిపోతుంది. సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడి ఎంతో మంది బాధితులు విలవిలలాడారు. అయితే తాజాగా హెచ్ఎస్‌బీసీ బ్యాంక్ అప్రమత్తం అయింది. తన కస్టమర్లను అప్రమత్తం చేసింది. సంస్థ పేరిట నడుపుతున్న నకిలీ వాట్సప్ గ్రూప్, ఫోన్ నంబర్లతో అప్రమత్తంగా ఉండాలంటూ వినియోగదారులకు సూచించింది. బ్యాంక్ పేరిట వస్తున్న నకిలీ కాల్స్, సందేశాలతో జాగ్రత్తగా ఉండాలని సూచించింది. వాటిని నమ్మొద్దని కోరింది. చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్న మొబైల్ నంబర్లు, వాట్సప్ ఛానళ్ల గురించి సమాచారం అందించింది. 85 హెచ్‌బిసి గ్లోబెల్ అకాడమీ పేరిట కేటుగాళ్లు వాట్సప్ గ్రూప్ నడుపుతున్నారని, ఇది సంస్థకు సంబంధించినది కాదని స్పష్టంచేసింది. '8008723938' ఫోన్ నంబర్‌తో వినియోగదారులను కేటుగాళ్లు కాంటాక్ట్ అవుతున్నారని, ఈ నంబర్ నుంచి వచ్చే కాల్స్‌ను నమ్మొద్దంటూ మెయిల్ ద్వారా కస్టమర్లకు సూచించింది. కేవలం వాట్సప్‌లోనే కాకుండా ఎక్స్, ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, లింక్డిన్, యూట్యూబ్ వేదికగా మోసాలకు పాల్పడుతున్న వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించింది. బ్యాంక్ అధికారిక వెబ్‌సైట్ కాకుండా.. సంస్థ పేరిట వచ్చే ఇతర ప్లాట్‌ఫామ్‌లను ఆశ్రయించొద్దని తెలిపింది. పైన తెలిపిన నంబర్లతో వచ్చే కాల్స్‌ని ఫేక్‌గా గుర్తించాలని, అలాంటి వాట్సప్ గ్రూప్‌లలో జాయిన్ అవ్వొద్దంటూ కస్టమర్లను అలర్ట్ చేసింది.

### కెనడాలో యథావిధిగా సేవలు - ఎస్‌బీఐ చీఫ్




ముంబయి: కెనడాలో హిందూ దేవాలయాలే లక్ష్యంగా దాడులు, ఇరు దేశాల మధ్య దౌత్య సంబంధాలు క్షీణిస్తున్న నేపథ్యంలో భారతీయ స్టేట్ బ్యాంక్ తాజాగా ఓ ప్రకటన చేసింది. ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతలు కొనసాగుతున్నప్పటికీ అక్కడ ఎస్‌బీఐ సేవలపై ఎటువంటి ప్రభావం చూపించలేదని, కార్యకలాపాలు యథావిధిగా కొనసాగు తున్నాయని తెలిపింది. "వినియోగదారులు, నియంత్రణ సంస్థల విధానంలో ఎటువంటి మార్పు కనపించలేదు. కార్యకలాపాలు యథావిధిగా కొనసాగుతున్నాయి. మేం అక్కడ స్థానిక బ్యాంకులలో ఒకటిగా పరిగణిస్తున్నట్లు భావిస్తున్నా. మా వాణిజ్య కార్యకలాపాలు స్థానిక వాతావరణంలోనే ఉంటాయి" అని ఎస్‌బీఐ ఛైర్మన్ సీఎస్ శెట్టి పేర్కొన్నారు. కెనడాలో 1982 నుంచి ఎస్‌బీఐ సేవలు అందిస్తోందని.. అందుకే లోకల్ బ్యాంక్‌గా పరిగణిస్తున్నారని చెప్పారు. కీలక సేవల ద్వారా ఆదాయ వనరులను పెంచుకోవడానికి అన్ని మార్గాల్లో ప్రయత్నాలు చేస్తున్నామన్నారు. టొరంటో, బ్రాంప్టన్, వాంకోవర్‌లతో పాటు మొత్తంగా కెనడాలో ఎనిమిది బ్రాంచీల ద్వారా ఎస్‌బీఐ సేవలందిస్తోంది. ఇదిలాఉంటే, భారత్‌పై కెనడా చేసిన ఆరోపణలతో దాదాపు ఏడాది కాలంగా ఇరుదేశాల మధ్య సంబంధాలు దెబ్బతిన్నాయి. ఇటీవల దౌత్యవేత్తలపై బహిష్కరణ వేటు వేయడంతో ఇవి మరింత క్షీణించిన సంగతి తెలిసిందే.

## తగ్గుతున్న బంగారం, వెండిధరలు



అక్టోబరులో ఎన్నడూ లేనంత గరిష్ఠస్థాయికి బంగారం, వెండి ధరలు చేరాయి. పసిడి ఔన్సు గరిష్ఠంగా అక్టోబరు 30న 2801 డాలర్లకు చేరింది. ఆ పరిస్థితుల్లో దేశీయంగా 10 గ్రాముల మేలిమి బంగారం ధర రికార్డు స్థాయిలో రూ.82,000కు చేరింది. కిలో వెండి ధర రూ.లక్షా 2 వేలు దాటింది. ఫలితంగా దేశీయంగా బంగారం, వెండి అమ్మకాలు గణనీయంగా తగ్గాయని బులియన్ సంఘాలు చెబుతున్నాయి. దీపావళి ముందొచ్చే ధన త్రయోదశి సందర్భంగా కూడా బంగారం అమ్మకాలు గతేడాదితో పోల్చుకుంటే 15% తగ్గాయని అంచనా వేశారు. పాత ఆభరణాలు మార్చుకుని, కొత్తవి కొనుగోలు చేసుకునే వారు పెరిగారని బులియన్ సంఘాలు వెల్లడించాయి. ప్రస్తుతం అంతర్జాతీయ విపణిలోనూ బంగారం, వెండిపై లాభాల స్వీకరణ జరుగుతోంది. అధిక ధరల వద్ద కేంద్రబ్యాంకులు బంగారం కొనుగోళ్లను నిలిపేశాయి. అమెరికా ఫెడరల్ రిజర్వ్ తాజా సమీక్షలోనూ వడ్డీరేట్లను 0.25% తగ్గిస్తుందనే అంచనాల మధ్య, డాలర్‌కు గిరాకీ పెరిగి పుత్తడికి గిరాకీ తగ్గింది. అక్టోబరులోనే డాలర్ సూచీ 3% రాణించింది. ఫలితంగా పెట్టుబడులు అటు మళ్లుతున్న సూచనలు కనిపిస్తున్నాయి. ట్రంప్ అధ్యక్షుడిగా ఎన్నికైన నేపథ్యంలో డాలర్ మరింత బలోపేతం అవుతుందని భావిస్తున్నారు. పశ్చిమాసియా ఉద్రిక్తతలను బట్టి పసిడి ధరల్లో మార్పులు చోటుచేసుకోవచ్చని, ఔన్సు బంగారం 2600 డాలర్ల స్థాయికి దిగిరావచ్చనే అంచనాను ఐసీఐసీఐ సెక్యూరిటీస్ వ్యక్తం చేసింది. డాలర్ విలువ ఎన్నడూ లేనంతగా రూ.84.30 గరిష్ట స్థాయికి చేరింది. మనదేశం బంగారం కోసం పూర్తిగా దిగుమతులపైనే ఆధారపడి ఉన్నందున, డాలర్ల రూపేణానే అంతర్జాతీయంగా కొనుగోలు చేయాల్సి వస్తోంది. ఫలితంగా ఇతర దేశాల్లో బంగారం ధరలు బాగా తగ్గినా, మనదేశంలో ఆ మేర ప్రయోజనం మన కొనుగోలుదార్లకు ఉండటం లేదు

## చెత్త విక్రయం తో భారీగా నిధులు

### రూ. 2364 కోట్లను ఆర్జించిన కేంద్రం



సోషల్ మీడియా ద్వారా తెలిపిన కేంద్ర సహాయ మంత్రి జితేంద్ర సింగ్ స్క్రాప్‌ల విక్రయం ద్వారా కూడా కేంద్ర ప్రభుత్వం భారీగా ఆదాయాన్ని ఆర్జిస్తోంది. గత 3 ఏళ్లలో స్క్రాప్‌లను విక్రయించడం ద్వారా కేంద్ర ప్రభుత్వం రూ. 2,364 కోట్లను ఆర్జించినట్లు పరిశ్రమల ప్రోత్సాహం, అంతర్గత వాణిజ్య విభాగం తెలియజేసింది. వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో వెలువడిన వ్యర్థాలు విక్రయించారు. ఈ మేరకు కేంద్ర సహాయ మంత్రి జితేంద్ర సింగ్ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ఎక్స్‌లో పోస్ట్ చేశారు. ప్రభుత్వం ఎన్ని చోట్ల స్వచ్ఛతా కార్యక్రమాన్ని నిర్వహించిందో ఆయన పోస్ట్‌లో తెలిపారు. ఎన్ని ఫిజికల్ ఫైల్స్‌ని క్లీన్ చేశారో, ఎన్ని ఇ-ఫైళ్లను క్లీన్ చేశారో కూడా చెప్పారు. ఈ ప్రచారం ద్వారా ప్రభుత్వానికి ఈ ఏడాది రూ.650.10 కోట్ల ఆదాయం వచ్చిందని తెలిపారు.

**ఆర్థిక సహకారంతో పాటు స్వచ్ఛత..** వాస్తవానికి కార్యాలయాల్లో పడి ఉన్న ఫైళ్లు తదితర పనికిరాని వాటిని ప్రభుత్వం ఎప్పటికప్పుడు సమీక్షిస్తూనే ఉంటుంది. జితేంద్ర సింగ్ పోస్ట్ ప్రకారం.. దీనికి 'ప్రత్యేక ప్రచారం 4.0' అని పేరు పెట్టారు. ఈ ప్రత్యేక ప్రచారం కింద ప్రారంభించబడిన ఈ కార్యక్రమం ప్రభుత్వ ఖజానాకు గణనీయంగా దోహదపడటమే కాకుండా ప్రభుత్వ శాఖలకు పరిశుభ్రత, ఆర్థిక సహకారాన్ని ప్రోత్సహించింది..

## హిందుస్థాన్ జింక్ శిక్షా సంబల్ దీపావళి క్యాంప్ 2024



ఉదయ్‌పూర్ : భారతదేశంలోని అతిపెద్ద మరియు ప్రపంచంలోని రెండవ అతిపెద్ద సమీకృత జింక్ ఉత్పత్తిదారు అయిన హిందుస్తాన్ జింక్ లిమిటెడ్ , దాని శిక్షా సంబల్ దీపావళి క్యాంప్ 2024ని విజయవంతంగా ముగించింది. హిందుస్థాన్ జింక్ యొక్క శిక్షా సంభాల్ కార్యక్రమంలో భాగంగా, విద్య-కేంద్రీకృత %జూ=% కార్యక్రమం, 2008 నుండి రాజస్థాన్‌లో నిర్వహించబడుతోంది, తక్కువ గ్రామీణ ప్రాంతాల్లో ఏటా 2 లక్షల మంది పిల్లల జీవితాలను ఉద్ధరించింది. శిబిరాల ఉద్దేశ్యం ఆర్థిక మరియు సామాజిక పరిమితుల కారణంగా, చదువులు మరియు సంతృప్తికరమైన వృత్తిని కొనసాగించే అవకాశం ఉన్న మొదటి తరం అభ్యాసకులకు మద్దతు ఇవ్వడం. పండుగ విరామ సమయంలో పాఠశాల విద్యను ముగించే చివరి దశలో ఉన్న 9మరియు 10 తరగతుల విద్యార్థులకు విద్యాపరమైన సహాయాన్ని అందించే ఈ సంవత్సరం శిబిరం రెండు దశల్లో జరిగింది. ఈ శిబిరాలు నిర్మాణాత్మక సెషన్‌ల ద్వారా చదవడం, రాయడం, గణితం మరియు సైన్స్ వంటి పునాది సబ్జెక్టులలో మద్దతు నిచ్చాయి, గణితం మరియు ఆంగ్లం కోసం మెరుగైన లైబ్రరీ పనితో పాటు సైన్స్ విద్యార్థుల కోసం ఫీచర్ చేసిన వర్క్‌బుక్ వ్యాయామాలు మరియు ప్రాక్టికల్ ల్యాబ్ పని. ఈ ప్రధాన విషయాలపై దృష్టి సారించడం ద్వారా, శిబిరం విద్యార్థుల అవగాహనను బలోపేతం చేయడం మరియు వారి విద్యా పనితీరును పెంచడం లక్ష్యంగా పెట్టుకుంది. అదనంగా, ప్రోగ్రామ్ అభ్యాస ఫలితాలను పెంచడానికి స్థిరమైన హాజరును నొక్కి చెప్పింది, అందించిన సమగ్ర విద్యా మద్దతు నుండి ప్రతి విద్యార్థి ప్రయోజనం పొందగలరని నిర్ధారిస్తుంది. విద్యా భవన్ సొసైటీ భాగస్వామ్యంతో శిక్షా సంబల్ దీపావళి క్యాంప్ 2024 రాజస్థాన్‌లోని ఉదయ్‌పూర్, రాజ్‌సమండ్, చిత్తోర్‌ఘర్, అజ్మీర్ మరియు అగుచాతో సహా వివిధ ప్రాంతాల్లోని విద్యార్థులకు చేరుకుంది. మొత్తంమీద, శిబిరం విద్యార్థులను విజయవంతంగా ప్రభావితం చేసింది, వారి విద్యా ప్రయాణాలలో కీలకమైన సమయంలో అవసరమైన విద్యాపరమైన సహాయాన్ని అందించింది.

హిందుస్తాన్ జింక్ యొక్క శిక్షా సంబల్ ప్రోగ్రామ్ గ్రామీణ రాజస్థాన్‌లో విద్య ద్వారా నిరుపేద పిల్లలను ఉద్ధరించాలనే విస్తృత నిబద్ధతకు సమగ్రమైనది. రాష్ట్రంలో విద్యా అభివృద్ధిని పెంపొందించేందుకు వచ్చే ఐదేళ్లలో రూ 36 కోట్ల పెట్టుబడిని రాజస్థాన్‌లోని విద్యాశాఖతో కంపెనీ ఇటీవలే ఎంఓయూ కుదుర్చుకుంది. 2.5 లక్షల మంది మహిళలు మరియు పిల్లలకు లబ్ది చేకూర్చిన గ్రామీణ పిల్లల బాల్య అభివృద్ధిని ప్రోత్సహించడానికి కంపెనీ రాజస్థాన్ మరియు ఉత్తరాఖండ్‌లో 1400 పైగా నంద్ ఘర్‌లను స్థాపించింది. సంవత్సరాలుగా, సంస్థ తక్కువ-ఆదాయ నేపథ్యాల నుండి ఔత్సాహికైటి అభ్యర్థులకు మద్దతిచ్చే ఉంచి ఉడాన్ మరియు వికలాంగ పిల్లలను శక్తివంతం చేసే జీవన్ తరంగ్ వంటి ఇతర కార్యక్రమాలతో రాష్ట్ర విద్యా రంగాన్ని గణనీయంగా మార్చింది.

## 'యాక్సిస్ క్రిసిల్-ఐబిఎక్స్ ఎఎఎ బాండ్ ఫైనాన్షియల్ సర్వీసెస్ ఇండెక్స్ ఫండ్'

ముంబై: భారతదేశంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఫండ్ హౌస్‌లలో ఒకటైన యాక్సిస్ మ్యూచువల్ ఫండ్, తమ కొత్త ఫండ్ ఆఫర్ - యాక్సిస్ క్రిసిల్ - ఐబీఎక్స్ ఎఎఎ ఫైనాన్షియల్ సర్వీసెస్ - సెప్టెంబర్ 2027 ఇండెక్స్ ఫండ్‌ను ప్రారంభించినట్లు ప్రకటించింది. ఈ పథకం క్రిసిల్-ఐబీఎక్స్ ఎఎఎ ఫైనాన్షియల్ సర్వీసెస్ ఇండెక్స్-సెప్టెంబర్ 2027లోని సెక్యూరిటీల్లో పెట్టుబడి పెట్టే ఓపెన్-ఎండెడ్ టార్గెట్ మెచ్యూరిటీ ఇండెక్స్ ఫండ్. ఇందులో ఒక మోస్తరు వడ్డీ రేట్లపరమైన రిస్కులు మరియు మిగతావాటితో పోలిస్తే తక్కువ క్రెడిట్ రిస్కులు ఉంటాయి. ఈ కొత్త ఫండ్, క్రిసిల్-ఐబీఎక్స్ ఎఎఎ ఫైనాన్షియల్ సర్వీసెస్ ఇండెక్స్-సెప్టెంబర్ 2027కి అనుగుణంగా ఉంటుంది. ఈ ఫండ్‌ను ఆదిత్య పగారియా నిర్వహిస్తారు. కనీసం రూ. 5,000, ఆ తర్వాత నుంచి రూ. 1 నుంచి ఇన్వెస్ట్ చేయొచ్చు. ప్రస్తుతం ఎగ్జిట్ లోడ్ లేదు. ట్రాకింగ్ ఎర్రర్/ట్రాకింగ్ వ్యత్యాసాలకు లోబడి, క్రిసిల్ - ఐబీఎక్స్ ఎఎఎ ఫైనాన్షియల్ సర్వీసెస్ ఇండెక్స్ - సెప్టెంబర్ 2027లోని సెక్యూరిటీలు అందించే మొత్తం రాబడులకు దాదాపు సరిసమాన స్థాయిలో (ఫీజులు మరియు వ్యయాలను తీసివేయడానికన్నా ముందు) పెట్టుబడులపై రాబడులు అందించాలనేది ఈ స్కీము లక్ష్యం. అయితే, స్కీము యొక్క పెట్టుబడి లక్ష్యం నెరవేరడంపై కచ్చితమైన హామీ ఉండదు. అండర్‌లయింగ్ అసెట్స్‌లో 95% నుంచి 100% వరకు మొత్తాన్ని క్రిసిల్ - ఐబీఎక్స్ ఎఎఎ ఫైనాన్షియల్ సర్వీసెస్ ఇండెక్స్ సెప్టెంబర్ 2027ను ప్రతిబింబించే ఫిక్స్‌డ్ ఇన్‌కం సాధనాల్లోను, మిగతా మొత్తాన్ని లిక్విడిటీ అవసరాల కోసం డెట్ మరియు మనీ మార్కెట్ సాధనాల్లోనూ ఈ స్కీము ఇన్వెస్ట్ చేస్తుంది. "యాక్సిస్ క్రిసిల్-ఐబీఎక్స్ ఎఎఎ బాండ్ ఫైనాన్షియల్ సర్వీసెస్ సెప్టెంబర్ 2027 ఇండెక్స్ ఫండ్ అనేది మా తొలి 'ఫైనాన్షియల్ సర్వీసెస్' రంగ ఆధారిత టార్గెట్




మెచ్యూరిటీ మ్యుచువల్ ఫండ్ స్కీము. ఇన్వెస్టర్లు అత్యంత నాణ్యమైన, ఎఎఎ-రేటెడ్ పోర్ట్‌ఫోలియోలో ఇన్వెస్ట్ చేసేందుకు ఇన్వెస్టర్లకు అవకాశం కల్పిస్తుంది. ఎంతో కొంత అంచనా వేయతగిన విధమైన పనితీరును కోరుకునే ఇన్వెస్టర్లకు టార్గెట్ మెచ్యూరిటీ ఫండ్స్ లాభసాటి ఆప్షన్లుగా ఉంటాయి. కొత్తగా ప్రారంభించిన ఈ స్కీము, యాక్సిస్ మ్యుచువల్ ఫండ్ యొక్క పాసివ్ డెట్ పథకాల శ్రేణిలో మరో కీలకమైన పథకం కాగలదు" అని యాక్సిస్ ఏఎంసీ ఎండీ & సీఈవో బి. గోప్‌కుమార్ తెలిపారు.

## ఆన్‌లైన్ సంస్థలకు సరకులు అమ్మే సంస్థలపై ఈడీ ఫోకస్

### హైదరాబాద్‌సహా 19 ప్రాంతాల్లో సోదాలు

విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులకు అనుమతి లేకుండా అమ్మకాలు ఫ్లిప్‌కార్ట్, అమెజాన్ లాంటి సంస్థల్లో అక్రమాలు జరుగుతున్నాయని ఫిర్యాదులు ఉన్నాయి. అందుకే విక్రయదారులపై ఈడీ దాడులు చేసింది. విదేశీ పెట్టుబడుల నిబంధనలు, మనీలాండరింగ్ నిరోధక చట్టం (పిఎమ్ఎల్ఎ) నిబంధనలు ఉల్లంఘించారనే ఆరోపణలపై అమెజాన్, ఫ్లిప్‌కార్ట్‌లో వస్తువు విక్రయించే వ్యాపార సంస్థలపై ఈడీ తనిఖీలు చేపట్టింది. దేశవ్యాప్తంగా 19 ప్రదేశాల్లో ఏక కాలంలో దాడులు చేసింది. హైదరాబాద్, బెంగళూరు, న్యూఢిల్లీ, గురుగ్రామ్, పంచకులలోని 19 ప్రాంతాల్లో సోదాలు జరిగినట్లు సమాచారం. ఓడరేవుల నుంచి కాకుండా వేరే వేర మార్గాల ద్వారా చైనా వస్తువులను తీసుకొచ్చి దేశంలో విక్రయిస్తున్నారని వారికి సమాచారం ఉంది. అందుకే ఈ తనిఖీలు చేపట్టినట్టు తెలుస్తోంది. ఓడ రేవుల్లో భద్రత పటిష్టంగా ఉంటుందని ఎక్కువ సమయం పడుతుందని అందుకే ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా సరకులను తీసుకొస్తున్నట్టు ఆరోపణలు ఉన్నాయి. దీనిపై ఇప్పటి వరకు ఫ్లిప్‌కార్టు, అమెజాన్ నుంచి ఎలాంటి రియాక్షన్ రాలేదు. తమకు రిలేటెడ్ సంస్థల్లో సోదాలు జరగనుందని అవి



స్పందించడం లేదని తెలుస్తోంది. ఈ వెబ్‌సైట్‌లలో కొందరు అమ్మకందారులకే ప్రాధాన్యత ఇస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. దీని వల్ల ధరలపై తీవ్ర ప్రభావం ఉంటుందని అంటున్నారు. ఇ-కామర్స్‌లో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులకు ఎలాంటి అనుమతి లేదు. మార్కెట్ ప్లేస్ మోడ్‌లో పని చేసే ఫ్లిప్‌కార్టు, అమెజాన్ సంస్థలు తమ వద్ద ఎలాంటి సరకును ఉంచుకోకుండా అమ్మకందారులకు ప్లాట్‌ఫామ్ సర్వీస్ మాత్రమే అందిస్తారు. ఆఫ్‌లైన్ బి2బి స్టోర్‌ల్లో మాత్రం ఎఫ్‌డిఐ అనుమతిస్తున్నారు. ఇక్కడ కూడా అందరికీ సమాన అవకాశాలు ఇచ్చేందుకు ప్రభుత్వం అనేక ఆంక్షలు పెట్టి ఉంది. ఈ కామర్స్ సంస్థలు పెట్టుబడి పెట్టే విదేశీ సంస్థల్లో వాటాలు కలిగి ఉండకూడదు. ఇక్కడ అమ్మకందారుల వస్తువులు 25శాతానికి మించి స్టోర్ చేయడానికి వీలు లేదు. ఏమైనా డిస్కొంట్లు ఉంటే నేరుగా ఎవరైతే అమ్మకందారులు ఉంటారో వాళ్లే ఇవ్వాలి కానీ ఈ కామర్స్ వాళ్లు కాదు. ఈ రూల్స్ అతిక్రమించి కొందరు అమ్మకందారులు ఇష్టారాజ్యాంగా చేస్తున్నారన్న ఆరోపణలపై ఈడీ తనిఖీలు చేసింది. అందులో భాగంగా ఆరుగురు విక్రయసంస్థల వద్ద కీలక దస్త్రాలు స్వాధీనం చేసుకున్నట్టు సమాచారం. ఎప్పటి నుంచో ఈ సమస్యపై గళం ఎత్తుతున్న సిఎఐటి తనిఖీలను ఆహ్వానించింది. గతంలో కాంపిటీషన్ కమిషన్ ఆఫ్ ఇండియా ఇలాంటి అమ్మకందారులకు ఫైన్ ఎందుకు వేయకూడదో చెప్పాలని నోటీసులు జారీ చేసింది. ప్రజలకు నష్టం చేయడమే కాకుండా ప్రభుత్వ ఖజానాకు భారీగా గండికొడుతున్న ఫ్లిప్‌కార్టు, అమెజాన్ కార్యకలాపాలు నిలిపివేయాలని కోరుతూ కాంపిటీషన్ కమిషన్ ఆఫ్ ఇండియా లో సిఎఐటి , మెయిన్‌లైన్ మొబైల్ రిటైలర్స్ అసోసియేషన్ పిటిషన్లు వేశాయి. ఎఫ్‌డిఐ ఉల్లంఘనలే కాకుండా, వ్యతిరేక పోటీ పద్ధతులపై వచ్చిన ఫిర్యాదుల మేరకు చర్యలు తీసుకోవాలని సీసీఐకి ఈడీని కోరారు. ఇలాంటి అనారోగ్యకరమైన పోటీ వల్ల చిన్న వ్యాపారాలకు నష్టం వాటిల్లుతోందన్నారు. దీంతో ఈడీ రంగంలోకి దిగి అసలు గుట్టు రట్టు చేసే పనిలో పడింది.

## వడ్డీ రేట్లను 0.25 శాతం తగ్గించిన అమెరికా ఫెడరల్ రిజర్వ్‌బ్యాంక్

● ద్రవ్యోల్బణం ఇప్పుడు నియంత్రణలోకి వస్తుందని అభిప్రాయం ● ఇతర దేశాల వడ్డీ రేట్ల మధ్య వ్యత్యాసాన్ని పెంచే అవకాశం



అమెరికా ఫెడరల్ రిజర్వ్ గురువారం వడ్డీ రేట్లను 0.25 శాతం తగ్గించింది. 2024లో వడ్డీ రేట్లు తగ్గించడం ఇది రెండోసారి. ద్రవ్యోల్బణం ఇప్పుడు నియంత్రణలోకి వస్తుందని ఫెడ్ అభిప్రాయపడింది. డొనాల్డ్ ట్రంప్ అమెరికా అధ్యక్షుడిగా ఎన్నికై 48 గంటలు కూడా గడవని తరుణంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. యుఎస్ సెంట్రల్ బ్యాంక్ ఎకనామిక్ డేటాపై నిఘా ఉంచుతుందని యుఎస్ ఫెడ్ చీఫ్ జెరోమ్ పావెల్ చెప్పారు. డిసెంబర్‌లో జరిగే తదుపరి సమావేశంలో, 2024లో వడ్డీ రేట్లలో తుది కోత పెట్టాలా వద్దా అని ఫెడ్ నిర్ణయిస్తుంది. అమెరికాలో వడ్డీ రేట్ల తగ్గింపు భారత్‌పై ఎలాంటి ప్రభావం చూపుతుందో తెలుసుకుందా..

**భారత్‌పై ప్రభావం..** వడ్డీ రేట్ల తగ్గింపు అమెరికా, ఇతర దేశాల వడ్డీ రేట్ల మధ్య వ్యత్యాసాన్ని పెంచవచ్చు. దీని కారణంగా.. కరెన్సీ క్యారీ ట్రేడ్ పరంగా భారతదేశం వంటి దేశాలు మరింత ఆకర్షణీయంగా మారవచ్చు. యూఎస్ వడ్డీ రేట్లు తక్కువగా ఉంటే, మధ్యవర్తిత్వానికి ఎక్కువ అవకాశం ఉంటుంది. ఇతర దేశాలలో కూడా వడ్డీ రేట్ల తగ్గింపు దశ ప్రారంభమయ్యే వరకు ఇది కొనసాగుతుంది. వడ్డీరేట్లను తగ్గించాలన్న ఫెడ్ సంకేతం అమెరికాలో వృద్ధికి ఊతం ఇస్తుంది. ప్రపంచ వృద్ధికి ఇది శుభవార్త కావచ్చు. యూఎస్ డెట్ మార్కెట్లలో తక్కువ రాబడులు అభివృద్ధి చెందుతున్న మార్కెట్ స్టాక్‌లలో అస్థిరతకు దారితీయవచ్చు. దీంతో విదేశీ ఇన్వెస్టర్లలో ఉత్సాహం పెరిగే అవకాశం ఉంది.

**కరెన్సీ మార్కెట్‌పై దీని ప్రభావం..** ఇది నిధుల ప్రవాహం కారణంగా కరెన్సీ మార్కెట్లపై కూడా ప్రభావం చూపవచ్చు. ఆర్‌బీఐ చివరిసారిగా మే 2020లో రెపో రేటును 40 బేసిస్ పాయింట్లు తగ్గించి 4%కి కుదించింది. అప్పుడు కరోనా మహమ్మారి కారణంగా డిమాండ్ తగ్గింది. ఉత్పత్తి కోతలు, ఉద్యోగాలు కోల్పోవడం జరిగింది. అనియంత్రిత ద్రవ్యోల్బణాన్ని అధిగమించేందుకు ఆర్‌బీఐ రెపో రేటును 2.5 శాతం పెంచి 6.5 శాతానికి చేర్చింది. ద్రవ్యోల్బణం రేటును 4% వద్ద ఉంచాలని సెంట్రల్ బ్యాంక్ లక్ష్యంగా పెట్టుకుంది. దీని కోసం 2% పైకి లేదా క్రిందికి వెళ్ళే స్వేచ్ఛను కలిగి ఉంది. ఆర్‌బీఐ మానిటరీ పాలసీ కమిటీ (ఎంపీసీ) తదుపరి సమావేశం డిసెంబర్ 4-6 తేదీల్లో జరగనుంది.

**జపాన్‌నిర్ణయంతో భారత్ అవస్థ..** బ్యాంక్ ఆఫ్ జపాన్ వడ్డీ రేట్లను పెంచుతుందనే అంచనాలు భారతీయ మార్కెట్లను ప్రభావితం చేసే రెండవ ప్రధాన బాహ్య అంశం. ఇది యెన్ క్యారీ-ట్రేడ్ సమీకరణాన్ని ప్రభావితం చేయవచ్చు. ఈ సంవత్సరం ఆగస్టులో, బిఓజే రేట్లు 0.1% నుంచి 0.25%కి పెంచినప్పుడు.. అది యెన్ క్యారీ ట్రేడ్ పొజిషన్ల లిక్విడేషన్‌కు దారితీసింది. దీంతో సెన్సెక్స్, నిఫ్టీలు పతనమయ్యాయి. బ్యాంక్ ఆఫ్ జపాన్ తన డిసెంబర్ (18-19) సమావేశంలో రేట్లు పెంచుతుందని భావిస్తున్నారు. కారణం అమెరికాలో కొత్త పరిపాలనకు సంబంధించి అనిశ్చితి పరిగణలోకి తీసుకోవాల్సి ఉంది. యెన్‌లో క్షీణత, ఇప్పుడు జరుగుతున్నట్లుగా, రేట్లు పెంచడానికి బిఓజే ని ప్రేరేపించవచ్చు.

## పాన్‌కార్డుదారులకు బిగ్ అలర్ట్

### ఆధార్ లింక్ చేసుకోవడానికి చివరి తేది డిసెంబర్ 31




పాన్‌కార్డు ఉన్నవారికి కేంద్ర ప్రభుత్వం బిగ్ అలర్ట్ జారీ చేసింది. ఈ ఏడాది డిసెంబర్ 31 లోపు పాన్‌కార్డును ఆధార్ కార్డు తో లింక్ చేసుకోవాలని సూచించింది. లింక్ చేయకుంటే డిసెంబర్ 31 తర్వాత పాన్‌కార్డులు డీయాక్టివేట్ అవుతాయని తెలిపింది. ఆ తర్వాత తదుపరి లావాదేవీల్లో కస్టమర్లు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని పేర్కొంది. అయితే కొన్ని ఫిన్ టెక్ కంపెనీలు కస్టమర్ల పర్మిషన్ తీసుకోకుండా వారి ప్రొఫైల్‌లను క్రియేట్ చేయడానికి పాన్‌కార్డులో ఉన్న డేటాను యూజ్ చేసుకుంటున్నాయి. ఇవి ఆర్థిక మోసాలకు దారి తీస్తున్న నేపథ్యంలో కేంద్రం ఈ నిర్ణయం తీసుకుంది. వినియోగదారుల పర్సనల్ ప్రైవసీని మిస్ యూజ్ చేయకూడదనే ఉద్దేశంతోనే ప్రభుత్వం ఈ రూల్ తీసుకొచ్చింది. కాగా పాన్‌కార్డును ఆధార్ కార్డుతో లింక్ చేయాలని ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం చాలా సార్లు హెచ్చరించింది. అయినా కూడా కొంత మంది ఇంకా లింక్ చేసుకోలేదు. అటువంటి వారికోసం ఆదాయపు పన్ను శాఖ మరో అవకాశం కల్పించింది.

## ఈ వారంలో 4 లిస్టింగ్‌లు, 3 సబ్‌స్క్రిప్షన్లు




నవంబర్ రెండో వారంలో మూడు కొత్త కంపెనీలు పబ్లిక్ ఇష్యూ కు రానున్నాయి. రూ.1,173.3 కోట్లను మార్కెట్ నుంచి సమీకరించాలని లక్ష్యంగా పెట్టుకున్నాయి. 4 కంపెనీలు స్టాక్ ఎక్స్ఛేంజీల్లో లిస్ట్ కానున్నాయి. జింకా లాజిస్టిక్స్ సొల్యూషన్స్ బ్లాక్‌బక్ యాప్ పేరుతో ట్రక్ ఆపరేటర్లకు డిజిటల్ సేవలు అందించే జింకా లాజిస్టిక్స్ సొల్యూషన్స్ ఐపీఓ ఈ నెల 13న ప్రారంభమై 18న ముగియనుంది. ఇందుకు ధరల శ్రేణిగా రూ.259- 273ని నిర్ణయించారు. గరిష్ఠ ధర వద్ద కంపెనీ రూ.1,115 కోట్లు సమీకరించే అవకాశం ఉంది. ఇందులో భాగంగా రూ.550 కోట్ల విలువైన తాజా షేర్లను జారీ చేయనుంది. ఆఫర్ ఫర్ సేల్ (%ాఖీూ%) ద్వారా రూ.564.72 కోట్ల విలువైన షేర్లను విక్రయించనుంది. రిటైల్ మదుపర్లు కనీసం 54 షేర్లకు దరఖాస్తు చేసుకోవాలి. వచ్చే వారంలో మెయిన్ బోర్డ్ నుంచి రానున్న ఒకే ఒక్క ఐపీఓ ఇది. ఓనిక్స్ బయోటెక్: ఐపీఓ సబ్‌స్క్రిప్షన్ నవంబర్ 13 నుంచి ప్రారంభం కానుంది. 18న ముగియనుంది. ధరల శ్రేణి రూ.58- 61. పబ్లిక్ ఇష్యూ ద్వారా రూ.29.34 కోట్ల నిధులను సమీకరించనుంది. మంగళ్ కంప్యూషన్: ఎస్ఎంఈ సెగ్మెంట్లో రానున్న మరో ఐపీఓ మంగళ్ కంప్యూషన్. ఈ పబ్లిక్ ఇష్యూ ద్వారా రూ.16.23 కోట్లు సమీకరించనుంది. సబ్‌స్క్రిప్షన్ నవంబర్ 12న ప్రారంభమై 14న ముగుస్తుంది.

**లిస్టింగ్‌లు** మెయిన్ బోర్డ్ నుంచి సగిలిటీ ఇండియా ఐపీఓ నవంబర్ 12న లిస్ట్ కానుంది. ప్రముఖ ఫుడ్ డెలివరీ సంస్థ స్విగ్గీ, విద్యుత్ ఉత్పత్తిదారు ఏసీఎంఈ సోలార్ హోల్డింగ్స్ నవంబర్ 13న స్టాక్ ఎక్స్ఛేంజీల్లో లిస్ట్ కానున్నాయి. ఇక ప్రముఖ ప్రైవేటు బీమా సంస్థ నివా బుపా హెల్త్ ఇన్సూరెన్స్ ఐపీఓ సబ్‌స్క్రిప్షన్ నవంబర్ 11న ముగియనుంది. రెండో రోజుకు 1.17 రెట్ల స్పందన దక్కింది. నవంబర్ 14న మార్కెట్లో లిస్ట్ కానుంది.

### ఎలాంటి హామీ లేకుండా ఎంఎస్ఎంఈలకు

## రూ. 100 కోట్ల వరకు రుణాలు



సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు(ఎంఎస్ఎంఈ) ప్రభుత్వ రంగ బ్యాంకుల నుంచి రూ. 100 కోట్ల వరకు పూచీకత్తు లేని రుణాలను ఇవ్వనున్నట్టు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు. ఈ రుణాలు కొత్త క్రెడిట్ అసెస్‌మెంట్ మోడల్ ద్వారా లభిస్తాయని ఓ ప్రకటనలో తెలిపారు. ఎంఎస్ఎంఈ మంత్రిత్వ శాఖ, ప్రభుత్వ రంగ బ్యాంకులు కలిసి దీన్ని అమలు చేస్తాయని చెప్పారు. బెంగళూరులో జరిగిన నేషనల్ ఎంఎస్ఎంఈ క్లస్టర్ ఔట్‌రీచ్ ప్రోగ్రామ్‌లో మాట్లాడిన ఆర్థిక మంత్రి.. త్వరలో కేబినెట్ కొత్త క్రెడిట్ గ్యారెంటీ పథకాన్ని ప్రవేశపెట్టిన తర్వాత ఎంఎస్ఎంఈల సమస్యలను పరిష్కరించనున్నట్టు చెప్పారు. ఎంఎస్ఎంఈలు బ్యాంకుల నుంచి రుణాలు పొందుతాయని, టర్మ్ లోన్, ప్లాంట్, మెషినరీలకు రుణాలు అందడంలేదనే సమస్యకు పరిష్కారం లభిస్తుందని పేర్కొన్నారు. అంతేకాకుండా ఈ రుణాలు తీసుకునేందుకు ఎలాంటి థర్డ్ పార్టీ గ్యారెంటీ అవసరంలేదని స్పష్టం చేశారు. ప్రభుత్వమే 100 కోట్ల వరకు గ్యారెంటీ ఇస్తుందని ఆర్థిక మంత్రి అన్నారు. కొత్త క్రెడిట్ అసెస్‌మెంట్ మోడల్‌ను బ్యాంకులు అభివృద్ధి చేస్తాయని పేర్కొన్నారు

## హవాయి జహాజ్' ప్రయాణం

● నిజం కాబోతున్న ప్రధాని మోదీ నినాదం
● సామాన్యుడికి అందుబాటులో విమానాశ్రయాలు!
● ఎయిర్‌పోర్టుల్లో ఎకానమీ ఫుడ్ జోన్ లు
● విమాన యాన మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు




విమాన ప్రయాణం ఒకప్పుడు ధనికవర్గాలకు మాత్రమే సాధ్యం. కానీ ఇప్పుడు మధ్యతరగతి, దిగువ మధ్యతరగతి వర్గాలు సైతం విమాన ప్రయాణాలం చేయగల్గుతున్నాయి. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రవేశపెట్టిన ఉడాన్ పథకం ద్వారా ద్వితీయ శ్రేణి నగరాలకు, మారుమూల ప్రాంతాలకు కూడా విమాన సేవలు అందుబాటులోకి వచ్చాయి. "హవాయి చెప్పులు వేసుకునేవారు కూడా 'హవాయి జహాజ్' (విమానం)లో ప్రయాణం చేయాలి" అన్న ప్రధాని నరేంద్ర మోదీ నినాదం దాదాపు నిజమైంది. విమాన సేవల్లో పోటీ కారణంగా టికెట్ ధరలైతే సామాన్యుడికి అందుబాటులోకి వచ్చాయి.. కానీ విమానాశ్రయాల్లో కనీసం మంచి నీళ్లు తాగడానికి కూడా ఆలోచించే పరిస్థితులే ఇంకా కొనసాగుతున్నాయి. ఎందుకంటే.. బయట మార్కెట్లో రూ. 20 ధరకు దొరికే 1 లీటర్ మంచినీళ్ల బాటిల్ కోసం విమానాశ్రయంలో రూ. 100కు పైగా చెల్లించాల్సి వస్తోంది. బయట రూ. 10కి దొరికే సమోసాను విమానాశ్రయాల్లో రూ. 100కు పైగా ధరతో విక్రయిస్తూ ఉంటారు. ఒక కప్పు టీ లేదా కాఫీ తాగాలన్నా రూ. 100కు పైగానే జేబుకు చిల్లు పడుతోంది. ఎయిరిండియా, విస్తారా వంటి సంస్థలు విమాన ప్రయాణంలో ఆహారాన్ని ఉచితంగానే అందిస్తున్నప్పటికీ.. మిగతా విమానయాన సంస్థలు అధిక ధరలు వసూలు చేస్తున్నాయి. దీంతో చాలామంది సామాన్య మధ్యతరగతి ప్రజలు నోరు కట్టేసుకుని విమాన ప్రయాణాలు చేస్తుంటారు. విమానాల్లో ఎకానమీ, ప్రీమియం ఎకానమీ, బిజినెస్ క్లాస్ పేరుతో ధనిక, మధ్యతరగతి వర్గాలకు తగిన ధరలతో తగిన సేవలు అందజేస్తున్నప్పటికీ.. విమానాశ్రయాల్లో మాత్రం మధ్యతరగతి ప్రయాణికులకు అందుబాటు ధరల్లో లభించే ఒక్క ఫుడ్ స్టాల్ కూడా కనిపించదు. ఈ పరిస్థితికి చెక్ పెట్టేందుకు కేంద్ర పౌరవిమానయాన శాఖ కసరత్తు చేస్తోంది. కేంద్ర మంత్రివర్గంలోనే అత్యంత పిన్న వయస్కుడైన మంత్రి రామ్మోహన్ నాయుడు చొరవతో ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా ఈ దిశగా సన్నాహాలు చేస్తోంది.

**ఎయిర్‌పోర్టుల్లో ఎకానమీ ఫుడ్‌జోన్**విమానాశ్రయాల్లో ప్రపంచవ్యాప్త రుచులు, వంటకాలను అందించే అనేక రెస్టారెంట్లు, ఫుడ్ కోర్టులు ఉంటాయి. అక్కడ లభించే ఆహార పదార్థాలకు బయట చెల్లించే ధరలతో పోల్చితే కనీసం 4 రెట్లు అధిక ధరలు వసూలు చేస్తుంటాయి. చివరకు చిన్న ఫుడ్ స్టాల్‌లో ఇడ్లీ, సమోసా వంటి అల్పాహారానికి కూడా బయటి ధరలతో పోల్చితే కనీసం నాలుగింతలు అధిక ధర చెల్లించాల్సి వస్తుంది. ఖరీదైన ఆహారం సాధారణ విమాన ప్రయాణికులపై అధిక భారాన్ని మోపుతోంది. ఈ పరిస్థితిని నివారించడం కోసమే కేంద్ర పౌరవిమానయాన శాఖ సరికొత్త ఆలోచనతో ముందుకొచ్చింది. ఆ ప్రకారం ప్రతి విమానాశ్రయంలో ఎకానమీ ఫుడ్ జోన్ ఏర్పాటు చేసి, అక్కడ సామాన్యుడికి అందుబాటు ధరల్లో ఆహార పదార్థాలను అందుబాటులో ఉంచే ప్రయత్నం చేస్తోంది. తొలి దశలో కొత్తగా నిర్మిస్తున్న విమానాశ్రయాల్లో వీటిని ఏర్పాటు చేయాలని ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా భావిస్తోంది. విమానాశ్రయాల్లో అద్దె చాలా ఎక్కువగా ఉంటుంది. చదరపు అడుగుల్లో అద్దె చెల్లించాల్సి ఉంటుంది. ప్రయాణికులు కూర్చొనేందుకు వీలుగా సీటింగ్ ఏర్పాటు చేస్తే.. ఆయా రెస్టారెంట్లు మరింత ఎక్కువ అద్దె చెల్లించాల్సి ఉంటుంది. అందుకే అక్కడ రెస్టారెంట్లను ఏర్పాటు చేసే సంస్థలు ఎక్కువ ధరకు ఆహార పదార్థాలను విక్రయించాల్సి వస్తోంది. ఎకానమీ జోన్‌లో సీటింగ్ ఏర్పాటు లేకుండా కేవలం ఫుడ్ స్టాళ్లను ఏర్పాటు చేస్తారు. సెల్ఫ్ సర్వీస్, టేక్ ఎవే తరహాలో ఇక్కడ ఆహారాన్ని అందిస్తారు. ప్రయాణికులు కౌంటర్‌లో ఆహారాన్ని తీసుకుని నిలబడి లేదా కామన్ ఏరియాలో కూర్చుని తినవచ్చు. లేదా తమతో పాటు విమానంలోకి తీసుకెళ్లి తినవచ్చు. ఈ తరహాలో సేవలు అందించేందుకు ఏఏఐ విమానాశ్రయాలను నిర్వహిస్తున్న సంస్థలు, కొత్త ఏజెన్సీలతో సంప్రదింపులు ప్రారంభించింది. కొత్తగా నిర్మించే విమానాశ్రయాల్లో ఎకో ఫుడ్ జోన్ల కోసం కొంత స్థలాన్ని ప్రత్యేకంగా కేటాయించాలని నిర్ణయించింది. ఇప్పటికే కార్యకాలాపాలు సాగిస్తున్న విమానాశ్రయాల్లో తర్వాతి దశలో ఎకానమీ ఫుడ్ జోన్ల కోసం అవసరమైన స్థలాన్ని గుర్తించి ఏర్పాటు చేసేందుకు సన్నాహాలు చేస్తోంది.

సూర్య
హైదరాబాద్
సోమవారం
11 నవంబర్ 2024


# ఉక్రెయిన్ యుద్ధం ఆపేందుకు ట్రంప్ ప్రణాళిక ..?



వాషింగ్టన్ : రష్యా–ఉకయిన్ యుద్ధాన్ని ఆపేందుకు డొనాల్డ్ ట్రంప్ ఒక ప్రణాళికతో సిద్ధమైనట్లు తెలుస్తోంది. తాను అధికారంలోకి వచ్చిన వెంటనే ఉక్రెయిన్ యుద్ధాన్ని ఆపేస్తానని పలు సందర్భాల్లో ట్రంప్ చెప్పాడు. ప్రస్తుతం అధ్యక్షుడిగా ఎన్నికైన ట్రంప్ యుద్ధానికి ముగించేందుకు శాంతి ప్రణాళిక సిద్ధం చేసినట్లు తెలుస్తోంది. రష్యా, ఉక్రెయిన్ సైన్యాల మధ్య 800 మైళ్ల బఫర్ జోన్ అమలు చేయడానికి యూరోపియన్ సైనికులకు పిలువునిచ్చే అవకాశం ఉందని తెలుస్తోంది.
ట్రంప్ శాంతి ప్రణాళిక, అతడి ముగ్గురు సిబ్బందిచే వివరించబడింది. ప్రస్తుతం ఉక్రెయిన్ నాటో కూటమిలో చేరాలనే నిర్ణయాన్ని విడిచిపెట్టేందుకు అంగీకరించే అవకాశం ఉందని ది టెలిగ్రాఫ్ నివేదించింది. బదులుగా ఉక్రెయిన్కి అతిపెద్ద ఆయుధ సహకారాన్ని, నిధులను అందిస్తున్న యూఎస్, రష్యా యుద్ధాన్ని మళ్లీ పున: ప్రారంభించకుండా నిరోధించేందుకు ఉక్రెయిన్కి పూర్తి ఆయుధాలను పంపుతుంది. దీంతో పాటు బఫర్ జోన్లో పెట్రోలింగ్ చేసేందుకు యూఎస్ తన దళాలను పంపదు. ఈ బఫర్ జోన్లో అమెరికా సైన్యం కాకుండా పోలాండ్, జర్మన్, బ్రిటన్, ఫ్రెంచ్ దళాలను పంపించేందుకు వీలు కలుగుతుందని ట్రంప్ బృాఎందంలోని ఒక సభ్యుడు చెప్పినట్లు ది టెలిగ్రాఫ్ నివేదించింది.
ఇటీవల ట్రంప్ గెలిచిన తర్వాత రష్యా అధినేత పుతిన్తో పాటు ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీ కూడా శుభాకాంక్షలు తెలిపారు. ఓ కార్యక్రమంలో ట్రంప్తో చర్చలకు సిద్ధంగా ఉన్నారా..? అని పుతిన్ని ప్రశ్నిస్తే, తాను సిద్ధమే అని చెప్పారు. అయితే, రష్యా బలగాలన్నింటిని బహిష్కరించి, క్రిమియాతో సహా రష్యా స్వాధీనం చేసుకున్న భూభాగాలను తిరిగి ఇచ్చే వరకు శాంతిని నెలకొల్పలేమని జెలెన్ స్కీ పదేపదే చెబుతున్నారు. రష్యా 2014లో క్రిమియా ద్వీపకల్పాన్ని స్వాధీనం చేసుకుంది. ఇది ఉక్రెయిన్ భూభాగంలో 20 శాతం లోపు ఉంటుంది.

## ఓబీసీలను విభజించడానికి

# కాంగ్రెస్ ప్రయత్నం



- ఝార్ఖండ్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ప్రధాని
- కాంగ్రెస్- జేఎంఎం ప్రభుత్వంపై నరేంద్ర మోడీ నిప్పులు
- విపక్షం పన్నే కుట్రల పట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని హెచ్చరికలు
- ఆర్టికల్ 370 రద్దు తో ఏడు దశాబ్దాలుగా కశ్మీర్లో లేని రాజ్యాంగం అమలు
- గత పదేళ్లలో రాష్ట్రనికి రూ.3లక్షల కోట్లకుపైగా నిధులు మంజూరు చేసాం

రాంచీ: ఓబీసీలను విభజించడానికి కాంగ్రెస్– జేఎంఎం ప్రయత్నిస్తున్నాయని ప్రధాని నరేంద్ర మోడీ ఆరోపించారు. కాంగ్రెస్ ప్రయత్నాలు ఫలించకూడదు అంటే ప్రజలు ఐక్యంగా ఉండాలని సూచించారు. ఐక్యత ఉన్నప్పుడే భద్రత ఉంటుందని పేర్కొన్నారు. గతంలో ఓబీసీలు, గిరిజనులు, దళితుల మధ్య ఐక్యత ఏర్పడనంత వరకు కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాలను ఏర్పాటు చేస్తూనే ఉందని పేర్కొన్నారు. కాంగ్రెస్, జేఎంఎంలు పన్నే కుట్రల పట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలి. అధికారాన్ని చేజిక్కించుకోవడానికి అవి ఎంతకైనా దిగజారుతాయి. దేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి ఎస్సీ, ఎస్టీ, ఓబీసీల ఐక్యతకు వ్యతిరేకంగా కాంగ్రెస్ వ్యూహాలు పన్నుతూ దేశాన్ని దోచుకుంది. ఛోటానాగ్పూర్ ప్రాంతంలో 125 కంటే ఎక్కువ ఉపకులాలు ఓబీసీ లుగా పరిగణించబడుతున్నాయి. ఉపకులాలను ఒకదానితో ఒకటి ఇరకాటంలో పెట్టడం ద్వారా కాంగ్రెస్, జేఎంఎంలు ఓబీసీల ఐక్యతను విచ్ఛిన్నం చేయాలని అనుకుంటున్నాయి. కాబట్టి ప్రజల్లో ఐక్యత ఉంటేనే భద్రత ఉంటుంది అని ప్రధాని పేర్కొన్నారు. జమ్మూకశ్మీర్లో ఆర్టికల్ 370 ని పునరుద్ధరించాలని కాంగ్రెస్ దాని మిత్ర పక్షాలు కోరుతున్నాయని..అది కానీ జరిగితే మళ్లీ మన సైనికులు ఉగ్రవాద దాడులను ఎదుర్కోవాల్సి వస్తుందని అన్నారు. కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు కశ్మీర్లో ఆర్టికల్ 370ని తీసుకువచ్చారని, ఏడు దశాబ్దాలుగా అక్కడ రాజ్యాంగం అమలులో లేదని ఆయన అన్నారు. భారత రాజ్యాంగం పేరుతో తొలిసారిగా జమ్మూకశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా ప్రమాణ స్వీకారం చేశారని, ఇదే అంబేద్కర్ కు ఆయన అర్పిస్తున్న నివాళి అని మోదీ అన్నారు.చొరబాటుదారులను తరిమికొట్టేందుకు, అవినీతి నిర్మూలనకు ఝార్ఖండ్లో భాజపా నేతృాఎత్వంలోని ప్రభుత్వం అవసరమని ప్రధాని పేర్కొన్నారు. అధికార జేఎంఎం నేతృాఎత్వంలోని సంకీర్ణం సృాఎష్టించిన రికట్మెంట్ మాఫియా, పేపర్ లీక్ మాఫియాలను జైలుకు పంపుతామని, యువత భవిష్యత్తుతో ఆడుకున్న వారిని వదిలిపెట్టబోమని మోదీ హెచ్చరించారు. రాష్ట్రంలోని హేమంత్ సోరెన్ ప్రభుత్వం విచ్చలవిడిగా అవినీతికి పాల్పడుతోందని ప్రధాని ఆరోపించారు. ఇండియా కూటమి ప్రజలను దోచుకుందని దుయ్యబట్టారు. భాజపా అధికారంలోకి వచ్చిన అనంతరం అవినీతికి పాల్పడిన వారికి కఠిన శిక్ష విధించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. గతంలో కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు అప్పటి ప్రధాని మన్మోహన్ సింగ్ దశాబ్ద కాలంగా ఝార్ఖండ్కు రూ. 80,000 కోట్లు కేటాయించడానికి ఇబ్బందులు పడ్డారని..తమ ప్రభుత్వం గత పదేళ్లలో రాష్ట్రానికి రూ. 3లక్షల కోట్లకుపైగా నిధులు మంజూరు చేసిందని ప్రధాని వెల్లడించారు.

## రష్యాపై విరుచుకుపడ్డ ఉక్రెయిన్

# 34 డ్రోన్లతో మాస్కోపై దాడి



మాస్కో: రష్యా పై ఉక్రెయిన్ విరుచుపడింది. రష్యా రాజధాని మాస్కో నగరాన్ని లక్ష్యంగా చేసుకుని 34 డ్రోన్లతో ఆదివారం దాడి చేసింది. ఈ దాడిలో ఎటువంటి ప్రాణ, ఆస్తి నష్టం జరగలేదు. మాస్కో ప్రాంతంలో పలువురు గాయపడినట్టు తెలుస్తోంది. ఈ ఘటనను రష్యా ధ్రువీకరించింది. కీవ్ వైపు నుంచి వచ్చిన డ్రోన్లను అన్నింటినీ ధ్వంసం చేసినట్టు తెలిపింది. దాడుల నేపథ్యంలో మాస్కోలోని మూడు విమానాశ్రయాల నుంచి పలు విమానాలను దారి మళ్లించారు. కాసేపు విమాన సేవలను సైతం నిలిపివేశారు. డొమోడెడోవో, షెరెమెటీవో, జుకోవ్స్కీ విమానాశ్రయాల్లో అంతరాయం ఏర్పడింది. అయితే సాధారణ పరిస్థితులు నెలకొన్న అనంతరం మళ్లీ కార్యకలాపాలు ప్రారంభించినట్టు రష్యా ఫెడరల్ ఎయిర్ ట్రాన్స్పోర్ట్ ఏజెన్సీ తెలిపింది.
పశ్చిమ రష్యాలోని ఇతర ప్రాంతాలపై మరో 36 డ్రోన్లను ధ్వంసం చేశామని రక్షణ మంత్రిత్వ శాఖ తెలిపింది. తాజా దాడిని తీవ్ర వాద దాడిగా పేర్కొన్న రష్యా అటాక్ చేయడంలో ఉక్రెయిన్ విఫలమైందని పేర్కొంది. రష్యా జనాభాలో ఎక్కువ భాగం మాస్కో దాని చుట్టుపక్కల ప్రాంతాల్లో నివసిస్తున్నారు. సుమారు 21 మిలియన్ల జనాభాతో, ఇస్తాంబుల్తో పాటు ఐరోపాలోని అతిపెద్ద మెట్రోపాలిటన్ ప్రాంతాలలో మాస్కో ఒకటి. దీంతో జనావాసాలను లక్ష్యంగా చేసుకునే ఉక్రెయిన్ దాడులకు పాల్పడినట్టు సమాచారం. కాగా, 2022 ఫిబ్రవరి 24 నుంచి రష్యా ఉక్రెయిన్ మధ్య యుద్ధం జరుగుతున్న విషయం తెలిసిందే.

# మోడీ ఒక అబద్ధాల రారాజు



## మహా వికాస్ అఘాడి మేనిఫెస్టో విడుదల

- కుల గణనను అమలు చేస్తామని హామీ
- రిజర్వేషన్ల పెంపుకు మార్గం సుగమం
- ప్రతి కుటుంబానికి ఏడాదికి రూ.3.5 లక్షల ప్రయోజనాలు
- రాజస్థాన్లో మాదిరిగా రూ.25 లక్షల ఆరోగ్య బీమా
- యువకులకు నెలకు రూ.4,000 భృతి
- రైతులకు రూ.3 లక్షల వరకు వ్యవసాయ రుణ మాఫీ
- కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే

ముంబై: మహారాష్ట్ర ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో పార్టీలు ప్రచార కార్యక్రమాలను మరింత ఉధృతం చేశాయి. పోటాపోటీగా మేనిఫెస్టోలను కూడా విడుదల చేశాయి. ఇవాళ ఉదయం బీజేపీ సారథ్యంలోని కూటమి మేనిఫెస్టో విడుదల చేయగా.. కొద్దిసేపటికే ప్రతిపక్ష కూటమి మహా వికాస్ అఘాడి కూడా మేనిఫెస్టోని ప్రకటించింది. తమ కూటమి అధికారంలోకి వస్తే మహారాష్ట్రలో కుల గణనను అమలు చేస్తామని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే హామీ ఇచ్చారు. రాష్ట్రంలో ప్రస్తుతం 50 శాతంగా ఉన్న రిజర్వేషన్ పరిమితిని పెంచుతామని ప్రకటించారు. కూటమి ఎన్నికల మేనిఫెస్టోను ఖర్గే విడుదల చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడారు.
మహారాష్ట్రలో కుల గణన చేపడతాం. తమిళనాడు తరహాలో 50 శాతం రిజర్వేషన్ల పరిమితిని పెంచుతాం. కుల గణన ప్రజల మధ్య విభజన తీసుకురావడానికి కాదు. వివిధ వర్గాలకు చెందిన వారు మరింత ప్రయోజనాలను పొందేలా చూడడమే దీని ముఖ్య ఉద్దేశం అని ఖర్గే పేర్కొన్నారు. రాహుల్ గాంధీ రాజ్యాంగాన్ని శూన్యంగా చూపించారంటూ ఇటీవల ప్రధాని మోదీ చేసిన విమర్శలపై ఖర్గే ఘాటుగా స్పందించారు. నరేంద్ర మోదీ ఒక అబద్ధాల రారాజు అని ఆయన అభివర్ణించారు.
మహా వికాస్ అఘాడి ప్రకటించిన మేనిఫెస్టోలో వ్యవసాయం, గ్రామీణాభివృద్ధి, పట్టణాభివృద్ధి, ఆరోగ్యం వంటి రంగాలకు సంబంధించి ప్రధానంగా 5 హామీలు ఉన్నాయి. మహారాష్ట్ర అభివృద్ధి కోసం మాకు ఐదు స్తంభాలు ఉన్నాయి. మా ఐదు హామీలు రాష్ట్రంలోని కుటుంబాల అభ్యున్నతికి దోహదపడతాయి. ప్రతి కుటుంబానికి ఏడాదికి దాదావు రూ. 3.5 లక్షల ప్రయోజనాలు లభిస్తాయి అని మల్లికార్జున ఖర్గే పేర్కొన్నారు.
మహాలక్ష్మి యోజన కింద మహిళలకు ప్రతి నెలా ప్రకటించారు. రాజస్థాన్లో మాదిరిగా రూ. 25 లక్షల ఆరోగ్య బీమా పథకాన్ని మహారాష్ట్రలో అమలు చేస్తామని ఖర్గే తెలిపారు. ఉచితంగా వైద్యం అందిస్తామని హామీ ఇచ్చారు. రైతులకు రూ. 3 లక్షల వరకు వ్యవసాయ రుణ మాఫీ చేస్తామని మహా వికాస్ అఘాడీ హామీ ఇచ్చింది.
కాగా రూ. 3 లక్షలకు పైగా రుణాలను చెల్లించే రైతులకు రూ. 50,000 సాయం అందిస్తామని తెలిపింది.
నిరుద్యోగుల విషయానికి వస్తే గ్రాడ్యుయేట్ లేదా డిప్లొమా చదవిన నిరుద్యోగ యువకులకు నెలకు రూ. 4,000 ఇస్తామని ప్రకటించారు.

## యుద్ధంలో రష్యా సైన్యానికి తీవ్ర ప్రాణనష్టం!

### ఉక్రెయిన్పై రష్యా దండయాత్ర మొదలుపెట్టి రెండున్నరేళ్లు పైమాటే



వాషింగ్టన్ : ఉక్రెయిన్పై రష్యా దండయాత్ర మొదలుపెట్టి రెండున్నరేళ్లు దాటింది. ఇప్పటికీ ఇరుదేశాలు పరస్పర దాడులతో విరుచుకుపడుతున్నాయి. రెండువైపులా పెద్దఎత్తున మరణాలు సంభవిస్తున్నాయి. అయితే, యుద్ధం మొదలైనప్పటినుంచి చూస్తే ఈ ఏడాది అక్టోబరులో పుతిన్ సేనలు అత్యధిక ప్రాణనష్టం చవిచూశాయట. బ్రిటన్ చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ అడ్మిరల్ సర్ టోని రాడాకిన్ ఓ వార్తాసంస్థ ఇంటర్వ్యూలో ఈ విషయాన్ని వెల్లడించారు.
యుద్ధక్షేత్రంలో మాస్కో భారీ సంఖ్యలో సైన్యాన్ని కోల్పోతోంది. గత నెలలో మృాఎతి చెందిన, గాయాలపాలైన వారి సంఖ్య రోజుకు దాదావు 1500గా ఉంది. మొత్తంగా ఇప్పటివరకు ఏడు లక్షల మంది ప్రాణాలు కోల్పోయారు. పుతిన్ ఆశయం కోసం అక్కడి ప్రజలు భారీ మూల్యం చెల్లించుకుంటున్నారు. ఆ దేశం తన ప్రభుత్వ వ్యయంలో 40 శాతానికిపైగా రక్షణ, భద్రతల కోసమే ఖర్చు చేస్తోంది అని సర్ టోనీ తెలిపారు. అయితే, రష్యా వ్యూహాత్మక, ప్రాదేశిక ప్రయోజనాలు సాధిస్తోందని.. అది ఉక్రెయిన్పై ఒత్తిడి తెస్తోందన్నారు. ఏదేమైనా.. పాశ్చాత్య మిత్రదేశాలు జెలెన్స్కీకి అండగా నిలబడతాయనే విషయాన్ని పుతిన్ గ్రహించాలన్నారు. అయితే, మృాఎతుల సంఖ్యపై రష్యా ఎటువంటి సమాచారాన్ని వెల్లడించలేదు.ఇదిలా ఉండగా.. ఉక్రెయిన్పై రష్యా క్షిపణి దాడులను కొనసాగిస్తూనే ఉంది. డ్రోన్లతోనూ పుతిన్ బలగాలు విరుచుకుపడుతున్నాయి. తాజా ఘటనల్లో ఒకరు మృాఎతి చెందగా, 38 మంది గాయపడ్డారు. వీటికి ప్రతీకారంగా ఉక్రెయిన్ ఎదురు దాడులు చేపట్టింది. మాస్కోను లక్ష్యంగా చేసుకొని కీవ్ 17 డ్రోన్లను ప్రయోగించినట్లుగా రష్యా అధికారులు తెలిపారు. ఈ డ్రోన్ దాడుల కారణంగా మాస్కోలోని డొమోడెడోవో, జుకోవో విమానాశ్రయాలను తాత్కాలికంగా మూసివేయాల్సి వచ్చిందన్నారు.

# మహారాష్ట్రలో బీజేపీ మేనిఫెస్టో విడుదల




- రైతుల రుణమాఫీ, 25 లక్షల ఉద్యోగాలు..
- కూటమి సంకల్ప్ పత్ర పేరుతో ఎన్నికల హామీలు
- విజయం సాధించేందుకు మహాయుతి కూటమి తీవ్ర ప్రయత్నాలు
- రైతుల రుణమాఫీ, 25 లక్షల ఉద్యోగాలు ముఖ్యంశాలు
- రైతుల రుణమాఫీ గురించి తొలిసారి ప్రస్తావన
- విడుదల చేసిన కేంద్రమంత్రులు అమిత్ షా, పియూష్ గోయల్

ముంబై : మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల పోలింగ్కు సమయం కొద్దిరోజులు మాత్రమే ఉంది. దీంతో అధికార బీజేపీ–మహాయుతి కూటమి తమ అస్త్రాలను బయటపెట్టింది. ఇందులోభాగంగా ఆదివారం కూటమి మేనిఫెస్టోని విడుదల చేశారు కేంద్ర హోంమంత్రి అమిత్ షా. ముంబై బీజేపీ కార్యాలయంలో కేంద్రమంత్రులు అమిత్ షా, పియూష్ గోయల్, డిప్యూటీ సీఎం దేవేంద్ర ఫడ్నవీస్లు కూటమి సంకల్ప్ పత్ర పేరుతో విడుదల చేశారు.
మహారాష్ట్రలో అధికారం నిలబెట్టుకోవడానికి తొలిసారి రైతు రుణమాఫీ అస్త్రాన్ని తెరపైకి తెచ్చింది బీజేపీ కూటమి. అన్నదాతలకు రుణమాఫీని ప్రకటించింది. ఇప్పటివరకు ఉన్న లడ్కీ బహిన్ యోజన కిందట ఇస్తున్న మొత్తాన్ని రూ. 1500 నుంచి రూ. 2,100 పెంచుతున్నట్లు పేర్కొంది. 11 లక్షల మంది మహిళలకు ఇస్తున్న లక్షపతి దీదీ పథకాన్ని, 50 లక్షల మందికి విస్తరించనుంది. వృద్ధులకు ఇస్తున్న రూ. 1500 నుంచి రూ. 2,100 పెంచుతున్నట్లు వెల్లడించింది.రాబోయే ఐదేళ్లలో యువతకు 25 లక్షల ఉద్యోగాలు ఇస్తామని సంకల్ప్ పత్ర పేరులో పేర్కొంది బీజేపీ కూటమి. పరిశ్రమలను ప్రోత్సహించే క్రమంలో రూ. 25 లక్షల వరకు సున్నా వడ్డీ రుణం ఇస్తామని తెలిపింది. ఎరువులపై జీఎస్టీ తిరిగి రైతులకు ఇస్తామని వెల్లడించింది.
ఎంఎస్పీ కంటే తక్కువ పంటలు కొనుగోలు చేసిన రైతులకు బవంతర్ యోజన ద్వారా పరిహారం అందిస్తామన్నారు. ఓవరాల్గా కీలకమైన అంశాలపై ప్రధానంగా ఫోకస్ చేసింది. కూటమి అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో టెక్నాలజీ బలోపేతం కోసం విజన్ డాక్యుమెంట్ను విడుదల చేస్తామన్నది మరో కీలకమైన పాయింట్.ఈ సందర్భంగా మాట్లాడిన కేంద్ర హోంమంత్రి అమిత్ షా, బీజేపీకి అసలైన పోటీ మహా వికాస్ అఘాడీతోనని పునరుద్ఘాటించారు. తమ మేనిఫెస్టో మహారాష్ట్ర ప్రజల ఆకాంక్షలను ప్రతిబింబిస్తాయన్నారు. రైతులను గౌరవించడం, మహిళలకు ఆర్థికంగా పైకి తీసుకురావాలన్నదే తమ ధ్యేయమని నొక్కి వక్కాణించారు. ఉద్ధవ్ థాక్రేని ఉద్దేశించి కీలక వ్యాఖ్యలు చేశారు. వీర్ సావర్కర్ గురించి సానుకూలంగా మాట్లాడేలా రాహుల్గాంధీని ఒప్పిస్తారా? బాలాసాహెబ్ థాక్రే గురించి కాంగ్రెస్ నాయకుడ్ని మెచ్చుకునే చెబుతారా అంటూ హిస్టరీని తెరపైకి తెచ్చే ప్రయత్నం చేశారాయన.నవంబర్ 6న మహారాష్ట్ర ఎన్నికల మేనిఫెస్టోను విడుదల చేసింది కాంగ్రెస్. ఇరు పార్టీల మధ్య మేనిఫెస్టో విడుదల కావడంతో రెండు కూటముల మధ్య మాటల యుద్ధం పెరిగే అవకాశముంది. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు నవంబర్ 20న జరగనున్నాయి. మొత్తం 288 నియోజకవర్గాల ఓట్ల లెక్కింపు నవంబర్ 23న జరగనుంది.

## ఉగ్రవాదుల కాల్పుల్లో

# అమరుడైన ఆర్మీ అధికారి



జమ్ము: జమ్మూకశ్మీర్ లోని కిశ్త్వాడ్ జిల్లాలో ఉగ్రవాదులకు, భద్రత బలగాలకు మధ్య జరిగిన ఎదురు కాల్పుల్లో ఓ ఆర్మీ అధికారి అమరుడయ్యాడు. మరో ముగ్గురు జవాన్లకు గాయాలయ్యాయి. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. ఇటీవల కిశ్త్వాడ్ జిల్లాలో ఇద్దరు గ్రామ రక్షక భటులను (విలేజ్ డిఫెన్స్ గార్డ్స్) ఉగ్రవాదులు కిడ్నాప్ చేసి హతమార్చారు. దీంతో వారిని పట్టుకునేందుకు బలగాలు స్థానికంగా పెద్దఎత్తున గాలింపు చర్యలు చేపట్టాయి.
ఈ క్రమంలోనే కేశ్వాన్ అటవీ ప్రాంతంలో ఉగ్రవాదులకు, భద్రత సిబ్బందికి మధ్య ఎదురుకాల్పులు చోటుచేసుకున్నాయి. ఉగ్రవాదుల కదలికలకు సంబంధించి అందిన నిఘా సమాచారం ఆధారంగా బలగాలు సంయుక్త ఆపరేషన్ ప్రారంభించాయి. ఇటీవల ఇద్దరు గ్రామ రక్షక భటులను హతమార్చిన ఉగ్రవాదులు కూడా వీరే. ఎన్కౌంటర్లో తొలుత జేసీవో సహా నలుగురు ఆర్మీ సిబ్బంది గాయపడ్డారు. చికిత్స పొందుతూ జేసీవో ప్రాణాలు కోల్పోయారు అని సైన్యానికి చెందిన వైట్ నైట్ కోర్ ట్వీట్ చేసింది.
ఆ జేసీవోను ఆర్మీ స్పెషల్ ఫోర్సెస్కు చెందిన జూనియర్ కమిషన్డ్ ఆఫీసర్ (జేసీవో) నాయబ్ సుబేదార్ రాకేశ్ కుమార్గా గుర్తించారు. విధి నిర్వహణలో అమరుడైన రాకేశ్ త్యాగానికి సెల్యూట్ అని వైట్ నైట్ కోర్ తెలిపింది. ఈ ప్రాంతంలో ముగ్గురు లేదా నలుగురు ఉగ్రవాదులు నక్కి ఉన్నట్లు భావిస్తున్నామని, ఆపరేషన్ కొనసాగుతున్నట్లు అధికారులు తెలిపారు.

## లండన్లో 10 డౌనింగ్ స్ట్రీట్లో దీపావళి వేడుకలు

- రిసెప్షన్ మెనూలో నాన్వెజ్..మద్యం
- సోషల్ మీడియాలో హిందూ సంఘాల అభ్యంతరం
- సమాధానమిచ్చిన డౌనింగ్ స్ట్రీట్



లండన్: లండన్లోని 10 డౌనింగ్ స్ట్రీట్లో ప్రధాన మంత్రి కీర్ స్టార్మర్ నిర్వహించిన దీపావళి రిసెప్షన్ మెనూలో అంశాలను చేర్చే ముందు సరైన సలహా తీసుకోకపోవడంపై అభ్యంతరాలు వ్యక్తమయ్యాయి. నాన్ వెజ్ స్నాక్స్, మద్యాన్ని మెనూలో చేర్చడంపై బ్రిటిష్ హిందువులు సోషల్ మీడియాలో అభ్యంతరం వ్యక్తం చేశారు. హిందువుల పండుగ ఆధ్యాత్మిక కోణంపై అవగాహన లేకపోవడాన్ని హిందూ సంస్థ ఇన్సైట్ యూకే ప్రశ్నించింది. మరికొందరు ఇలాంటి మతపరమైన సంఘటనలకు ముందు మరిన్ని సంభాషణలు అవసరమని అంటున్నారు. ఇన్సైట్ యూకే సోషల్ మీడియా ఎక్స్లో.. దీపావళి అనేది వేడుకల సమయం మాత్రమే కాదు. దానికి మతపరమైన అర్థం కూడా ఉంది. పవిత్రమైన దీపావళి పండుగ స్వచ్ఛత, భక్తిని నొక్కి చెబుతుంది. అందువల్ల సాంప్రదాయకంగా శాఖాహారం తినడం, మద్యపానం తీసుకోరు. అని రాసుకొచ్చింది.
ప్రధానమంత్రి స్వయంగా నిర్వహించే దీపావళి పార్టీలో మెనూ ఎంపిక దీపావళి పండుగకు సంబంధించిన మతపరమైన సంప్రదాయాలపై అవగాహన లేకపోవడాన్ని తెలియజేస్తోంది. సాంస్కృాఎతిక సున్నితత్వం, చేరిక కోసం హిందూ కమ్యూనిటీ సంస్థలు, మత పెద్దలను సంప్రదించారా? అని ఇన్సైట్ యూకే లేవనెత్తింది.
డౌనింగ్ స్ట్రీట్ సమాధానం..
ఈవెంట్లో అందించిన వాటిపై డౌనింగ్ స్ట్రీట్ వ్యాఖ్యానించలేదు. అయితే.. ఇది బహుళసాంస్కృాఎతిక కార్యక్రమం అని, ఇది సిక్కు కమ్యూనిటీకి చెందిన బండి చోర్ దివాస్ను కూడా జరుపుకుందని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. ఈ కార్యక్రమంలో బ్రిటీష్ ఇండియన్ కమ్యూనిటీకి చెందిన నాయకులు, నిపుణులు, పార్లమెంటేరియన్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా, స్టార్మర్ 10 డౌనింగ్ స్ట్రీట్ వెలుపల దీపాలను వెలిగించారు. గత ప్రధాని రిషి సునాక్ కూడా అదే చేశాడని తెలిపింది. పీఎం స్టార్మర్ తన ప్రసంగంలో.. మేము మీ వారసత్వం, సంప్రదాయాలను గౌరవిస్తాం. దీపావళి సమయం ఐక్యత, శ్రేయస్సు, స్వాగతానికి ప్రతీక. చీకటిపై వెలుగు సాధించిన విజయంగా దీన్ని చూడండి. అని తెలిపారు.

# బంగ్లాదేశ్లో ఏదో జరుగుతోంది

- షేక్ హసీనా రీఎంట్రీకి రంగం సిద్ధం..?
- ట్రంప్ గెలుపుతో మారుతున్న సమీకరణాలు..
- యూనస్పై ఐసీసీలో ఫిర్యాదు..
- ట్రంప్ వ్యతిరేకిగా బంగ్లా ప్రభుత్వాధినేత యూనస్..



వాఃఇంగ్టన్ : బంగ్లాదేశ్లో ఏదో జరుగుతోంది.. రానున్న కొన్ని రోజుల్లో బంగ్లా రాజకీయాలు వేగంగా మారే అవకాశం కనిపిస్తోంది. ఇటీవల డొనాల్డ్ ట్రంప్ గెలిచిన తర్వాత షేక్ హసీనా తనను తాను ప్రధానిగా సంభోదిస్తూ ఆయనకు శుభాకాంక్షలు తెలిపింది. మరోవైపు ట్రంప్ గెలవడం ప్రస్తుతం బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వాధినేత మహ్మద్ యూనస్కి పెద్ద తన నొప్పిగా మారింది. మొదటి నుంచి ట్రంప్ వ్యతిరేకిగా యూనస్కి పేరుంది. ట్రంప్ గెలిచిన తర్వాత అతను కనీసం శుభాకాంక్షలు కూడా చెప్పలేదు. మరోవైపు షేక్ హసీనాకు, ట్రంప్తో మంచి సంబంధాలు ఉన్నాయి.
నిజానికి బంగ్లాదేశ్లో షేక్ హసీనాని గద్దె దించడానికి జో బైడెన్ నేతృాఎత్వంలోని ప్రభుత్వం, అమెరికా డీప్ స్టేట్ పనిచేసిందనే ఆరోపణలు ఉన్నాయి. ఈ డీప్ స్టేట్ ట్రంప్ని కూడా తీవ్రంగా వ్యతిరేకిస్తూ ఉంటుంది. మహ్మద్ యూనస్ బైడెన్, కమలా హారిస్కి అత్యంత సన్నిహితుడిగా చెప్పబడుతున్నాడు. ఇతడిని బంగ్లాదేశ్ ప్రభుత్వాధినేతగా చేసిందే జోబైడెన్ అనే వాదన ఉంది. ఈ పరిణామాలు దృాఎష్టిలో పెట్టుకుంటే రానున్న కాలంలో బంగ్లాదేశ్ రాజకీయాలు చాలా మార్పులకు గురవుతాయనేది స్పష్టంగా తెలుస్తోంది.
షేక్ హసీనా తిరిగి బంగ్లాదేశ్కి వెళ్లేందుకు రంగం సిద్ధమైనట్లు వినికిడి. దీనికి తోడు మహ్మద్ యూనస్పై అంతర్జాతీయ క్రిమినల్ న్యాయస్థానం(ఐసీసీ)లో ఫిర్యాదు నమోదైంది. ఈ వారం బంగ్లా ఆర్మీ చీఫ్ భారత్కి రావడం కూడా ప్రాధాన్యత సంతరించుకుంది. మరోవైపు షేక్ హసీనా పార్టీ అవామీ లీగ్ బంగ్లాదేశ్ వ్యాప్తంగా నిరసనలకు పిలువునిచ్చింది. అక్కడి రాడికల్ ఇస్లామిక్ గ్రూపులతో అవామీ లీగ్ కార్యకర్తలు, మద్దతుదారులు పోరాడుతున్నారు. ఈ పరిణామాలు చూస్తే త్వరలోనే బంగ్లాదేశ్లో యూనస్ ప్రభుత్వం పడిపోతుందనే భావన కలుగుతోంది.
యూనస్ అధికారంలోకి వచ్చిన తర్వాత బంగ్లాదేశ్లో మైనారిటీలైన హిందువులు, క్రిస్టియన్స్, బౌద్ధులపై దాడులు జరిగాయి. ఈ దాడులను ఇటీవల ట్రంప్ తీవ్రంగా ఖండించారు. యూనస్ అధికారంలోకి వచ్చిన తర్వాత అక్కడి తాత్కిలిక ప్రభుత్వంలోని ముఖ్యులు భారత్, ప్రధాని మోడీకి వ్యతిరేకంగా, ఓ విధంగా చెప్పాలంటే బెదిరింపులకు పాల్పడుతున్నారు. ఈ పరిణామాలన్నింటిని భారత్ గమనిస్తోంది. బంగ్లాలోని తీవ్రవాద గ్రూపులు షేక్ హసీనాను తమకు అప్పగించాలని భారత్ని బెదిరించే ధోరణిలో మాట్లాడుతున్నారు. ఇక ట్రంప్ రావడంతో భారత్ ఇక బంగ్లాలో తన గేమ్ ప్రారంభిస్తుందని తెలుస్తోంది.

# ఏటా 22లక్షల మంది విద్యార్థులకు లబ్ధి

న్యూఢిల్లీ: ఏటా 3వేల 600 కోట్లు ఖర్చవుతాయని అంచనా వేశామన్నారు పీఎం విద్యాలక్ష్మి పథకానికి కేంద్ర కేబినెట్. దరఖాస్తుకు పారదర్శక, స్టూడెంట్ ఫ్రెండ్లీ వ్యవస్థ ఏర్పాటు చేశామని తెలిపారు. ఎండ్ టు ఎండ్ డిజిటల్ అప్లికేషన్ ఫార్మాట్ ఉంటుందని చెప్పారు అశ్వినీ వైష్ణవ్. విద్యాలక్ష్మి రుణాలకు ఎటువంటి తనఖా, ష్యూరిటీలు అవసరం లేదన్నారు. రూ. 8 లక్షల కుటుంబ వార్షిక ఆదాయమున్నవారు విద్యాలక్ష్మి పథకానికి అర్హులని తెలిపారు. మధ్య తరగతి యువతకు విద్యాలక్ష్మితో అవకాశాలు పెరగనున్నాయి. అలాగే 10లక్షల వరకు రుణాలపై 3శాతం వడ్డీరాయితీ విద్యార్థులకు కల్పించనున్నారు. ఏదైనా ప్రభుత్వ స్కాలర్షిప్ లబ్దిదారులు ఈ పథకానికి అనర్హులని కేంద్రం తెలిపింది. విద్యార్థులు పీఎం విద్యాలక్ష్మి వెబ్సైట్ ద్వారా రుణం కోసం దరఖాస్తు చేసుకోవచ్చు. అర్హులైన విద్యార్థులు తమ పేర్లను నమోదు చేసుకోవడానికి, రుణం కోసం దరఖాస్తులు పెట్టుకోవడానికి, వడ్డీ మొత్తాన్ని చెల్లించడానికీ కేంద్ర ప్రభుత్వం ప్రత్యేకంగా పీఎం–విద్యాలక్ష్మి పోర్టల్ను అందుబాటులోకి తీసుకొచ్చింది. రుణాల మంజూరు ప్రక్రియ మొత్తం కూడా ఈ పోర్టల్ ద్వారానే కొనసాగుతుంది.



# వైద్య కళాశాలకు డా.యల్లాప్రగడ పేరు ఖరారు సముచిత నిర్ణయం

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: ఏలూరులోని ప్రభుత్వ వైద్య కళాశాలకు ప్రఖ్యాత శాస్త్రవేత్త దివంగత డా.యల్లాప్రగడ సుబ్బారావు పేరును ఖరారు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడం సంతోషదాయకమని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాన్ కొనియాడారు. డా.యల్లా ప్రగడ సుబ్బారావు పేరు ప్రతిపా దించగానే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సానుకూలంగా స్పందించారని, వారి ఆదేశాలకు అనుగుణంగా రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, వైద్య ఆరోగ్య శాఖ ఉన్నతాధికారులు ఏలూరు ప్రభుత్వ వైద్య కళాశాలకు ప్రపంచ ప్రఖ్యాత శాస్త్రవేత్త పేరును ఖరారు చేశారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి మనస్పూర్తిగా కృతజ్ఞతలు తెలియచేస్తున్నానని పవన్ కళ్యాణ్ తెలిపారు. సత్యకుమార్ యాదవ్ కి, ఆ శాఖ ఉన్నతాధికారులకు డిప్యూటీ షీఎం ఈ సందర్బంగా కృతజ్ఞతలు. క్యాన్సర్, ఫైలేరియా, క్షయ వ్యాధుల నివారణకు సంబంధించిన ఔషధాలను కనుగొనడం, తొలి టెట్రాసైక్లిన్ యాంటీ బయాటిక్ ఆవిష్కరణలతో ఖ్యాతి పొందిన డా.యల్లాప్రగడ సుబ్బారావు పేరును ప్రభుత్వ వైద్య కళాశాలకు నిర్ణయించడం ద్వారా, ఆయన ప్రపంచానికి చేసిన సేవలను, మేలునీ మా కూటమి ప్రభుత్వం చిరస్మరణీయం చేసిందన్నారు. వర్తమాన, భావి తరాలు ఆయన చేసిన పరిశోధనలు, ఆవిష్కరణల నుంచి స్ఫూర్తి పొందుతారని తెలిపారు.

# మెస్ ఛార్జీల పెంపు పై కళాశాలల హాస్టల్ విద్యార్థుల సంబరాలు

● ర్యాలీలు ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి:బిసి, ఎస్సీ, ఎస్టీ, మైనారిటి హాస్టల్ విద్యార్థుల, గురుకుల విద్యార్థుల మెస్ ఛార్జీలు పెంచినందుకు నగరంలోని కాలేజీ హాస్టల్ విద్యార్థులు ర్యాలీలు జరిపి సంబరాలు జరిపారు. విద్యానగర్, నారాయణగూడ, ఎల్బి నగర్, లాలాగుడలో ర్యాలీలు జరిపారు. సమావేశాలు జరిపారు. ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. నగరంలోని వివిధ బీసీ/ ఎస్సీ కాలేజీ హాస్టల్ నుంచి విద్యార్థులు వందలాది విద్యార్థులు ర్యాలీగా బీసీ భవన్ కు తరలివచ్చారు. గత నాలుగు సంవత్సరాలుగా ఇప్పటివరకు 390 సార్లు ధర్నాలు - ర్యాలీలు జరిపారు. ఇప్పుడు ప్రస్తుత ప్రభుత్వం దిగి మా ఉద్యమాలకు స్పందించి పెంచినందుకు రాష్ట్రంలోని ఎస్సీ/ఎస్టీ/బీసీ హాస్టళ్ళ, గురుకుల పాఠశాల విద్యార్థుల మెస్ దార్జీలను పెంచినందుకు హర్షం వ్యక్తం చేస్తున్నాం. ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు కృతజ్ఞతలు తెలియ చేస్తున్నాం. ఈ పెంపుదల గతం కంటి మంచిగా ఉంది అన్నారు. గురుకులాలు మరియు హాస్టళ్ళలో చదువుకొని 7 లక్షల 65వల మంది విద్యార్థులకు ఈ పెంపుదల ప్రయోజనం చేకూర్చుతుంది. కాలేజీ హాస్టళ్ళకు 1500 నుండి 2100, %ాజ/ూ/దీజ% గురుకుల హాస్టల్ విద్యార్థులకు 3వ తరగతి నుండి 7వ తరగతి వరకు 900 నుండి 1330, 8వ తరగతి నుండి 10వ తరగతి వారికి 1100 నుండి 1540 పెంచారు, అది విధంగా కాస్మోటిక్ చార్జీలు పెంపుదల పట్ల విద్యార్థులు హర్షం వ్యక్తం చేస్తున్నాం అన్నారు. ఈ పెంచిన మెస్ చార్జీలతో గతంలో మాదిరిగా మంచి పౌష్టికరమైన ఆహారం పెట్టాలని కోరారు. మంచిగా మెనూ తయారు చేసే పౌష్టిక ఆహారం పెట్టాలన్నారు. హాస్టల్ సౌకర్యాలు పెంచాలని ముఖ్యమంత్రి శ్రద్ధ తీసుకోవడం పట్ల విద్యార్థులు ఆనందంగా యున్నారు. ఆర్. కృష్ణయ్య మాట్లాడుతూ స్వంత భవనాలు కట్టాలని విజ్ఞప్తి చేశారు. హాస్టళ్లకు సొంత భవనాలు గతంలో ఏ ముఖ్యమంత్రి కూడా కట్టే ధైర్యం సాహసం చేయలేదు. ధైర్యం దమ్మున్న మొనగాడు రేవంత్ రెడ్డి స్వంత భవనాలు కడతారనే ఆశా విద్యార్థులకు యుందన్నారు. రాష్ట్రంలో 295 బీసీ కాలేజీ హాస్టళ్లకు, 321 బీసీ గురుకుల పాఠశాలలకు ఒకదానికి కూడా సొంత భవనాలు లేవు. కేటాయించిన ప్రభుత్వ స్థలాలను కూడా ప్రైవేటు సంస్థలకు, వ్యక్తులకు కబ్జాలకు గురుయ్యాయి. ఏ మంత్రి గతంలో పట్టించుకోలేదు. గత ప్రభుత్వాలు దొరల కార్లు వెళ్లడానికి మాదాపూర్, కొండాపూర్, గచ్చిబౌలి, కోకా పేట్ లో ప్లే ఓవర్లు, సై, ఓవర్స్, అండర్ వేవ్ లను వేలకోట్ల రూపాయలతో వెచ్చించి కట్టారు. కానీ చదువుకొని భవిష్యత్తులో ఐవిఎస్, ఐపీఎస్ లు, డాక్టర్లు, ఇంజనీర్లు, శాస్త్రవేత్తలు కావల సిన విద్యార్థులను బందెల దొడ్డిలో పశువులను తొలినట్లు ఒక్కొక్క రూంలో 20 నుంచి 50 మందిని వుంచుతున్నారు. భవిష్యత్ దిబ్బ తిస్తున్నారు. చదువు దెబ్బ తింటుంది. ఆరోగ్యం దెబ్బ తింటుంది. మానవ వనరులు సద్వినియోగం చేయడం లేదన్నారు. అందుకే సొంత భవనాలు నిర్మించాలని కోరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవ తీసుకొని ప్రభుత్వ స్థలాలు కేటాయించి స్వంత భవనాలు కట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర బి.సి విద్యార్థి అధ్యక్షులు వేముల రామకృష్ణ, గౌరిగె మల్లే, నిమ్మల వీరన్న, ఋషి కుమార్, నిఖిల్ పటేల్, రాజేందర్, అనంతయ్య, ప్రీతం, వంశీ, బాలయ్య తదితరులు పాల్గొన్నారు.



# నేటి నుంచి ఏపీ శాసనసభ సమావేశాలు

సమావేశాలకు వైసీపీ దూరం




ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: నేటి నుంచి శాసనసభ సమావేశాలు జరుగనున్నాయి. సోమవారం ఉదయం 10 గంటలకు శాసనమండలి, శాసనసభ భేటీ అవుతాయి. ఈ మేరకు గవర్నర్ అబ్దుల్ నజీర్ ఆదేశాలు జారీ చేశారు. ఈ నెలాఖరుతో ఓటాన్ అకౌంట్ బడ్జెట్ గడువు ముగియనున్న నేపథ్యంలో సమావేశాల మొదటి రోజున వార్షిక బడ్జెట్‌ను ప్రభుత్వం ప్రవేశ పెట్టనుంది. ఎన్ని రోజులు సమావేశాలు నిర్వహించాలో స్పీకర్ అయన్నపాత్రుడి అధ్యక్షతన జరిగే సభా వ్యవహారాల సలహా మండలి(బీఏసీ)లో నిర్ణయం తీసుకుంటారు. 11 రోజులపాటు జరిగే వీలుందని ప్రభుత్వ వర్గాలు పేర్కొంటున్నాయి.

**సమావేశాలకు వైసీపీ దూరం :** ఈ సమావేశాలకు 11 మంది ఎమ్మెల్యేలున్న వైసీపీ హాజరయ్యే అవకాశాలు కనిపించడం లేదు. వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఇప్పటికే అనేకసార్లు శాసన సభా సమావేశాలకు హాజరుకాబోమని స్పష్టం చేశారు. సమావేశాలకు హాజరైనా, అధికార పార్టీ మైక్ ఇవ్వదని, అలాంటి సమయంలో వచ్చినా ఉపయోగం ఏం ఉంటుందని ఆయన చెబుతున్నారు. అయితే స్పీకర్ అయ్యన్నపాత్రులు, ఇతర పార్టీల నాయకులు, జగన్ సోదరి షర్మిల తప్పని సరిగా సమావేశాలకు హాజరుకావాలని అనేకసార్లు స్పష్టం చేశారు. సమావేశాలకు హాజరుకాని శాసన సభ్యులు తమ పదవులకు రాజీనామా చేయాలని కూడా డిమాండ్ చేశారు.



# బానిసత్వం నుండి విముక్తికి చదువు దోహదం

● మంత్రి కొండా సురేఖ

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: మనిషిని బహిర్గతంగానూ, అంతర్గతంగానూ వికసింపచేసేదే నిజమైన విద్య అని అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖామాత్యులు కొండా సురేఖ అన్నారు. భారత తొలి విద్యాశాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి సందర్భంగా జరుపుకునే జాతీయ విద్యా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ దేశ విద్యారంగ బలోపేతానికి వారు అందించిన సేవలను మంత్రి స్మరించుకున్నారు. చదువు బానిసత్వం నుంచి, ఆత్మన్యూనత నుంచి మనిషిని విముక్తున్ని చేసి నిజమైన స్వేచ్చను ప్రసాదిస్తుందని మంత్రి సురేఖ అన్నారు. విద్య జీవనోపాధిని కలిగించేది మాత్రమే కాదని, జీవిత పరమార్థాన్ని వెలికితీసేదని పేర్కొన్నారు. ఒక వ్యక్తిలో జ్ఞాన జ్యోతి నిత్యం జ్వలించినప్పుడే ఆ వ్యక్తి, తద్వారా సమాజం ఉన్నత శిఖరాలకు చేరుతుందని తెలిపారు. ఆర్జించిన జ్ఞానాన్ని ఇతరులకు బోధించడం ద్వారా సమాజ నిర్మాణంలో తమవంతు పాత్రను పోషించాలని మంత్రి సురేఖ యువతకు పిలుపునిచ్చారు. పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో నిర్వీర్యమైన విద్యారంగాన్ని సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం తీర్చిదిద్దుతున్నదని మంత్రి సురేఖ అన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం విద్యారంగంలో ప్రమాణాలను పెంచడం, ప్రపంచంతో పోటీ పడే విధంగా విద్యార్థులను తీర్చిదిద్దడమే లక్ష్యంగా విద్యా కమిషన్‌ను ఏర్పాటు చేసిన విషయాన్ని మంత్రి సురేఖ గుర్తు చేశారు. విద్యార్థులను ఆల్ రౌండర్లుగా తీర్చిదిద్దేందుకు గాను నూతన క్రీడా పాలసీ త్వరలోనే రూపుదిద్దుకోనున్నదని తెలిపారు. పాఠశాలల్లో విద్యార్థులకు తొలిరోజే యూనిఫాం, పుస్తకాల అందజేత, సాంఘిక సంక్షేమ వసతి గృహాల్లో విద్యార్థులకు మెస్ చార్జీలు, కాస్మొటిక్ చార్జీల పెంపు, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్, యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు, తెలంగాణ దర్శిని కార్యక్రమం వంటి ఎన్నో కార్యక్రమాలను అమలు చేస్తూ విద్యారంగ ప్రగతి పట్ల కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం నిబద్ధతతో పనిచేస్తున్నదని మంత్రి సురేఖ స్పష్టం చేశారు.

# నియోజకవర్గ సమన్వయకర్తల నియామకం

పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ఉత్తర్వులు జారీ

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెస్‌పార్టీ నియోజకవర్గ సమన్వయకర్తలను నియమిస్తూ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ఆదేశాలు జారీ చేశారు. రెండో విడతలో 35 నియోజకవర్గాలకు సమన్వయకర్తల పేర్లను ప్రకటించారు. ఇప్పటికే 50 నియోజకవర్గాలకు సమన్వయకర్తల తొలి జాబితాను విడుదల చేసింది. తాజాగా మరో జాబితానూ షర్మిల విడుదల చేశారు. కుప్పం, తిరుపతి, కర్నూలుతో పాటు మరో 47 నియోజకవర్గాలకు సమన్వయ కార్యకర్తలను నియమించింది. ఈ మేరకు లిస్టు విడుదల చేశారు.



# విధ్వంసం సృష్టించి విజయోత్సవాలా? కేటీఆర్



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి:ఎనుముల వారి ఏడాది పాలనలో చెప్పుకోవడానికి ఏమున్నది గర్వకారణం అంటే.. మూసీలో లక్షన్నర కోట్ల మూటల వేట.. కొడంగల్ లిఫ్టులో వేల కోట్ల కాసుల వేట.. బావమరిదికి అమృత్ టెండర్లు, కొడుకులకు వేలకోట్ల కాంట్రాక్టులు కట్టబెట్టే ముఖ్యమంత్రి, మంత్రులు జరుపుకోవాల్సింది విజయోత్సవాలు కాదని.. "కరప్షన్ కార్నివాల్" అని కేటీఆర్ విమర్శించారు. రాష్ట్రంలో కోలుకోలేని విధ్వంసం సృష్టించి విజయోత్సవాలు నిర్వహిస్తారా.. ఎనుముల వారి ఏడాది ఏలికలో...కొలువుదీరి సంవత్సరం పూర్తవుతున్న సందర్భంగా నిర్వహించాల్సింది విజయోత్సవాలు కాదని.. 'కుంభకోణాల కుంభమేళా' అంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ 'ఎక్స్' సోషల్ మీడియా వేదికగా విమర్శలు గుప్పించారు. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీకి పాతరేసిన నేపథ్యంలో జరపాల్సింది విజయోత్సవాలు కాదని ప్రజావంచన వారోత్సవాలని అన్నారు. ఎనుముల వారి ఏడాది పాలనలో చెప్పుకోవడానికి ఏమున్నది గర్వకారణం అంటే.. మూసీలో లక్షన్నర కోట్ల మూటల వేట.. కొడంగల్ లిఫ్టులో వేల కోట్ల కాసుల వేట.. బావమరిదికి అమృత్ టెండర్లు, కొడుకులకు వేలకోట్ల కాంట్రాక్టులు కట్టబెట్టే ముఖ్యమంత్రి, మంత్రులు జరుపుకోవాల్సింది విజయోత్సవాలు కాదని.. "కరప్షన్ కార్నివాల్" అని కేటీఆర్ అన్నారు. ఏడాది కాలంగా ప్రతిరోజూ పరిపాలనా వైఫల్యాలకు కేరాఫ్ కాంగ్రెస్ సర్కారని.. సకల రంగాల్లో సంక్షోభం తప్ప సంతోషం లేని సందర్భాలకు చిరునామా రేవంత్ పాలన అని.. మరి ఏ ముఖం పెట్టుకుని విజయోత్సవాలు నిర్వహిస్తారని కేటీఆర్ ప్రశ్నించారు.

ప్రజలకిచ్చిన 6 గ్యారెంటీలు, 420 హామీల్లో ఒక్కటంటే ఒక్క వాగ్దానం కూడా సరిగ్గా అమలుచేయకుండా జనం పైసలతో 25 రోజులపాటు జల్సాలు చేసుకుంటారా.. అని కేటీఆర్ ప్రశ్నించారు. "రుణమాఫీ కాక, పెట్టుబడి సాయం అందక పేద రైతులు దు:ఖంలో ఉంటే.. మీరు వందల కోట్లతో విజయోత్సవాలు చేసుకుంటారా.. హైడ్రా, మూసీ బాధితులు బాధలో ఉంటే మీరు బాజాభజంత్రీలతో పండుగ చేసుకుంటారా.. ఆడబిడ్డలు రక్షణ లేక అల్లాడుతుంటే మీరు విజయోత్సవాల పేరిట విర్రవీగుతారా.. వృద్ధులు పింఛన్ల పెంపు కోసం వెయ్యి కళ్లతో ఎదురుచూస్తుంటే మీరు దయలేకుండా దావత్‌లు చేసుకుంటారా" అంటూ కేటీఆర్ ధ్వజమెత్తారు. బీఆర్ఎస్ భర్తీ చేసిన ఉద్యోగాల ప్రక్రియను కాంగ్రెస్ ఖాతాలో వేసుకోవడం నయవంచన కాదా.. అని కేటీఆర్ ప్రశ్నించారు. పావుశాతం కూడా రుణమాఫీ పూర్తిచేయకుండా వందశాతం చేశామని చెప్పుకోవడం దగా కాదా.. 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 కే సిలిండర్ పథకాలకు సవాలక్ష ఆంక్షలు పెట్టి మెజారిటీ అర్హులను దూరం చేయడం మోసం కాదా.. 75 ఏళ్ల స్వతంత్ర్య భారత చరిత్రలో అతితక్కువ సమయంలో అత్యధిక ప్రజావ్యతిరేకత మూటగట్టుకున్న తొలి ప్రభుత్వం, ఏకైక రాష్ట్ర ప్రభుత్వం ఇదేనని.. ఈ ముఖ్యమంత్రికి పాలనపై పట్టు కాదు.. ఈ ప్రభుత్వానికి తెలంగాణపై ప్రేమలేదని విమర్శించారు. పేదల ఇళ్లు కూల్చి రోడ్డున పడేసిన కాంగ్రెస్ సర్కారుకు అసలు మనసే లేదని. విజయోత్సవాలు అంటే ఏంటో కూడా తెలియని ఈ అసమర్థ పాలకులకు ఆ పదాన్ని వాడే హక్కే లేదని కేటీఆర్ ఘాటుగా వ్యాఖ్యానించారు.

## సజ్జల కుమారుడు భార్గవ్ పై

# నాన్ బెయిలబుల్ కేసు నమోదు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: వైసీపీ సోషల్ మీడియా ఇన్చార్జి, సజ్జల భార్గవ్ రెడ్డిపై నాన్ బెయిలబుల్ సెక్షన్ల కింద కేసు నమోదు అయింది. పులి వెందులలో ఎస్సీ, ఎస్టీ కింద కేసు నమోదు చేశారు. సింహాద్రిపురానికి చెందిన దళిత వ్యక్తి హరి ఫిర్యాదును ఆధారంగా చేసుకుని కేసు నమోదు. చేశారు. దూషణలకు పాల్పడుతున్న వైసీపీ కార్యకర్తలను భార్గవ్ సమన్వయం చేస్తున్నారని పోలీసులు భావిస్నారు. అధికారపార్టీ నేతలే లక్ష్యంగా సామాజిక మాధ్యమాల ద్వారా దూషణలు చేస్తున్నారని, భార్గవ్ పాటు మరో ఇద్దరిపై నాన్ బెయిలబుల్ సెక్షన్ల కింద కేసు.నమోదు చేసినట్టు పోలీసులు తెలిపారు. జగన్ వ్యతిరేకులపై సోషల్ మీడియాలో అసభ్యకర పోస్టులు పెడుతున్నదని, తనను వ కులం పేరుతో దూషించారంటూ బాధితుడు హరి ఫిర్యాదు చేశారు. బాధితుడు హరి ఫిర్యాదు మేరకు ముగ్గురిపైనా పోలీసులు కేసు నమోదు చేశారు

## పిఠాపురం పాదగయ క్షేత్రంలో అపచారం

పిఠాపురం : దక్షిణ కాశీగా విరజిల్లుతున్న ప్రముఖ పుణ్యక్షేత్రం.. పిఠాపురంలోని పాదగయ క్షేత్రంలో అధికారుల నిర్లక్ష్యం పట్ల సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఒక ప్రక్క హోమం జరుగుతుండగానే.. రశీదు పుస్తకాలను బస్తాలలో తీసుకొచ్చి హోమగుండంలో పడేసి కాల్చడం పట్ల.. భక్తులు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. అంతే కాకుండా రశీదు పుస్తకాలు దహనం చేయడం వెనుక.. ఆలయ సిబ్బంది తప్పిదాలు బూడిద చేయడమేననే అనుమానాలు సైతం వ్యక్తం అవుతున్నాయి. హోమ ద్రవ్యాలు మాత్రమే వేసే పవిత్ర హోమగుండంలో.. రశీదు కాగితాలు వేయడం ఘోరమైన అపచారమని అంటున్నారు.

ఆలయ ప్రతిష్టతను అధికారులు పట్టించుకోవడం లేదని మండిపడుతున్నారు. ఆలయ సిబ్బందిపై వెంటనే చర్యలు తీసుకోవాలని భక్తులు కోరుతున్నారు. ఆలయ అధికారులు భక్తుల మనోభావాలను దెబ్బతీసే విధంగా ప్రవర్తించడం శోచనీయమని వాపోతున్నారు. మరోవైపు పవిత్ర కార్తీక మాసం పురస్కరించుకుని.. అధిక సంఖ్యలో భక్తులు విచ్చేసే తరుణంలో.. ఆలయంలో కనీస సౌకర్యాలు లేవని ఆరోపిస్తున్నారు. కోనేరులో స్నానమాచరించిన మహిళా భక్తులకు బట్టలు మార్చుకునేందుకు కూడా.. సరైన సౌకర్యాలు లేక అవస్థలు పడుతున్నారని చెబుతున్నారు.



# త్వరలో విశాఖ రైల్వే జోన్ పనులు షురూ

● విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ ఆలోచన కేంద్రానికి లేదు
● కేంద్ర మంత్రి శ్రీనివాస్ వర్మ కీలక వ్యాఖ్యలు

జంగారెడ్డి గూడెం : విశాఖ రైల్వే జోన్ స్థలం కేటాయించారని, త్వరలోనే జోన్ పనులు ప్రారంభం చేస్తామని కేంద్ర మంత్రి శ్రీనివాస్ వర్మ వెల్లడించారు. జంగారెడ్డిగూడెం పట్టణ బీజేపీ సమావేశంలో కేంద్రమంత్రి శ్రీనివాస్ వర్మ మాట్లాడారు. భద్రాచలం కొవ్వూరు రైల్వే లైను ఇప్పటివరకు సత్తుపల్లి వరకు పూర్తి అయ్యింది మిగతాది అతి త్వరలో పూర్తి చేస్తామని తెలిపారు. బీపీసీల్ కంపెనీ 70 కోట్ల రూపాయల ప్రాజెక్టును వేరే రాష్ట్రంలో పెట్టాలనుకున్న దానిని మన రాష్ట్రానికి తీసుకురావడానికి కృషి చేస్తున్నా మన్నారు. ఆర్ అండ్ ఆర్ నిర్వాసితులను దృష్టిలో పెట్టుకొని జంగారెడ్డిగూడెం పరిసర ప్రాంతాల్లో పరిశ్రమలు పెట్టడానికి ప్రోత్సాహం చేస్తామన్నారు. విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ చేయాలను కున్న ఆలోచన బీజేపీ ప్రభుత్వానికి లేదన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ఫ్యాక్టరీలో భవిష్యత్తులో ఎలాంటి ప్రాబ్లం రాకుండా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు.వైజాగ్ ఉక్కు పరిశ్రమ నష్టాల్లో ఉంది కానీ దానిని కాపాడుకునే బాధ్యత భారత జనతా పార్టీ తీసుకుంటు ందన్నారు. భవిష్యత్తులో విశాఖ ఉక్కు పరిశ్రమ ఎటువంటి ప్రాబ్లం లేకుండా దాన్ని కాపాడుకునే బాధ్యత భారతీయ జనతా పార్టీ తీసుకుంటుందని చెప్పారు. పోలవరం ప్రాజెక్టు గత 5 సంవత్స రాలలో పనులు కుంటు బడ్డాయన్నారు. కూటమి ప్రభావం అధికారంలోకి వచ్చాక రెండు నెలలు నుండి పోలవరం ప్రాజెక్టు పనులు శరవేగంగా జరుగుతున్నాయన్నారు. సాధ్యమై నంత త్వరలో పోలవరం ప్రాజెక్టును పూర్తి చేయాలని సంకల్పంతో కేంద్ర ప్రభుత్వం ముందుకు అడుగులు వేస్తుందన్నారు. 15 వేల కోట్ల రూపాయలు పోలవరం ప్రాజెక్టుకు నిధులు ఇవ్వడం జరిగిందని కేంద్రమంత్రి స్పష్టం చేశారు. పోలవరం ప్రాజెక్టును పూర్తి చేయడానికి రాబోయే రోజులు ఎన్ని వేల కోట్లయినా ఇవ్వడానికి ప్రధాన మంత్రి సిద్ధంగా ఉన్నారని ఆయన చెప్పారు.

# తెలంగాణలో టీటీడీపీ పటిష్టం




తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: గతనెల 26.నా ప్రారంభమైన తెలుగు దేశం పార్టీ సభ్యత్వాలు నియోజక వర్గంలో లోని పలు ప్రాంతలో పార్టీ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలను సారం పార్టీ తరపున రోజురోజుకు ఆదరణ పెరుగుతుందని తెలుగు దేశం పార్టీ జాతీయ ప్రచార కార్య దర్శి జె దశరథ్ పేర్కొన్నారు. మీడియా ప్రతినిధులు ఆయన మాట్లాడుతూ నగరంలోని హైద్రాబాద్ మరియు సికింద్రాబాద్ ప్రార్లమెంట్ నియోజక వర్గంలో నీ ప్రతి ఒక్కరూ అసెంబ్లీ నియోజకవర్గాలు 15.మంది నియోజక వర్గంలో కమిటీ ఇంచర్జులను ఏపటికీ అప్పుడు ఒక మానిటర్ సేల్ ద్వారా నియోజ వర్గలవారిగా పార్టీ సభ్యత్వాలను కొత్త పాత వారికీ కచ్చితమైన సభ్యత్వాలు ఉండేలా జాగ్రత్త తీసుకోల ఉండాలని దశరథ్ పేర్కొన్నారు నగరంలోని జోరందుకొన్న తెలుగు దేశం పార్టీ సభ్యత్వాలు జె దశరథ్. టీ డి పి నాయకుడు..ఈ నగరంలో పెద్దఎత్తున టీ డి పి .దాదాపు 25.లక్షలకు తగ్గకుండా పార్టీ సభ్యత్వాలు కాగలవని ఆశాభావం వ్యక్తం చేశారు.




# తమిళ నటుడు ఢిల్లీ గణేష్ మృతికి డిప్యూటీ సీఎం సంతాపం

● ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధిః ప్రముఖ తమిళ నటుడు ఢిల్లీ గణేష్ మృతి పట్ల డిప్యూటీ సీఎం, హీరో పవన్ కళ్యాణ్ సంతాపం తెలిపారు. " ప్రముఖ తమిళ నటుడు తిరుడిల్లి గణేష్ అవల్ మృతి పట్ల తీవ్ర విచారం వ్యక్తం చేస్తున్నాను. అతని అద్భుతమైన నటనా జీవితం, 400 చిత్రాలతో భారతీయ సినిమాకి అందించిన సహకారం ప్రేక్షకులపై శాశ్వత ముద్ర వేసింది. భారత వైమానిక దళంలో అతని మునుపటి సేవ దేశం పట్ల అతని అభిరుచి, దేశభక్తిని ప్రదర్శిస్తుంది. ఆయన కుటుంబానికి, అభిమానులకు నా ప్రగాఢ సానుభూతి. ఆయన ఆత్మకు శాంతా చేకురాలి" అని పవన్ కళ్యాణ్ ట్వీట్ చేశారు. ఢిల్లీ గణేష్ ఎన్నో సినిమాల్లో అలరించారు. ఆయన మృతితో తమిళ సినీ పరిశ్రమంలో విషాదం నెలకొంది. ఆయన కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. శనివారం సాయంత్రం ఆయన ఆరోగ్య పరిస్థితి విషమించడంతో ఆస్పత్రిలో చేరారు. ఢిల్లీ గణేష్ చికిత్స పొందుతూ తుది శ్వాస విడిచారు. ఆయన తమిళ్, తెలుగు, కన్నడ భాషాల్లో నటించారు. ఆయన మృతి పట్ల తమిళ సినీ, రాజకీయ ప్రముఖులు సంతాపం వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం గణేష్ భౌతికఖాయం రామాపురంలోని ఆయన నివాసంలో ప్రజల సందర్శనార్థం ఉంచారు. సాయంత్రం ఆయన సొంత గ్రామంలో అంత్యక్రియలు నిర్వహించనున్నారు. ఢిల్లీ గణేష్ 1944 లో జన్మించి.. 1964లో ఇండియన్ ఎయిర్ ఫోర్స్ లో చేరారు. 1974 వరకు అక్కడే పని చేసి మానేశారు. ఆ తర్వాత సినీ పరిశ్రమలోకి అడుగు పెట్టారు. తమిళ, సీరియల్స్, సినిమాల్లో నటించారు. సినీ పరిశ్రమలోకి రాకముందు ఢిల్లీకి చెందిన థియేటర్ ట్రూప్ యాక్టింగ్ చేశాడు. అక్కడ గణేష్ ను చూసిన కె. బాలచందర్ అవకాశం ఇచ్చాడు. 1976లో తన వచ్చిన పట్టిన ప్రవేశం సినిమాలో గణేష్ కు అవకాశం కల్పించారు. అక్కడి నుంచి ఆయన అనేక సినిమాల్లో నటించారు. 400 సినిమాల్లో యాక్టింగ్ చేశారు. ఢిల్లీ థియేటర్ ట్రూప్ పని చేయడంతో కె. బాలచందర్ అతనికి ఢిల్లీ గణేష్ అని పేరు పెట్టారు. ఢిల్లీ గణేష్ మైఖేల్ మదన కామ రాజన్, ఆహా, అపూర్వ సగోధరార్గళ్, సింధు భైరవి , నాయకన్ , తెనాలి , ఎంగమ్మ మహారాణి వంటి హిట్ సినిమాల్లో నటించారు.

# సర్వోన్నతంగా తెలంగాణ అభివృద్ధి



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: పసుపు రైతులకు కేంద్ర, రాష్ట్రా ప్రభుత్వాలు అండగా నిలవాలని హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ కోరారు. జిల్లాలో అత్యధికంగా బీడీల తయారీపై ఆధారపడి మహిళలు జీవిస్తారని చెప్పారు. బీడీ కార్మికుల ఆర్థిక , ఆరోగ్య భద్రతపై ప్రభుత్వం దృష్టి సారించాలని హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ కోరారు. తెలంగాణ రాష్ట్రం సర్వోన్నతగా అభివృద్ధి చెందాలని హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ వ్యాఖ్యానించారు. ఇవాళ(ఆదివారం) నిజామాబాద్ జిల్లాలో పర్యటించారు. కందకుర్తి త్రివేణి సంగమం వద్ద గంగా హారతికి వెళ్తూ మార్గం మధ్యలో డిచ్ పల్లిలో దత్తాత్రేయ ఆగారు. స్థానిక ఎంపీపీ నివాసంలో గవర్నర్ దత్తాత్రేయ అల్పాహారం చేశారు. ఈ సందర్భంగా బండారు దత్తాత్రేయ మాట్లాడుతూ డిచ్‌పల్లితో 1970 నుంచి తనకు సంబంధాలు ఉన్నాయని గుర్తుచేసుకున్నారు. పాత ఆత్మీయులను కలవడం సంతోషంగా ఉందని అన్నారు. పసుపు రైతులకు కేంద్ర, రాష్ట్రా ప్రభుత్వాలు అండగా నిలవాలని కోరారు. జిల్లాలో అత్యధికంగా బీడీల తయారీపై ఆధారపడి మహిళలు జీవిస్తారని చెప్పారు. బీడీ కార్మికుల ఆర్థిక , ఆరోగ్య భద్రతపై ప్రభుత్వం దృష్టి సారించాలని హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ కోరారు.

# అమరావతిలోని భవనాల నిర్మాణాలకు టెండర్లు

● జనవరి నుంచి పనులు ప్రారంభం ● ఖరారైన రాజధాని ప్లాన్ ● ప్రపంచ బ్యాంకు రుణంపై ఒప్పందం

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: ఏపీ రాజధాని అమరావతి పై ప్రభుత్వం వేగంగా నిర్ణయాలు తీసుకుంటోంది. ఈ నెలాఖరులోగా నిర్మాణాల కోసం టెండర్లు పిలవాలని నిర్ణయించింది. జనవరి నుంచి నిర్మాణాలు మొదలు పెట్టాలనేది ప్రభుత్వ ఆలోచన. ప్రపంచ బ్యాంకు రుణం పైన ఈ నెల 17, 18 తేదీల్లో ఢిల్లీలో అధికారికంగా ఒప్పందం జరగనుంది. ఇదే సమయంలో రాజధాని ప్లాన్ ఖరారైంది. ఏ జోన్ లో ఏ నిర్మాణం చేపట్టాలనే అంచనాకు ప్రభుత్వం వచ్చినట్లు తెలుస్తోంది. 13 జోన్లుగా ఖరారు అమరావతిలో గత హయాంలోనే నవ నగరాల నిర్మాణానికి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఇప్పుడు, అమరావతి నగరాన్ని 13 జోన్లుగా ప్రభుత్వం విభజించింది. తాజాగా నిర్ణయించిన జోన్ల విధానంలో ఒకటి నుండి 12 జోన్లు ఏర్పాటు చేసి మరొక జోన్‌ను 12ఏగా పేర్కొన్నారు. నెదర్లాండ్స్ సహకారంతో కాలువలు, రిజర్వాయర్లు నిర్మించాలనుకున్న ప్రాంతమంతా ప్రాధాన్యత జోన్లో ఏర్పాటు చేశారు. ప్రస్తుతం ప్రభుత్వం అభివృద్ధి చేయానుకున్న జోన్లలో 1,2,3,6,7,10జోన్లు ఉన్నాయి. వీటిల్లో ఒకటీ రెండు జోన్లు అనంతవరం, శాఖమూరు పరిధిలో ఉండగా అక్కడ క్రీడా పాలసీని అమలు చేయనున్నారు. ఈ రెండు జోన్లలో కలిపి 4237.34 ఎకరాల పరిధిలో విస్తరించి ఉంది. ఆరు ప్రాధాన్యత జోన్లు ఆరు జోన్లను ప్రాధాన్యత జోన్లుగా గుర్తించింది. అమరావతి గవర్నమెంటు కాంప్లెక్స్ ఏరియాను రెండు జోన్లుగా విభజించారు. మొత్తం ఆరు జోన్లలో 12,894 ఎకరాలను తొలిదశలో అభివృద్ధి చేయనున్నారు. దీనిలో అమరావతి గవర్నమెంటు కాంప్లెక్స్(ఎజిసి)కి ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలని నిర్ణయించారు. ఏడో జోన్లో లింగాయపాలెం, ఉద్దండ్రాయునిపాలెం, మందడం, తాళ్లాయపాలెం, వెంకటపాలెం ఉన్నాయి. ఈ ప్రాంతంలో పర్యాటక అభివృద్ధి ప్రాజెక్టులు చేపట్టనున్నారు. ఇది 2060.13 ఎకరాల్లో ఉంది. పదోజోన్ పరిధిలో నీరుకొండ, ఐనవోలు, కురగల్లు ప్రాంతాలున్నాయి. ఇక్కడ రిజరాయర్లు, విద్యాభివృద్ధి కార్యక్రమాలు చేపట్టనున్నారు.



**త్వరలో టెండర్లు** పదో జోన్ లో మొత్తం 2355.52 ఎకరాల పరిధిలో విస్తరించి ఉంది. వీటిల్లో ఆరోజోన్ పరిధిలో పాలవాగు రిజర్వాయర్, పదోజోన్ పరిధిలో కొండవీటివాగు రిజర్వాయర్ నిర్మించనున్నారు. వీటికితోడు అమరావతి సీడ్ డెవలప్‌మెంట్ ఏరియాను ప్రత్యేక ప్రాంతంగా గుర్తించారు. త్వరలోనే వీటికి సంబంధించి టెండర్లు పిలవనున్నారు. వాటర్‌బాడీస్ కూడా ఈ జోన్లోనే ఉన్నాయని, వాటిని వీలైనంత త్వరగా అభివృద్ధి చేయాల్సి ఉందని అధికారులు చెబుతున్నారు. వీటిల్లో ముఖ్యంగా రిజర్వాయర్ల నిర్మాణాన్ని ప్రాధాన్యతగా తీసుకున్నట్లు అధికారులు వెల్లడించారు.





# భూమిపై నుంచి ఈ దేశం అదృశ్యం

■ సముద్రంలో మునిగిపోనున్న తొలి డిజిటల్ కంట్రీ ■9 చిన్న ద్వీపాలతో ఏర్పడిన అందమైన దేశం

■ 2050 నాటికి సముద్రంలో మునిగిపోనుందని నాసా వెల్లడి ■ దేశంలో నివసిస్తున్న11 వేలకు పైగా జనాభా

**పసిఫిక్ మహాసముద్రంలో హవాయి, ఆస్ట్రేలియా మధ్య ఒక అందమైన పాలినేషియన్ ద్వీప దేశం ఉంది. ఇక్కడ దాదాపు 11 వేల మంది నివసిస్తున్నారు. ఇక్కడ ప్రజలకు ఎక్కువ సమయం లేదు. ఎందుకంటే వారి దేశం సముద్రంలో మునిగిపోతుంది. ఈ దేశం 9 చిన్న ద్వీపాలతో ఏర్పడింది. దాని ప్రధాన ద్వీపం యొక్క ఆకారం ఇరుకైన స్ట్రిప్ లాగా ఉంటుంది. దానిపై జనాభా స్థిరపడింది. దాని పేరు తువాలు. ఇది ప్రపంచంలో మూడవ అతి తక్కువ జనాభా కలిగిన సార్వభౌమ దేశం. దీని కంటే తక్కువ జనాభా ఉన్న దేశాల్లో వాటికన్, నౌరు మాత్రమే ఉన్నాయి. ఈ బుజ్జి దేశానికి పెద్ద కష్టం వచ్చిపడింది. వాతావరణ మార్పుల వల్ల కలిగే అనర్థాలపై అవగాహన లేకుండా మనం చేస్తున్న తప్పులే.. ఆ దేశానికి శాపంగా మారాయి. ఇప్పటికే తువాలు రాజధాని ప్రాంతం 40% నీట మునిగింది. ఈ శతాబ్దం చివరినాటికి ఈ దేశమే పూర్తిగా సముద్రంలో కలిసిపోనుంది. మరిన్ని వివరాలలోకి వెళితే....**

ప్రపంచంలోని అతి తక్కువ సందర్శించే ఐదు దేశాలలో తువాలు ఒకటి అయినప్పటికీ, ఇది అనేక ఆసక్తికరమైన ట్రివియాలకు ప్రసిద్ధి చెందింది. వైశాల్యం పరంగా తువాలు కేవలం 26 చదరపు కి.మీ విస్తీర్ణంతో ప్రపంచంలోని నాల్గవ అతి చిన్న దేశం. వాటికన్ సిటీ (0.44 చ.కి.మీ), మొనాకో (1.95 చ.కి.మీ), నౌరు (21 చ.కి.మీ) విస్తీర్ణం కలిగి ఉన్నాయి. ఒకప్పుడు బ్రిటిష్ సామ్రాజ్యంలో భాగమైన తువాలు 19వ శతాబ్దం చివరలో యునైటెడ్ కింగ్డమ్ ప్రభావంలోకి వచ్చింది. 1892 నుంచి 1916 వరకు ఇది బ్రిటిష్ ప్రొటెక్టరేట్, 1916, 1974 మధ్య గిల్బర్ట్ మరియు ఎల్లిస్ ఐలాండ్స్ కాలనీలో భాగంగా ఉంది. 1974లో, స్థానిక నివాసితులు ప్రత్యేక బ్రిటీష్ ఆశ్రిత ప్రాంతంగా ఉండాలని ఓటు వేశారు. 1978లో బ్రిటన్ నుండి విముక్తి పొందిన ఒక చిన్న స్వతంత్ర దేశం, తువాలు దక్షిణ పసిఫిక్ మహాసముద్రంలో తొమ్మిది అటోల్స్లో విస్తరించి ఉంది. 1978లో, తువాలు పూర్తి స్వతంత్ర దేశంగా కామన్వెల్త్లో భాగమైంది. ఈ దేశంలో 11 వేల మంది మాత్రమే నివసిస్తున్నారు. తువాలు జనాభాలో 60% ఉన్న మెయిన్ ఫునాఫుటిలో సగం 2050 నాటికి మునిగిపోతుందని నాసా శాస్త్రవేత్తలు అంచనా వేస్తున్నారు. ఒక నగరం ఇరుకైన భూభాగంలో ఎక్కడ ఉంది.

ప్రపంచవ్యాప్తంగా ఇతర లోతట్టు మరియు ద్వీప దేశాలు ఎదుర్కొంటున్న విస్తృత బెదిరింపులను కూడా సూచిస్తుంది. ఈ ద్వీప దేశాల సున్నితమైన పర్యావరణ వ్యవస్థలు ప్రస్తుతం ముప్పులో ఉన్నాయి, పెరుగుతున్న సముద్ర మట్టాలతో పాటు, తువాలు తుఫానులు మరియు తుఫాను ఉప్పెనలు వంటి మరింత తరచుగా మరియు తీవ్రమైన వాతావరణ సంఘటనల వల్ల ఎక్కువగా దెబ్బతింటుంది. ఈ సంఘటనలు ద్వీపం యొక్క పర్యావరణ వ్యవస్థల యొక్క సున్నితమైన సమతుల్యతను మరింత క్షీణింపజేస్తాయి, దాని నివాసితులకు జీవితాన్ని మరింత ప్రమాదకరంగా మారుస్తాయి.

## ఆవాసాలను ముంచి



పెరుగుతున్న సముద్ర మట్టాలు ఆవాసాలను ముంచి, వాటి సున్నితమైన సమతుల్యతకు భంగం కలిగిస్తున్నందున ప్రత్యేకమైన వృక్షజాలం మరియు జంతుజాలం అపాయంలో ఉన్నాయి. అంతేకాకుండా, పెరుగుతున్న ఉష్ణోగ్రతలు మరియు మార్చబడిన వర్షపాతం నమూనాలు పరిమిత మంచినీటి వనరులపై ఆధారపడిన ద్వీపాలను ప్రభావితం చేస్తాయి, మానవ జనాభా మరియు వ్యవసాయం రెండింటినీ ప్రమాదంలో పడేస్తాయి కాబట్టి నీటి కొరత ఒక క్లిష్టమైన సమస్యగా మారుతుంది. అదనంగా, కోరల్ బ్లీచింగ్, విపరీతమైన వాతావరణ సంఘటనలు మరియు సముద్ర మట్టం పెరుగుదల ఆహార భద్రతపై ప్రభావం చూపుతాయి, వ్యవసాయం మరియు ఆక్వాకల్చర్పై ప్రభావం చూపుతాయి, ఆర్థిక అస్థిరతకు దారితీస్తాయి.

## ఎయిర్ పోర్టు

గతంలో ఎలిస్ దీవులు అని పిలిచేవారు, తువాలుకు సంవత్సరానికి రెండు వేల కంటే ఎక్కువ మంది పర్యాటకులు వస్తున్నారని నివేదికలు చెబుతున్నాయి.హవాయి నుండి ఫిజీకి డైరెక్ట్ ఫ్లైట్ ఉన్నప్పటికీ, చాలా వరకు ఆస్ట్రేలియా నుండి కనెక్టింగ్ విమానాలు ఉన్నాయి. తువాలు సులభంగా చేరుకోలేని దేశం మాత్రమే కాదు, ఇది దేశంలో ఒకే ఒక అంతర్జాతీయ విమానాశ్రయాన్ని కలిగి ఉంది, దీనిని రెండవ ప్రపంచ యుద్ధం సమయంలో యునైటెడ్ స్టేట్స్ నేవీ 1943లో నిర్మించింది మరియు ప్రస్తుతం దీనిని ఫిజీ ఎయిర్వేస్ మాత్రమే ఉపయోగిస్తోంది.

## సముద్ర మట్టం పెరుగుతుండడంతో..

వాతావరణ మార్పుల కారణంగా సముద్రాల్లోని నీటి మట్టం క్రమంగా పెరుగుతోంది. అలా పెరుగుతున్న సముద్ర జలాలు క్రమంగా చిన్న చిన్న ద్వీపాలను కబళిస్తున్నాయి. అలా, సముద్ర జలాల్లోకి క్రమంగా జారుకుంటున్న దేశం తువాలు. మరి కొన్ని సంవత్సరాల్లో ఆ దేశం నామరూపాలు లేకుండా పోతుంది. తువాలులోని తొమ్మిది ద్వీపాలలో రెండు ఇప్పటికే సముద్ర పెరుగుదల మరియు తీర కోతతో మింగడానికి అంచున ఉన్నాయి. తుఫానుల సమయంలో, తూర్పు మరియు పడమర నుండి అలలు ద్వీపాన్ని కొట్టుకుంటాయి, తద్వారా దేశాన్ని 'మింగేయడం' అని స్థానికులు చెబుతారు.అలలు ఏదో ఒక రోజు తమను సముద్రంలో కొట్టుకుపోతాయని భయపడుతున్నారు.

## పసిఫిక్ సముద్రంలో అంతర్భాగం

త్వరలో పసిఫిక్ సముద్రంలో అంతర్భాగమవుతుంది. వాతావరణ మార్పులకు కారణమవుతున్న చర్యలను నియంత్రించడంలో ప్రపంచ దేశాలు విఫలమయ్యాయని, మాటల్లో చూపుతున్న నిబద్ధత చర్యల్లో చూపడం లేదని తువాలు దేశ విదేశాంగ మంత్రి సైమన్ కొఫే విమర్శిస్తున్నారు. వాతావరణ మార్పుల కారణంగా కనుమరుగు కాబోతున్న తమ దేశం గుర్తులను కాపాడుకోవడం కోసం ఇలా బాట పట్టామని వివరించారు. మణి జలాల మధ్య ఇసుక, దట్టమైన కొబ్బరి చెట్లతో కప్పబడి, 80-85ళీ%ఖీ% ఫారన్ హ్యాట్ (27-29ళీసి) నుండి రోజువారీ సగటు ఉష్ణోగ్రతలను ఆస్వాదించడానికి ఉత్కంఠభరితమైన నేపథ్యాన్ని అందిస్తాయి

## చరిత్ర, సంస్కృతి, సంప్రదాయాల కోసం



అయితే, భౌతికంగా దేశం కనుమరుగైనా, దేశ భౌగోళికత, చరిత్ర, సంస్కృతి, సంప్రదాయాలు కనుమరుగు కాకూడదని తువాలు ప్రభుత్వం నిర్ణయించింది. అందుకోసం సాంకేతికతను ఉపయోగించుకోవాలనుకుంది. మెటావర్స్ లో దేశ ప్రతిబింబాన్ని డిజిటల్ వర్షన్ లో రూపొందించడం ప్రారంభించింది. అలా, తొలి డిజిటల్ కంట్రీగా అవతరించనుంది. దేశంలోని భౌగోళిక కేంద్రాలు, ప్రముఖ నిర్మాణాలు, ఇతర పర్యాటక కేంద్రాలను డిజిటలైజ్ చేసింది. అంటే మనం మన ఇంట్లోనే కూర్చుని, ఆ దేశంలో వర్చువల్ రియాలిటీ ద్వారా పర్యటించవచ్చు.



## టెస్ట్ జట్టుకు కోచ్ మార్పు ప్రచారం నిజం కాకపోవచ్చు..: ఆకాశ్ చోప్రా



ఆస్ట్రేలియా పర్యటనలో భారత జట్టు విఫలమైతే బీసీసీఐ జట్టుకు ఫార్మాట్లను బట్టి కోచ్లను నియమిస్తుందనే ప్రచారం జోరందుకొంది. దీనిపై మాజీ క్రికెటర్ ఆకాశ్ చోప్రా స్పందించాడు. అతడు తన యూట్యూబ్ ఛానెల్లో మాట్లాడుతూ బోర్డర్–గావస్కర్ ట్రోఫీలో భారత్ జట్టు విఫలమైతే కోచ్గా గౌతం గంభీర్ను మార్చేస్తారని ప్రచారం జరుగుతోంది. అది పూర్తిగా పుకారే అని నేను అనుకొంటున్నాను. ఫార్మాట్ల ఆధారంగా కోచ్లను నియమిస్తారని చెప్పడం తొందరపాటే అవుతుంది. తప్పుడు ఉద్దేశాలతోనే ఇలాంటి ప్రచారాలు చేపడతారు. గంభీర్ హెడ్కోచ్గా ఇప్పుడే బాధ్యతలు చేపట్టాడు. అలాంటప్పుడు ఆటగాళ్లు బాగా ఆడకపోతే కోచ్ తొలగించడం అనే జరగదు. అది పద్ధతి కాదు.
గంభీర్ అడిగినవి మొత్తం బీసీసీఐ సమకూర్చించింది. గతంలో అతడే జట్టుకు భారతీయ కోచ్లు ఉండాలని చెప్పాడు. కానీ, తాను మాత్రం రేయాన్, మోర్కెల్ను అడిగాడు. యాజమాన్యం అంగీకరించింది. శ్రీలంక సిరీస్కు సీనియర్లను అడిగాడు.. బీసీసీఐ ఓకే అంది. పిచ్ల తయారీలో కూడా స్వేచ్ఛను ఇచ్చింది. ఇంత జరిగాక గంభీర్ కచ్చితంగా ఫలితాలకు బాధ్యత తీసుకోవాల్సి ఉంటుంది అని పేర్కొన్నాడు.
ఇటీవల న్యూజిలాండ్తో టెస్ట్ సిరీస్ను భారత్ ఓడిపోయింది. దీంతో గౌతం గంభీర్పై విమర్శలు వెల్లువెత్తాయి. తాజా ఓ హిందీ పత్రిక బోర్డర్–గావస్కర్ ట్రోఫీలో భారత్ ఓటమి పాలైతే.. గంభీర్ను టెస్ట్ జట్టు కోచ్గా తొలగిస్తారని పేర్కొంది. ప్రస్తుత నేషనల్ క్రికెట్ అకాడమీ హెడ్ వీవీఎస్ లక్ష్మణ్కు ఆ బాధ్యతలు అప్పగిస్తారని పేర్కొంది. ప్రస్తుతం అతడు దక్షిణాఫ్రికా పర్యటనలో ఉన్న టీ20 జట్టుకు స్టాండ్ ఇన్ కోచ్గా వ్యవహరిస్తున్నాడు.

# రద్దు దిశగా ఛాంపియన్స్ ట్రోఫీ?




ఛాంపియన్స్ ట్రోఫీ కోసం భారత జట్టు పాకిస్థాన్ వెళ్లబోదని బీసీసీఐ స్పష్టం చేసింది. భారత జట్టును పాకిస్థాన్కు పంపవద్దని భారత జట్టుకు సూచించామని, అందుకే భారత జట్టు పాకిస్థాన్లో ఛాంపియన్స్ ట్రోఫీ ఆడబోదని బీసీసీఐ ఐసీసీకి రాసిన లేఖలో పేర్కొంది. దీంతో ఛాంపియన్స్ ట్రోఫీ ఆతిథ్య హక్కు ఉన్న పాకిస్థాన్ క్రికెట్ బోర్డు చిక్కుల్లో పడింది. ఎందుకంటే, భారత జట్టు టోర్నీ నుంచి నిష్క్రమిస్తే పీసీబీ, ఐసీసీలకు భారీ నష్టం తప్పదు. అందువల్ల, కి ప్రత్యామ్నాయ ఎంపికలను ముందుకు తీసుకురావాలని పాకిస్తాన్ క్రికెట్ బోర్డుని ఆదేశించవచ్చు. దీని ప్రకారం పీసీబీ ముందున్న ఆప్షన్లను ఓసారి పరిశీలిద్దాం..
హైబ్రిడ్ మోడల్: భారత జట్టు పాకిస్థాన్కు వెళ్లకపోతే, ఛాంపియన్స్ ట్రోఫీని హైబ్రిడ్ మోడల్లో నిర్వహించవచ్చు. ఇక్కడ భారత్ మ్యాచ్లు శ్రీలంక లేదా యూఏఈలో జరుగుతాయి. మిగతా మ్యాచ్లన్నీ పాకిస్థాన్లోనే జరుగుతాయి. భారత జట్టు ఫైనల్కు చేరితే ఫైనల్ కూడా శ్రీలంక లేదా యూఏఈలో జరుగుతుంది.
కమ్ అండ్ గో ఆప్షన్: పాకిస్థాన్ క్రికెట్ బోర్డు ముందు ఉన్న రెండో ఆప్షన్ కమ్ అండ్ గో. అంటే టీమ్ ఇండియా ప్రతి మ్యాచ్ కు పాకిస్థాన్ వెళ్లి మ్యాచ్ ముగిసిన తర్వాత తిరిగి భారత్ కు వచ్చే అవకాశం.
ఇందుకోసం లాహోర్లోని గడ్డాఫీ స్టేడియంలో భారత జట్టు మ్యాచ్లు నిర్వహించనున్నట్లు పాకిస్థాన్ క్రికెట్ బోర్డు ఇప్పటికే ప్రకటించింది. ఎందుకంటే లాహోర్ నగరం భారత సరిహద్దుకు దగ్గరగా ఉంటుంది.
ముఖ్యంగా పంజాబ్లోని చండీగఢ్, లాహోర్ మధ్య దూరం కేవలం 246 కిలోమీటర్లు మాత్రమే. లాహోర్, చండీగఢ్ నగరాల్లో కూడా విమానాశ్రయాలు ఉన్నాయి. అందుకే, లాహోర్లో భారత్ మ్యాచ్లను నిర్వహించాలని పాకిస్థాన్ క్రికెట్ బోర్డు నిర్ణయించింది. పిసిబి ప్రకారం, భారత జట్టు తన మ్యాచ్ల కోసం నేరుగా లాహోర్ చేరుకోవచ్చు. మ్యాచ్ తర్వాత చండీగఢ్ లేదా ఢిల్లీకి తిరిగి వెళ్లవచ్చు. భారత్కు మినహాయింపు
ఛాంపియన్స్ ట్రోఫీ నుంచి భారత జట్టును మినహాయించడం పాకిస్థాన్ క్రికెట్ బోర్డు ముందున్న మూడో ఎంపిక. టీమ్ ఇండియాను టోర్నీ నుంచి తప్పించి మరో జట్టును అనుమతించే అవకాశం కూడా పీసీబీకి ఉంది.
అయితే, ఇలాంటి కఠిన నిర్ణయం తీసుకుంటే పాకిస్థాన్ క్రికెట్ బోర్డుకు లాభం కంటే నష్టమే ఎక్కువ. అలాగే, పాకిస్థాన్ క్రికెట్ బోర్డు తీసుకున్న ఈ నిర్ణయంతో ఐసీసీ విభేదించవచ్చు. ఎందుకంటే జై షా ఐసీసీ అధ్యక్షుడిగా ఉన్నాడు.
అందువల్ల భారత జట్టు లేకుండా ఛాంపియన్స్ ట్రోఫీని నిర్వహించడం అసాధ్యమని చెప్పవచ్చు. ప్రస్తుతం, ఛాంపియన్స్ ట్రోఫీకి ఆతిథ్యం ఇవ్వడానికి పాకిస్తాన్ క్రికెట్ బోర్డు ముందు మూడు ఎంపికలు ఉన్నాయి.
దేనిని ఎంచుకుంటుంది అనేది ఆసక్తికరంగా ఉంది.

## ఆస్ట్రేలియాకు రోహిత్.. తొలి టెస్టు ఆడతాడా?



దిల్లీ: బోర్డర్– గావస్కర్ సిరీస్లో భాగంగా ఆస్ట్రేలియాతో తొలి టెస్టుకు వ్యక్తిగత కారణాల వల్ల టీమ్ఇండియా కెప్టెన్ రోహిత్ దూరమవుతున్నాడనే ఊహాగానాలు వచ్చిన సంగతి తెలిసిందే. అతని భార్య రితిక ప్రసవానికి దగ్గరగా ఉండటంతో రోహిత్ ఈ నిర్ణయం తీసుకున్నాడనే ప్రచారం సాగింది. కానీ తన నిర్ణయాన్ని రోహిత్ మార్చుకున్నట్లు తెలుస్తోంది. భారత తొలి దఫా జట్టుతోనే అతను ఆస్ట్రేలియా వెళ్లబోతున్నాడని సమాచారం.
ఆదివారం భారత ఆటగాళ్ల తొలి బృందం ఇక్కడి నుంచి బయల్దేరనుంది. సోమవారం మిగతా ఆటగాళ్లు వెళ్తారు. ఆసీస్కు రోహిత్ వెళ్లనున్నప్పటికీ ఈ నెల 22న పెర్త్లో ఆరంభమయ్యే టెస్టు ఆడటంపై మాత్రం సందిగ్ధత కొనసాగుతోంది. మ్యాచ్ ఆరంభమయ్యే సమయానికి అతను తిరిగి స్వదేశం వస్తాడని అంటున్నారు. రోహిత్ జట్టుతో కలిసి వెళ్తున్నాడు కానీ తొలి టెస్టులో ఆడటంపై సందేహాలున్నాయి. ఏం జరుగుతుందో చూడాలి. అందుబాటులో ఉండాలా లేదా అనేది పూర్తిగా వ్యక్తిగత విషయం అని బీసీసీఐ వర్గాలు తెలిపాయి. ఆసీస్తో తొలి టెస్టులో ఆడే విషయంపై స్పష్టత ఇవ్వలేనని న్యూజిలాండ్తో సిరీస్ తర్వాత రోహిత్ పేర్కొన్నాడు.

### విండీస్పై సెంచరీ.. టీ20 క్రికెట్లో

## ఫిల్ సాల్ట్ అరుదైన ఫీట్



ఇంగ్లండ్ బ్యాటర్ ఫిల్ సాల్ట్ అద్భుత శతకంతో వెస్టిండీస్పై మెరిశాడు. 53 బంతుల్లోనే సెంచరీ సాధించి ఇంగ్లండ్ను గెలిపించాడు. తొలుత బ్యాటింగ్ చేసిన విండీస్ 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 182 పరుగులు చేసింది. అనంతరం లక్ష్య ఛేదనలో ఇంగ్లండ్ కేవలం రెండు వికెట్లను మాత్రమే కోల్పోయి 16.5 ఓవర్లలో విజయం సాధించింది. ఓపెనర్ విల్ జాక్స్ (17)తో కలిసి తొలి వికెట్కు ఫిల్ సాల్ట్ (103★: 54 బంతుల్లో 9 ఫోర్లు, 6 సిక్సు) 73 పరుగులు జోడించాడు. అయితే, జాక్స్తోపాటు కెప్టెన్ జోస్ బట్లర్ (0) వెనువెంటనే ఔట్ చేయడం మినహా విండీస్కు మరే సంతోషం దక్కలేదు. జాకబ్ బెతెల్ (58★)తో కలిసి మూడో వికెట్కు 107 పరుగులు జోడించిన సాల్ట్ ఇంగ్లండ్ను విజయతీరాలకు చేర్చాడు. దీంతో ఐదు టీ20ల సిరీస్లో ఇంగ్లండ్ 1–0 ఆధిక్యంలోకి దూసుకెళ్లింది.

కెరీర్లో మూడో శతకం..

టీ20 కెరీర్లో ఫిల్ సాల్ట్ మూడో సెంచరీ బాదాడు. అయితే, ఈ మూడు సెంచరీలూ వెస్టిండీస్పైనే చేయడం విశేషం. ఇలా పొట్టి ఫార్మాట్లో అన్ని సెంచరీలను ఒకే జట్టుపై సాధించిన ఏకైక బ్యాటర్గా నిలిచాడు. ఇప్పటి వరకు 34 అంతర్జాతీయ టీ20 మ్యాచ్లే ఆడిన సాల్ట్ మూడు సెంచరీలు, మూడు హాఫ్ సెంచరీలు సాధించాడు. అతడి అత్యధిక వ్యక్తిగత స్కోరు 119 పరుగులు. వరుసగా రెండు మ్యాచుల్లోనూ సెంచరీలు సాధించిన బ్యాటర్ల జాబితాలోనూ ఉన్నాడు. విండీస్పై 2023 డిసెంబర్ 16, డిసెంబర్ 19న జరిగిన రెండు టీ20ల్లో సెంచరీలు చేశాడు. ఆస్ట్రేలియా ఆటగాడు గ్లెన్ మాక్స్వెల్ (భారత్పై), విండీస్ బ్యాటర్ ఇవిన్ లూయిస్ (భారత్పై), యూఏఈ ప్లేయర్ మహ్మద్ వసీమ్ (ఐర్లాండ్పై), సెర్బియా ఆటగాడు లెస్లీ డన్బార్ (బల్గేరియాపై) ఒకే జట్టుపై రెండేసి శతకాలు సాధించారు.

ఐపీఎల్ వేలంలో కాసుల పంటే..!

ఐపీఎల్లో కోల్కతాకు ప్రాతినిధ్యం వహించిన ఫిల్సాల్ట్ దూకుడుగా ఆడేవాడు. సునీల్ నరైన్తో కలిసి శుభారంభాలు ఇచ్చాడు. తాజా రిటెన్షన్ లిస్ట్లో అతడికి చోటు దక్కలేదు. దీంతో మెగా వేలంలోకి వచ్చేశాడు. మరో రెండు వారాల్లో వేలం జరగనుంది. ఈ క్రమంలో విండీస్పై అదరగొట్టిన సాల్ట్కు భారీ ధర దక్కడం ఖాయమనే వార్తలు వస్తున్నాయి. అతడిని మళ్లీ సొంతం చేసుకొనేందుకు కేకేఆర్ ప్రయత్నించినా ఆశ్చర్యపోనక్కర్లేదు.

## కోహ్లితో బ్యాటింగ్ చేయాలనుంది..

### నవీనుల్ హక్ ఆసక్తికర వ్యాఖ్యలు



భారత మాజీ కెప్టెన్ విరాట్ కోహ్లి, అఫ్గానిస్థాన్ బౌలర్ నవీనుల్ హక్ మధ్య జరిగిన వాగ్వాదం ఐపీఎల్లో అత్యంత వివాదాస్పదంగా మారిన సంగతి తెలిసిందే. ముంబయితో జరిగిన మ్యాచ్లో విరాట్ తక్కువ స్కోరుకే ఔటైనప్పుడు నవీనుల్ హక్ మ్యాంగో పోస్టు పెట్టాడు. అది కూడా విరాట్ అభిమానుల్లో ఆగ్రహం తెప్పించింది. అయితే, గత వన్డే ప్రపంచ కప్ సమయంలో వారిద్దరూ కలిసి మాట్లాడుకుంటున్న వీడియోలు వైరల్గా మారాయి. తమ మధ్య జరిగిన ఘటనకు అక్కడితో ఫుల్స్టాప్ పెట్టినట్లైంది. ఇప్పుడు మరోసారి నవీనుల్ హక్ వార్తల్లో నిలిచాడు. లఖ్నవూ రిటైన్ జాబితాలో అతడికి చోటు దక్కలేదు. దీంతో మెగా వేలంలో తన పేరును నమోదు చేసుకున్నాడు. ఒకవేళ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు తీసుకుంటే.. వెళ్తావా? లేదా? అనే ప్రశ్నలు నవీనుల్ హక్కు ఎదురయ్యాయి. కోహ్లితో బ్యాటింగ్ లేదా బౌలింగ్ చేయాలనుందా? అనే ప్రశ్నకూ సమాధానం ఇచ్చాడు. నేను కోహ్లికి బౌలింగ్ చేశా. ఇక అతడితో కలిసి బ్యాటింగ్ చేయడాన్ని ఎంచుకుంటా అని వెల్లడించాడు. దీంతో కోహ్లితో తనకెలాంటి సమస్యలు లేవని చెప్పకనే చెప్పాడు. మరి ఆర్సీబీ నవీనుల్ హక్ను వేలంలో తీసుకుంటుందో ? లేదో చూడాలి. నవంబర్ 24, 25 తేదీల్లో మెగా వేలం జరగనుంది. అఫ్గానిస్థాన్కు చెందిన 29 మంది ప్లేయర్లు మెగా వేలంలో తమ పేర్లను నమోదు చేసుకున్నారు.

## రోహిత్ గైర్హాజరు.. ఓపెనింగ్ విషయంలో బీసీసీఐకి కంగారే..



ఆస్ట్రేలియా పర్యటనకు భారత జట్టును బీసీసీఐ ప్రకటించిన సంగతి తెలిసిందే. తొలి టెస్టులో కెప్టెన్ రోహిత్ శర్మ ఆడటంపై అనుమానాలు ఉన్నాయి. అతడి గైర్హాజరీలో ఓపెనర్గా ఆడించాలనే ఉద్దేశంతో అభిమన్యు ఈశ్వరన్ను ఎంపిక చేసింది. అదే సమయంలో ఫామ్తో ఇబ్బంది పడుతున్న కేఎల్ రాహుల్ను ముందుగానే ఆస్ట్రేలియాకు పంపింది. అతడితోపాటు ధ్రువ్ జురెల్ను కూడా ఆసీస్ తో మ్యాచ్లో ఆడించారు. కేఎల్ ఘోరంగా విఫలం కాగా.. ధ్రువ్ మాత్రం హాఫ్ సెంచరీలతో అలరించాడు. దీంతో తుది జట్టులోకి అతడిని తీసుకోవాలని మాజీలు సూచించారు. తాజాగా మాజీ క్రికెటర్ సంజయ్ మంజ్రేకర్ కీలక వ్యాఖ్యలు చేశాడు. న్యూజిలాండ్తో సిరీస్లో పెద్దగా రాణించని కేఎల్పై నమ్మకం ఉంచడంపైనా స్పందించాడు. ఓపెనర్గా కేఎల్ను పంపించాలనే ఉద్దేశం బీసీసీఐకి ఉన్నట్లు తెలుస్తోందని వ్యాఖ్యానించాడు. భారత్ కంగారు పడుతోందనిపిస్తోంది. న్యూజిలాండ్తో టెస్టు సిరీస్ ఫలితంతో షాక్కు గురైంది. తమ ప్రణాళికలు బెడిసికొట్టాయి. వచ్చే సిరీస్ అత్యంత కీలకం. ఇప్పటి వరకు నష్టపోయిన దానితో పోలిస్తే కొత్తగా కోల్పోయేదేమీ ఉండదు. ఇక నుంచి ప్రతి మ్యాచ్లో దూకుడు ప్రదర్శించాలి. బీసీసీఐ సెలక్షన్ మాత్రం అందుకు తగినట్లుగా అనిపించడం లేదు. విఫలమై ఇబ్బంది పడుతున్న కేఎల్ రాహుల్ కు ఇంకా అవకాశాలు ఇస్తూనే ఉంది. అందుకోసం అతడిని ముందుగానే ఆసీస్కు పంపింది. అక్కడా గొప్ప ప్రదర్శన చేయలేదు. అద్భుతంగా ఆడుతూ.. దురదృష్టవశాత్తూ ఔటైన వారికి మద్దతుగా నిలవడంలో తప్పులేదు. కానీ, కేఎల్ విషయంలో ఏం జరుగుతుందో తెలియడం లేదు. అతడిని తుది జట్టులో ఉంచేందుకు సెలక్టర్లు, మేనేజ్మెంట్ తంటాలు పడుతున్నట్లుగా అనిపిస్తోంది. దేశవాళీ క్రికెట్లో అభిమన్యు ఈశ్వరన్ అదరగొట్టాడు. అతడు కూడా ఆసీస్ తో అనధికారిక టెస్టులు ఆడాడు. కానీ, పెద్దగా రాణించలేదు. దీంతో కేఎల్ను కూడా రెండో అనధికారిక టెస్టులో ఆడించారు. ఓపెనర్గా పంపించారు. అతడూ విఫలమై నిరాశపరిచాడు. రోహిత్ శర్మ ఆసీస్తో తొలి టెస్టుకు అందుబాటులో ఉండే అవకాశాలు తక్కువ. తొలుత అభిమన్యును ఆడిస్తారని భావించారు. ఇప్పుడు కేఎల్ను చూశాక.. అతడికే అవకాశం ఇస్తారనిపిస్తోంది. సెలక్టర్లను అభిమన్యు మెప్పించలేదనిపిస్తోంది. కేఎల్ రాహుల్ను చూస్తే అదృష్టం అతడికి ఎక్కువ. వరుసగా విఫలమవుతూ వస్తున్నప్పటికీ జట్టులో చోటు దక్కుతూనే ఉంది. అతడి టెస్టు సగటు 33కి పడిపోయింది. ఆస్ట్రేలియాతో గతంలో సెంచరీ చేసిన అనుభవం కేఎల్ సొంతం. అందుకే, అతడిని ఎంపిక చేసినట్లు ఉన్నారు. కానీ, యశస్వి జైస్వాల్తో అభిమన్యునే ఓపెనర్గా పంపించాలి. అతడే సరైన వ్యక్తి అని భావిస్తున్నా అని మంజ్రేకర్ తెలిపాడు.

### మెగా వేలంలో రిషభ్ పంత్..

## తుది నిర్ణయం ఆ ముగ్గురిదే



ఐపీఎల్ వేలంలో అందరి దృష్టి రిషభ్ పంత్పైనే ఉంది. అత్యధిక ధర అతడికే దక్కుతుందని ఊహాగానాలు వస్తున్నాయి. పంజాబ్, సీఎస్కే, ఆర్సీబీ జట్లు అతడిని తీసుకోవడానికి భారీ మొత్తం వెచ్చించేందుకు సిద్ధంగా ఉన్నాయని తెలుస్తోంది. దిల్లీ కెప్టెన్గా బాధ్యతలు నిర్వర్తించిన పంత్ను ఆ జట్టు ఇటీవల రిటైన్ చేసుకోలేదు. దీంతో మెగా వేలంలో తన పేరును నమోదు చేసుకున్నాడు. ఇటీవల టీ20 ప్రపంచ కప్లో అద్భుత ఆటతీరు ప్రదర్శించిన అతడు.. టెస్టు సిరీసుల్లోనూ మెరుగ్గా రాణించాడు. ఈ క్రమంలో పంత్ను సీఎస్కే తీసుకుంటుందనే వార్తలపై ఆ ఫ్రాంచైజీ సీఈవో కాశీ విశ్వనాథన్ స్పందించారు. మాజీ క్రికెటర్ అంబటి రాయుడుతో జరిగిన సంభాషణలో ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. రిషభ్ పంత్ అద్భుతమైన ఆటగాడు. అందులో ఎలాంటి సందేహం లేదు. ఈసారి మెగా వేలంలోకి వచ్చాడు. మా ఫ్రాంచైజీ అతడిని తీసుకుంటుందా? లేదా? అనేది ఇప్పుడే చెప్పలేను. ఈ విషయాన్ని కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్తోపాటు ధోనీ కోచ్ స్టీఫెన్ ఫ్లెమింగ్తో కూడా చర్చించాం. పంత్ను తీసుకోవాలంటే వీరే తుది నిర్ణయం తీసుకోవాలి. గత కొన్నేళ్లుగా సీఎస్కే నిలకడైన ఆటతీరు ప్రదర్శించడానికి ప్రధాన కారణం జట్టులోని సభ్యులే. వచ్చే ఏడాది కూడా అత్యుత్తమ టీమ్తోనే బరిలోకి దిగుతాం. ఇప్పటికే రిటెన్షన్పై సులువుగానే నిర్ణయం తీసుకున్నాం. రుతురాజ్, జడేజా, ధోనీ, దూబె, మతీశా పతిరన.. మా జట్టు విజయాల్లో కీలక పాత్ర పోషించారు. మిగిలిన ఆటగాళ్లు కూడా బాగా రాణించారు. వారిలో కొందరినైనా మళ్లీ దక్కించుకుంటాం. టాప్ క్రికెటర్లను రిటైన్ చేసుకోవడం వల్ల మా పర్సులో ఎక్కువ మొత్తం లేదని తెలుసు. మిగిలిన క్రికెటర్లతో టీమ్ను ఏర్పాటు చేసేందుకు ఉన్న సొమ్మునే వినియోగించాల్సి ఉంది. భారత్లోని అత్యుత్తమ ప్లేయర్లను తీసుకుంటాం. వేలం కాబట్టి వారిని దక్కించుకుంటామో లేదో ఇప్పుడే చెప్పలేం అని విశ్వనాథన్ వెల్లడించారు.

# విజయం సాధించే వరకు ప్రయత్నం ఆపకూడదు



### ● రోలర్ స్కేటింగ్ చాంపియన్ కావ్య షా ● అంబిటస్ కిండర్ వరల్డ్ లో క్రీడా వార్షికోత్సవం ముఖ్య అతిథిగా హాజరు

హైదరాబాద్ : గచ్చిబౌలిలోని అంబిటస్ కిండర్ వరల్డ్ యొక్క ప్రతిష్టాత్మక వార్షిక క్రీడా ఉత్సవం అంబిలీప్ ను అంబిటస్ స్కూల్ యాజమాన్యం ఘనంగా నిర్వహించింది. కేంబ్రిడ్జ్ ఎర్లీ లెర్నింగ్ సెంటర్ చిన్నారుల కోసం ప్రత్యేకంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో పిల్లల కినెస్తెటిక స్కిల్స్, సమన్వయం, సహకారం మరియు క్రీడాస్ఫూర్తి విందుగా ప్రస్ఫుటం అయ్యాయి. తల్లిదండ్రుల ఆనందానికి కారణమయ్యాయి.
ఈ ఉత్సవానికి ముఖ్య అతిథిగా రోలర్ స్కేటింగ్ చాంపియన్ కావ్య షా హాజరయ్యారు. విజయం సాధించేవరకు ప్రయత్నించాలనే ప్రేరణాత్మక సందేశం అందించారు. గౌరవ అతిథిగా హాజరైన స్టార్ లైట్ వెల్నెస్ సెంటర్ వ్యవస్థాపకురాలు అన్జలి డాంగే పోషణ మరియు సంపూర్ణ ఆరోగ్యం పై దృష్టి పెట్టాలనీ సూచించారు. పిల్లలపై ఒత్తిడి లేకుండా వారిని ఉత్సాహపరిచేందుకు తల్లిదండ్రులను ప్రేరేపించారు.
పోంపోమ్స్ మరియు హులాహూప్స్ తో పిల్లలు నిర్వహించిన క్రీడలతో ఈ కార్యక్రమం ప్రారంభమైంది. ఆ తర్వాత వారు ప్రదర్శించిన జిమ్నాస్టిక్స్ కసరత్తులు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. థీమ్ ఆధారిత పరికరాలతో నిర్వహించిన రేసులు, ఆరోగ్యకరమైన శరీరం, మనస్సు యొక్క ప్రాముఖ్యతను ప్రతిబింబించాయి. మెడల్స్, సర్టిఫికెట్స్ అందుకుంటూ సంతోషంతో తమ విజయాలను జరుపుకున్న చిన్నారులు, నిజమైన క్రీడాకారులుగా వెలుగొందారు.



# ఏడు మేజర్ సిటీస్‌లో ఇండియన్ ఫిల్మ్ పుష్ప-2



ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా సినీ ప్రేమికులు ఎదురుచూస్తున్న ఇండియన్ ఫిల్మ్ 'పుష్ప-2 ది రూల్'. ఐకాన్ స్టార్ అల్లుఅర్జున్- బ్రిలియంట్ డైరెక్టర్ సుకుమార్ దర్శకత్వంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా రూపొందుతున్న ఈ పాన్ ఇండియా చిత్రాన్ని సుకుమార్ రైటింగ్స్ అసోసియేషన్‌తో మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ నిర్మిస్తోంది. ఈ చిత్రాన్ని ప్రపంచ వ్యాప్తంగా 12 వేల స్క్రీన్స్‌లో అత్యంత భారీ ఎత్తున విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు నిర్మాతలు నవీన్ ఎర్నేని, యలమంచిలి రవిశంకర్. డిసెంబరు5న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇప్పటికే ఈ చిత్రం యూఎస్‌లో అడ్వాన్స్ బుకింగ్స్‌లో సరికొత్త రికార్డులను నెలకొల్పుతుంది. అయితే ఈ చిత్రం ప్రమోషనల్ ఈవెంట్స్ కోసం భారతదేశంలోని సినీ ప్రేమికులు, ఐకాన్ స్టార్ అభిమానులు ఎదురుచూస్తున్నారు. అయితే ఈ చిత్రం ప్రమోషనల్ ఈవెంట్స్‌ను ఇండియాలోని ఏడు మేజర్ సిటీస్‌లో నిర్వహించబోతున్నట్లుగా మేకర్స్ అఫీషియల్‌గా విడుదల చేసిన ఓ వీడియో ద్వారా తెలియజేశారు. ప్రస్తుతం ఒకవైపు చివరి దశలో వున్న చిత్రీకరణతో పాటు మరో వైపు నిర్మాణానంతర పనులను ఈ చిత్రం జరుపుకుంటోంది.

# "క" టీమ్‌ను అభినందించిన మెగాస్టార్



యంగ్ హీరో కిరణ్ అబ్బవరం లెటెస్ట్ మూవీ "క" బాక్సాఫీస్ వద్ద సెన్సేషన్ క్రియేట్ చేస్తోంది. దీపావళి విన్నర్‌గా నిలిచిన ఈ సినిమాకు మెగాస్టార్ చిరంజీవి అభినందనలు అందించారు. క సినిమాను చూసిన మెగాస్టార్ మూవీ టీమ్ కు తన బ్లెస్సింగ్స్ ఇచ్చారు. ఈ సంద ర్భంగా చిరంజీవికి తమ కృతజ్ఞతలు తెలి పారు క సినిమా టీమ్. "క" సినిమాలో తన్వీరామ్, నయన్ సారిక హీరోయిన్స్‌గా నటించారు. దర్శకద్వయం సుజీత్, సందీప్ ఈ సినిమాను రూపొందించారు. "క" సిని మాను శ్రీమతి చింతా వరలక్ష్మి సమర్పణలో శ్రీచక్రాస్ ఎంటర్ టైన్ మెంట్స్ తో బ్యానర్ పై చింతా గోపాలకృష్ణ రెడ్డి భారీ ప్రొడక్షన్ వ్యాల్యూస్‌తో నిర్మించారు. తెలుగులో ప్రొడ్యూసర్ వంశీ నందిపాటి రిలీజ్ చేశారు. ఆడియెన్స్ నుంచి సూపర్బ్ రెస్పా న్స్‌తో "క" సినిమా దిగ్విజయంగా రెండో వారంలోకి అడుగుపెట్టింది.

# 'పుష్ప-2 ది రూల్' లో మాసివ్ సాంగ్

శ్రీలీల డ్యాన్సుల్లో తనదైన స్టయిల్, తనకంటూ ఓ పత్యేక మార్క్ క్రియేట్ చేసుకుని, నటనలో జాతీయ స్థాయిలో ఉత్తమ నటనతో పాటు డ్యాన్సింగ్‌లో కూడా వన్ ఆఫ్ ద ఫైనెస్ట్ ఇండియన్ డ్యాన్సర్‌గా ఉన్న ఐకాన్‌స్టార్ అల్లు అర్జున్‌తో.. డ్యాన్సింగ్ క్వీన్ శ్రీలీల జతకడుతోంది.. ఈ ఇద్దరి కాంబినేషన్‌లో ఇండియన్ ఫిల్మ్ పుష్ప-2 ది రూల్ చిత్రంలో ఐకాన్ స్టార్ అల్లు అర్జున్, కథానాయిక శ్రీలీలపై ఓ స్పెషల్ మాసివ్ కిస్సిక్ సాంగ్‌ను చిత్రీకరిస్తున్నారు. దీనికి సంబంధించిన పోస్టర్‌ను మేకర్స్ అధికారికంగా విడుదల చేశారు. ఐకాన్ స్టార్ కథానాయకుడిగా నటిస్తున్న ఈ చిత్రానికి బ్రిలియంట్ డైరెక్టర్ సుకుమార్ దర్శకుడు. సుకుమార్ రైటింగ్స్ అసోసియేషన్‌తో మైత్రీ మూవీ మేకర్స్ పతాకంపై నవీన్ ఎర్నేని, యలమంచిలి రవిశంకర్ ఈ ప్రెస్టేజియస్ ఇండియన్ ప్రాజెక్ట్‌ను అత్యంత ప్రతిష్టాత్మ కంగా నిర్మిస్తున్నారు. డిసెంబర్ 5న ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రానున్న ఈ చిత్రంపై అంచానాలు తారాస్థాయిలో వున్నాయి. సినిమాలో కంటెంట్ కూడా అంతకు మించి అస్సలు తగ్గేదేలా అనే విధంగా వుండబోతుంది. ఇక పుష్ప ది రైజ్ చిత్రంలో ఐకాన్ స్టార్ అల్లు అర్జున్- సమంతలపై చిత్రీకరించిన ఊ అంటావా మామా ఊఊ అంటావా సాంగ్ జాతీయ స్థాయిలో ఎంత పాపులర్ అయ్యిందో తెలిసిందే. ఇప్పుడు తాజాగా పుష్ప-2 దిరూ ల్‌లో చిత్రీకరిస్తున్న ఈ మాసివ్ నెంబర్ దానికి మించి ఉండబోతుంది. ఈ మాసివ్ కిస్సిక్ సాంగ్‌లో ఐకాన్ స్టార్ సూపర్భ్ డ్యాన్స్, ఆయన స్వాగ్ ఆయన అభిమానులను, ప్రేక్షకులను ఉర్రూతలూగించబోతున్నాయి.



# కుబేర రష్మిక న్యూ పోస్టర్

సూపర్ స్టార్ ధనుష్, కింగ్ నాగార్జున, నేషనల్ అవార్డ్-విన్నింగ్ డైరెక్టర్ శేఖర్ కమ్ముల హైలీ యాంటిసిపేటెడ్ పాన్-ఇండియన్ మూవీ కుబేర. ఈ క్రేజీ ఎంటర్‌టైనర్‌లో రష్మిక మందన్న కూడా కీలక పాత్రలో నటిస్తోంది. మూడు పాత్రలు వేర్వేరు వీడియోలు, పోస్టర్ల ద్వారా పరిచయం చేశారు. ధనుష్, నాగార్జున, రష్మిక మందన్న క్యారెక్టర్ బ్యాక్ డ్రాప్స్ ని క్రియేటివ్ గా ప్రజెంట్ చేసిన దీపావళి స్పెషల్ పోస్టర్ కు ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది.
శేఖర్ కమ్ముల 'కుబేర'లో రష్మిక సరికొత్త స్పార్క్‌ని చూడటానికి గెట్ రెడీ, ఈ కొత్త పోస్టర్ ముంబై మహాసముద్రం బ్యాక్ డ్రాప్ లో అందమైన చిరునవ్వుతో రష్మిక కనిపించారు. సింపుల్ అండ్ గ్రౌండెడ్ లైఫ్ గడుపుతుందని ఆమె లుక్ సూచిస్తుంది. ప్రతి పోస్టర్ ఆసక్తిని రేకెత్తిస్తోంది. ఈ నెల 15 న ఫస్ట్ గ్లింప్స్ రిలీజ్ కానుంది.



# సమ్మర్‌ని లాక్ చేస్తోన్న హీరోలు






కొత్త సినిమాల రిలీజ్ విషయంలో ఇప్పటికే నవంబర్, డిసెంబర్ లాక్ అయ్యాయి. తదుపరి వచ్చేది పెద్ద పండుగ సంక్రాంతి. ఆ డేట్లు కూడా లాక్ అయిపోయాయి. కొత్తగా ఇప్పుడు రిలీజ్ లు ప్రకటించే అవకాశం లేదు. మళ్లీ సీజన్ ఎప్పుడు అంటే? దూసుకొచ్చేది వేసవి. ఎండలు దంచి కొట్టే సీజన్...స్టూడెంట్లకు ఓ రెండు నెలలు సెలవులు కూడా దొరికే సీజన్ కూడా అదే. దీంతో సమ్మర్ ఆరంభంలోనే స్టార్ హీరోలు డేట్లు లాక్ చేసుకుంటున్నారు. ఇప్పటికే పాన్ ఇండియా స్టార్ యశ్ ఏప్రిల్ 10 వతేదీని లాక్ చేసాడు. యశ్ హీరోగా నటిస్తోన్న టాక్సిక్ చిత్రాన్ని ఆ రోజున రిలీజ్ చేయడానికి మేకర్స్ రెడీ అవుతున్నారు. అలాగే మరో పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ నటిస్తోన్న రాజాసాబ్ ని కూడా అదే రోజున రిలీజ్ చేస్తున్నారు. ఇప్పటికే రిలీజ్ బాగా ఆలస్యమైన నేపథ్యంలో ఎట్టి పరిస్థితుల్లో ఆ రోజున ప్రేక్షకుల ముందుకు తీసుకు రావాలని ప్లాన్ చేస్తున్నారు. మరోవైపు సంక్రాంతి రేసు నుంచి తప్పుకున్న విశ్వంభర కూడా సమ్మర్ ని టార్గెట్ చేసింది. ప్రత్యేక పాట మెగాస్టార్ చిరంజీవి హీరోగా నటిస్తోన్న ఆ సినిమాపై భారీ అంచనాలున్నాయి. పండగ సీజన్ మిస్ అయిన నేప థ్యంలో వేసవి బెస్ట్ రిలీజ్ గా భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఏప్రిల్ లో రిలీజ్ తేదీని చూస్తున్నట్లు సమచారం. ఆనెల దాటిందంటే ? మళ్లీ ఎండలు దంచి కొడతాయి. అప్పుడు రిలీజ్ చేసినా? జనాలు బయటకు వచ్చే పరిస్థితి ఉండదు. ఈ నేపథ్యంలో ఏప్రిల్ రిలీజ్ తథ్యం అంటున్నారు. అలాగే పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ నటిస్తోన్న హరిహరవీరమల్లు ఎంత కాలంగా ఊరిస్తుందో తెలిసిందే. ఇప్పటికే షూటింగ్ దాదాపు పూర్తయింది. పోస్ట్ ప్రొడక్షన్ పనులు కూడా పూర్తి చేసి సమ్మర్ లో రిలీజ్ చేయాలని ప్లాన్ చేస్తున్నారు. మిరాయ్, హిట్-3 సహా మరికొన్ని చిత్రాలు కూడా సమ్మర్ లోనే రిలీజ్ చేయాలని ప్లాన్ చేసుకుం టున్నట్లు సమాచారం.

# రెడ్ పప్పెట్ ప్రొడక్షన్స్ పూజా కార్యక్రమాలతో ప్రారంభం

తన తొలి మూవీ 'మేం ఫేమస్'తో లీడ్ యాక్టర్, దర్శకుడిగానూ మంచి గుర్తింపు తెచ్చుకున్న సుమంత్ ప్రభాస్ హీరోగా తన రెండో మూవీని అనౌన్స్ చేశారు. ఈ కొత్త మూవీ రెడ్ పప్పెట్ ప్రొడక్షన్స్ మేడిన్ వెంచర్. మిస్టర్ ప్రొడక్షన్స్ షార్ట్ ఫిల్మ్‌లతో పాపులరైనా సుభాష్ చంద్ర దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. రామానాయుడు స్టూడియోస్‌లో పూజా




కార్యక్రమాలతో ఈ సినిమా లాంఛనంగా ప్రారంభమైంది. ముహూర్తం షాట్‌కు హీరో శ్రీవిష్ణు క్లాప్ కొట్టారు, సురేష్‌బాబు కెమెరా స్విచాన్ చేశారు. దర్శకులు శ్రీకాంత్ ఓదెల, శౌర్యువ్, మహేష్ బాబు పి తొలి షాట్‌కి దర్శకత్వం వహించారు. స్క్రిప్ట్‌ని అల్లు అరవింద్ మేకర్స్‌కి అందజేశారు. ఈ వేడు కకు సునీల్ నారంగ్ కూడా హాజరయ్యారు. యంగ్ టీం సక్సెస్ ఫుల్ గా ముందుకు సాగాలని అతిథులందరూ ఆశీర్వదించారు. మేం ఫేమస్ సక్సెస్ తర్వాత సుమంత్ ప్రభాస్ తన నెక్స్‌ట్ ప్రాజెక్ట్ కోసం రకరకాల కథలు విన్నారు. అయితే, అందులో ఏదీ కనెక్టింగ్‌గా అనిపించలేదు. ఒకానొక సమయంలో, తనే కథను రాసి దర్శకత్వం వహించాలని కూడా ఆలోచించారు. ఇలాంటి సమయంలో ఈ స్క్రిప్ట్‌తో సుభాష్‌చంద్ర అతనిని సంప్రదించినప్పుడు ఇది పర్ఫెక్ట్ స్క్రిప్ట్ అని భావించారు. ఈ ప్రాజెక్ట్‌కి ఆమోదం తెలిపే ముందు ఈ యంగ్ హీరో దాదాపు 86కి పైగా కథలు విన్నారు, తన నెక్స్‌ట్ ప్రాజెక్ట్‌ను ఎంచుకోవడంలో అతను తీసుకునే కేర్ ని ఇది హైలైట్ చేస్తుంది. నిధి ప్రదీప్ హీరోయిన్‌గా పరిచయం అవుతోంది. జగపతి బాబు మేజర్ రోల్ పోషిస్తున్న ఈ చిత్రంలో రాజీవ్ కనకాల, హర్షవర్ధన్, సుదర్శన్, రాజ్‌కుమార్ కసిరెడ్డి, వైవా రాఘవ్, రీను రోహిత్ కృష్ణ ఇతర ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు.

# "ధూం ధాం" సినిమాకు ప్రేక్షకుల ఎక్స్ లెంట్ రెస్పాన్స్

చేతన్ కృష్ణ, హెబ్బా పటేల్ హీరో హీరోయిన్లుగా నటిస్తున్న సినిమా "ధూం ధాం". సాయి కుమార్, వెన్నెల కిషోర్, పృథ్వీరాజ్, గోపరాజు రమణ ఇతర కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రాన్ని ఫ్రైడే ఫ్రేమ్ వర్క్స్ బ్యానర్ పై ఎంఎస్ రామ్ కుమార్ నిర్మిస్తున్నారు. "ధూం ధాం" సినిమాను లవ్, ఫ్యామిలీ ఎంటర్ టైనర్ గా దర్శకుడు సాయి కిషోర్ మచ్చా రూపొందిస్తున్నారు. గోపీ మోహన్ స్టోరీ స్క్రీన్ ప్లే అందిస్తున్నారు. ఈ నెల 8వ తేదీన గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు వచ్చిన ఈ సినిమా సకుటుంబంగా



ప్రేక్షకుల్ని ఎంటర్ టైన్ చేస్తోంది. ఈ నేపథ్యంలో చిత్ర సక్సెస్ మీట్ ను హైదరాబాద్ రామానాయుడు స్టూడియోలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హీరో చేతన్ కృష్ణ మాట్లాడుతూ - మా "ధూం ధాం" సినిమాకు ప్రేక్షకుల దగ్గర నుంచి ఎక్సలెంట్ రెస్పాన్స్ వస్తోంది. మీడియా నుంచి కూడా చాలా మంచి రివ్యూస్ వచ్చాయి. నిన్న (ఫ్రైడే) మార్నింగ్ నుంచి రాత్రి వరకు ప్రతి షోకు థియేటర్స్ లో ఫుట్ ఫాల్స్ పెరిగాయి. సినిమా చాలా బాగుందంటే తప్ప ఆడియెన్స్ బయటకు రాని ఈ ట్రెండ్ లో మా మూవీకి 70, 80 పర్సెంట్ హౌస్ ఫుల్స్ కావడం సంతోషంగా ఉంది. సినిమాలో కంప్లీట్ ఎంటర్ టైన్ మెంట్ ఉంటుందని మేము ముందునుంచీ చెబుతూ వస్తున్నాం. ఆ ఎంటర్ టైన్ మెంట్ కే ఆడియెన్స్ కనెక్ట్ అవుతున్నారు అన్నారు.

# బీచ్‌లో రెచ్చిపోయిన బెబో



బెబో కరీనా కపూర్ ఖాన్ ఇటీవల బికినీ బీచ్ సెలబ్రేషన్స్ లో చిల్ అయిన సంగతి తెలిసిందే. భర్త సైఫ్ ఖాన్ తో కలిసి ఈ బ్యూటీ విహారయాత్రను ఆస్వాధించింది. తాజాగా కొన్ని అద్భుతమైన బీచ్ వెకేషన్ ఫోటోలను బెబో షేర్ చేయగా అవి వైరల్ గా మారుతున్నాయి. ఇటీవలే సైఫీనా (సైఫ్-కరీనా) జంట మాల్దీవులలో దీపావళి జరుపుకున్నారు. ఇంతలోనే ముంబైకి తిరిగి వచ్చి విహార యాత్రకు సంబంధించిన అరుదైన ఫోటోలను సోషల్ మీడియాల్లో షేర్ చేస్తున్నారు. కరీనా తన భర్త సైఫ్ అలీ ఖాన్‌తో కలిసి కొన్ని అద్భుతమైన ఫోటోలను ఇన్ స్టాలో షేర్ చేసింది. వీటిలో మేకప్‌లెస్ లుక్ తో కరీనా కపూర్ ఆశ్చర్యపరిచింది. ఓవైపు బికినీ.. మరోవైపు మేకప్ లెస్ రూపం .. ఓవరాల్‌గా కరీనా లుక్ పై యువతరం ఘాటైన సమీక్షలు షేర్ చేస్తున్నారు. బెబో టూ హాలి గా కనిపిస్తోందంటూ కొందరు వ్యాఖ్యా నించగా, నోమేకప్ లుక్ లో కరీనా ఎంతో నేచురల్‌గా కనిపిస్తోందని మరికొందరు ప్రశంసించారు. నిస్సందేహంగా బెబో ప్రతి షాట్‌లో అద్భుతంగా కనిపిస్తుంది. సూర్య కాంతిలో బెబో మరింత షైనింగ్ గా కనిపిస్తోంది. ఈ ఫోటోగ్రాఫ్ పై సైఫ్ ఖాన్ సోదరి సోహా అలీఖాన్ స్పందిస్తూ రెడ్ హార్ట్ ఈమోజీని షేర్ చేసింది. అనితా ష్రాఫ్ అడజానియా కంప్లీట్‌గా అని రాస్తూ గుండె ఎమోజీలను షేర్ చేసారు. బెబో ది గ్రేట్: లేటు వయసు ఘాటు అందాలు అంటూ ఒక అభిమాని వ్యాఖ్యానించాడు. ప్రత్యేక పాట కెరీర్ మ్యాటర్ కి వస్తే.. బెబో కరీనా తన తాజా ప్రాజెక్ట్ 'ది బకింగ్‌హామ్ మర్డర్స్'లో అద్భుత నటనతో ఆకట్టుకుంది.


PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044.